జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు 9440231967, 7989694528

రంగారెడ్డి బుధవారం 8 జూలై 2026 సంపుటి : 14 సంచిక : 281 పేజీలు : 8 వెల : 1/- RNI NO.APTEL/2010/36516

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పూర్ణిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from RANGAREDDY, WARANGAL, KAMMAM, NALAGONDA http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com



# ఆరోగ్య సేవల్లో లోపాలు

## సిబ్బంది కొరతతో 'ఆశ'లపై పెరుగుతున్న భారం

## చికిత్సలకు ప్రాధాన్యం ఇస్తూ నివారణ చర్యలపై దృష్టి పెట్టడం లేదు

## 'టీజీ-- స్వస్త్'కోసం రూపొందిన 'ఎస్సా' నివేదికపై ప్రపంచ బ్యాంకు వ్యాఖ్య

## బ్యాంకు రుణాన్ని సేవల రంగంపైనే వెచ్చించాలని ప్రాథమిక షరతు

**హైదరాబాద్:**

అధునాతన టీచింగ్ హాస్పిటల్స్.. క్షణాల్లో రోగ నిర్ధారణ చేసే ఆధునిక వైద్య పరికరాలు.. ఎలాంటి రోగానికైనా చికిత్స అందించే ప్రపంచ ప్రఖ్యాతి పొందిన వైద్యులు.. ఇలా చెప్పుకుంటూ పోతే ఆరోగ్య రంగంలో తెలంగాణ గణనీయంగానే అభివృద్ధి చెందింది. కానీ, ప్రజారోగ్య వ్యవస్థ మాత్రం ఇంకా అనేక నిర్మాణాత్మక సమస్యలతో సతమతమవుతోంది. ఈ విషయాన్ని సాక్షాత్తూ ప్రపంచబ్యాంకు తన నివేదికలో వెల్లడించింది. తెలంగాణలో ఆరోగ్య సేవలను మెరుగుపరిచేందుకు 300 మిలియన్ డాలర్ల (సుమారు రూ.2,500 కోట్ల) రుణంతో అమలు చేయాలని నిర్ణయించిన 'తెలంగాణ స్ట్రాటజిక్ విజన్ ఫర్ అటైనింగ్ సస్టైనబుల్ ట్రాన్స్‌ఫర్మేషన్ ఇన్ హెల్త్‌కేర్ (టీజీ--స్వస్త్) కార్యక్రమానికి సంబంధించి రూపొందించిన పర్యావరణ, సామాజిక వ్యవస్థల అంచనా (ఈఎస్ఎస్ఏ--ఎస్సా) నివేదికలో ప్రపంచబ్యాంకు ఈ అంశాలను ప్రస్తావించింది. తెలంగాణలోని గిరిజన తండాలు, మారుమూల ప్రాంతాల్లో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందడం లేదని, పీహెచ్‌సీలతోపాటు ప్రభుత్వ వైద్య కళాశాలల అనుబంధ ఆస్పత్రులు, మండల, జిల్లా స్థాయిల్లోని దవాఖానాల్లో సేవలందించే వైద్యులు, నర్సులు ప్రజలకు అందుబాటులో ఉండడం లేదని ఆక్షేపించింది. ఆయా ప్రాంతాల్లో వైద్యులు రాక, నర్సులు లేక ప్రజారోగ్యవ్యవస్థపై తీవ్ర ప్రభావం పడుతుందని వెల్లడించింది. కోట్లు ఖర్చు చేసి కొత్త ఆస్పత్రుల నిర్మాణం చేపట్టడం కంటే, వైద్యరంగంలో సేవలకు ప్రాధాన్యం ఇవ్వాలని స్పష్టం చేసింది. ఆరోగ్య కేంద్రాలను అప్‌గ్రేడ్ చేయడంతో సిబ్బంది అవసరం మరింత పెరిగిందని నివేదిక తెలిపింది. కమ్యూనిటీ హెల్త్ సెంటర్లను ఏరియా ఆస్పత్రులు, బోధనా ఆస్పత్రులుగా మార్చినా, అవసరమైన సిబ్బంది నియామకాలు పూర్తిస్థాయిలో జరగలేదని పేర్కొంది. ఆశ కార్యకర్తలు, ఏఎన్ఎంలు, పురుష బహుళ ప్రయోజన ఆరోగ్య కార్యకర్తలపై రోజురోజుకూ పనిభారం పెరుగుతోందని, వారి బాధ్యతలను పునర్వ్యవస్థీకరించాల్సిన అవసరముందని సిఫారసు చేసింది.

# సర్" ప్రక్రియను పరిశీలించిన రాగిడి లక్ష్మా రెడ్డి



ఎన్యుమరేషన్ పత్రాలలో వివరాలను సక్రమంగా పూరించాలి

చామపుర మహేందర్ రెడ్డి ఉమా నాగరాజు, భాస్కర్ యాదవ్ ఆధ్వర్యంలో ఎస్ఐఆర్ పరిశీలన కార్యక్రమం

# ఘనంగా తెలంగాణ చెఫ్స్ అసోసియేషన్ వేడుకలు

సురక్షితమైన ఆహారం - సురక్షితమైన దేశం పై ప్రతిజ్ఞ మరియు ప్యానెల్



## డిజిటలైజేషన్ ప్రక్రియను కూడా

# వేగవంతం చేస్తాం

ఫారాల భర్తీకి ప్రత్యేకంగా వలంటీర్ల ద్వారా అవగాహన

సర్‌పై సోషల్ మీడియా, ఊరూరా టాంటాం ద్వారా విస్తృత ప్రచారం

జిల్లాల్లో 7.85 లక్షల ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియ పూర్తి

ఉర్దూ మాట్లాడేవారికి ప్రత్యేక డమ్మీ ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీ

ప్రతిఒక్కరూ ఎన్యుమరేషన్ ఫారం భర్తీ చేసి బీఎల్‌వోలకు అందజేయాలి

'సర్'పై వికారాబాద్ కలెక్టర్ దీపక్ తివారీ



**వికారాబాద్**

జిల్లాలో ఎస్ఐఆర్(ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ) ప్రక్రియ పకడ్బందీగా జరుగుతున్నది. కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాలతో జిల్లా అధికార యంత్రాంగం ఎస్ఐఆర్‌పై ప్రత్యేక దృష్టి సారించింది. అర్హులైన ఏ ఒక్కరి ఓటు కూడా గల్లంతు కాకుండా తగు చర్యలు చేపట్టింది. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఇప్పటికే సర్ ప్రక్రియపై బీఎల్‌వోలకు ప్రత్యేకంగా రెండుసార్లు శిక్షణ కూడా ఇచ్చారు. జూన్ 25 నుంచి ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీ ప్రక్రియ ప్రారంభంకాగా దాదాపు ముగిసింది. ఈ నెల 24 వరకు ఎన్యుమరేషన్ ఫారాలను భర్తీ చేసి సంబంధిత పోలింగ్ బూత్ అధికారులకు ఇవ్వాల్సి ఉంటుంది. మరోవైపు పశ్చిమబెంగాల్, తమిళనాడు రాష్ట్రాల్లో లక్షల్లో ఓట్లు గల్లంతయ్యాయని ఆయా రాష్ట్రాల్లోని పలు పార్టీలు చేస్తున్న ఆరోపణల దృష్ట్యా ఓటర్లలో ఆందోళన నెలకొన్నది. ఓటర్లు ఎలాంటి ఆందోళన చెందకుండా జిల్లా ఉన్నతాధికారులు చర్యలు చేపట్టారు. జిల్లాలోని 1133 పోలింగ్ బూత్‌లలో బీఎల్‌వోలను నియమించారు. ఎన్యుమరేషన్ ఫారాలను ఇంటింటికి పంపిణీ చేసే ప్రక్రియ మొదలు, ఫారాల భర్తీ వరకు బీఎల్‌వోలు ఎలాంటి తప్పులు దొర్లకుండా ఏ ఒక్క ఓటరుకూ నష్టం జరగకుండా జిల్లా ఎన్నికల అధికారులు తగు చర్యలు చేపట్టారు. జిల్లాలో సర్ ప్రక్రియ ఏ విధంగా జరుగుతున్నది, ఎన్యుమరేషన్ ఫారాలను ఓటర్లందరికీ భర్తీ చేశారా, సర్ ఫారాల భర్తీలో ఓటర్లకున్న సందేహాలను ఎలా నివృత్తి చేస్తున్నారు, సర్ ఫారంలో తప్పులు దొర్లితే ఏం చేయాలి, జిల్లాలో ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ పకడ్బందీగా జరిగేలా చర్యలు చేపట్టాం. ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీ ప్రక్రియ దాదాపు పూర్తయింది. వలస వెళ్లిన ఓటర్లు, మరణించిన ఓటర్లు మినహా మిగతా ఓటర్లందరికీ ఇంటింటికీ వెళ్లి బీఎల్‌వోలు అందజేశారు. జిల్లాలో ఇప్పటివరకు సర్ ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీ ప్రక్రియ 95.75 శాతం పూర్తయింది. జిల్లాలో 10,17,671 మంది ఓటర్లుండగా.. ఇప్పటివరకు 9.74,374 ఓటర్లకు ఫారాలను పంపిణీ చేశారు.

# విద్యార్థులు క్రమశిక్షణతో నడుచుకొని చదువుల్లో రాణించాలి

**పేద విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు బాలయ్య ట్రస్ట్ ఫౌండేషన్ చేసే కృషి అభినందనీయం**

**గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి**

**శేరిలింగంపల్లి,జూలై 07 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని ఖాజాగూడ ప్రభుత్వ జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాలలో బాలయ్య ట్రస్ట్ ఫౌండేషన్ సౌజన్యంతో, ఖాజాగూడ సీనియర్ నాయకులు సుధాకర్ ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ 32వ ఆవిర్భావ దినోత్సవం,పద్మశ్రీ మందకృష్ణ మాదిగ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని ఆరవ తరగతి నుంచి పదవ తరగతి వరకు విద్యార్థిని,విద్యార్థులకు నోట్ బుక్స్ పుస్తకాల పంపిణీ కార్యక్రమానికి గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై విద్యార్థులకు నోట్ బుక్ పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... విద్యార్థులు విద్యనే ఆయుధంగా భావించి కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.కష్టపడి చదివితే రానున్న జీవితంలో ఉజ్వల భవిష్యత్ ఉంటుందని తెలిపారు.విద్యార్థులు క్రమశిక్షణతో నడుచుకొని చదువుల్లో రాణించి గొప్ప స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణం, మౌలిక సదుపాయాలు, పరిశుభ్రమైన తరగతి గదులు, తాగునీరు,మరుగుదొడ్లు,డిజిటల్ విద్య వంటి అన్ని సౌకర్యాలు అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని తెలిపారు.విద్యార్థుల విద్యాభివృద్ధి కోసం అవసరమైన సదుపాయాల కల్పనకు తనవంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు.ఉపాధ్యాయులు విద్యార్థుల పట్ల బాధ్యతతో వ్యవహరించాలని,బోధనలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావివ్వకూడదని సూచించారు.ప్రతి విద్యార్థి విద్యా ప్రమాణాలు మెరుగుపడేలా కృషి చేయాలని, విద్యార్థులను క్రమశిక్షణతో పాటు విలువలతో కూడిన విద్య వైపు నడిపించాలని కోరారు.పేద విద్యార్థుల విద్యా ప్రమాణాలు పెంచేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని, విద్యార్థుల విద్యాభివృద్ధి కోసం బాలయ్య ట్రస్ట్ ఫౌండేషన్ చేపడుతున్న కార్యక్రమాలు అభినందనీయమన్నారు.ఈ కార్యక్రమంలో ఎంఈఓ ఎస్. వెంకటయ్య ,పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాజశేఖర్ రెడ్డి,గచ్చిబౌలి డివిజన్ అధ్యక్షులు శివ సింగ్, సీనియర్ నాయకులు వెంకటేష్ గౌడ్,సుధాకర్,అరుణ్ గౌడ్,రాజేష్,వినయ్,కృష్ణ,సాయి,రాజు,బాలకృష్ణ, దినకర్, భారతమ్మ, నిర్మలమ్మ,సుమన్, ప్రజాప్రతినిధులు,ఖజాగుడ గ్రామస్తులు ఉపాధ్యాయులు,స్థానిక నేతలు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సర్” ప్రక్రియను పరిశీలించిన రాగిడి లక్ష్మా రెడ్డి

**ఎన్యుమరేషన్ పత్రాలలో వివరాలను సక్రమంగా పూరించాలి**

**చామపుర మహేందర్ రెడ్డి**

**ఉమా నాగరాజు, భాస్కర్ యాదవ్ ఆధ్వర్యంలో ఎస్ఐఆర్ పరిశీలన కార్యక్రమం**



**మేడ్చల్, జూలై 08 (ప్రజాజ్యోతి):** మేడ్చల్ సర్కిల్ పరిధి పూడూర్--కిష్టాపూర్, మేడ్చల్ డివిజన్‌లోని పలు పోలింగ్ బూత్ ల పరిధిలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బాసురది భాస్కర్ యాదవ్, మాజీ కౌన్సిలర్ నడికొప్పు ఉమా నాగరాజు ఆధ్వర్యంలో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్నీ మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ పార్టీ మల్కాజ్గిరి పార్లమెంట్ ఇన్‌చార్జి రాగిడి లక్ష్మారెడ్డి, మేడ్చల్ నియోజకవర్గ ఇన్‌చార్జి చామకూర మహేందర్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై ఓటర్లకు ఎన్యూమరేషన్ ఫారాలను పంపిణీ చేసి సర్ ప్రక్రియపై అవగాహన కల్పించారు. వారు మాట్లాడుతూ.. ఎన్నికల సంఘం చేపట్టిన ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని ప్రతి అర్హత కలిగిన ఓటరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఓటరు జాబితాలో పేరు, చిరునామా, వయస్సు తదితర వివరాలు సక్రమంగా నమోదు అయ్యేలా ప్రతి ఒక్కరూ ఎన్యూమరేషన్ ఫారాలను పూర్తి చేసి అవసరమైన ధ్రువపత్రాలతో సంబంధిత బీఎల్ఓలకు అందజేయాలని సూచించారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు ఎంతో విలువైనదని, ప్రతి పౌరుడు తమ ఓటు హక్కును పరిరక్షించుకోవడంలో బాధ్యతగా వ్యవహరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ గ్రంథాలయ చైర్మన్ భాస్కర్ యాదవ్, మాజీ మండల అధ్యక్షుడు దయానంద్, మాజీ కౌన్సిలర్ నడికొప్పు ఉమా, సీనియర్ బిఆర్ఎస్ నాయకులు నడికొప్పు నాగరాజు, కో-ఆప్షన్ సభ్యుడు నవీన్ రెడ్డి, బాబు యాదవ్, వెంకటేష్, శేఖర్ రెడ్డి, కృష్ణ, మోహన్ రెడ్డి, స్థానిక బిఆర్ఎస్ నాయకులు మల్లేష్, శైలేందర్, మల్లికార్జున స్వామి, కామురుద్దిన్, బబ్బీ రెడ్డి, తదితరు నాయకులు పాల్గొన్నారు.

మల్లన్న మీ అలక ఎవరిపై? మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి తాను పార్టీకి దూరమవుతున్నందునే తనను మర్చిపోతున్నారని ఓ బిఆర్ఎస్ నేత జన్మదిన వేడుకలో చేసిన వ్యాఖ్యలు మేడ్చల్ నియోజకవర్గం టిఆర్ఎస్ శ్రేణుల్లో తీవ్ర చర్చకు దారితీసింది. ఎమ్మెల్యే మల్లారెడ్డి సదరు వీడియోలో చేసిన వ్యాఖ్యలను కొందరు నేతలు సీరియస్గా తీసుకొని మల్లారెడ్డి కచ్చితంగా పార్టీ మారుతాడనే సంకేతాన్ని ఇచ్చినట్లు పలువురు నేతలు చర్చించుకుంటున్నారు. ఇదే విషయమై ఎస్ఐఆర్ ప్రక్రియను పరిశీలించేందుకు మేడ్చల్ సర్కిల్ పరిధిలో పర్యటించిన మల్కాజ్గిరి పార్లమెంటు ఇన్చార్జి రాగిడి లక్ష్మారెడ్డిని ఓ విలేఖరి ఎమ్మెల్యే మల్లారెడ్డి పార్టీ కార్యకలాపాలకు ఎందుకు దూరంగా ఉంటున్నారని ప్రశ్నించారు. రాగిడి లక్ష్మారెడ్డి స్పందిస్తూ.. ఇంట్లో నలుగురు అన్నదమ్ములు ఉంటే ఏదో ఒక విషయంలో ఒకరు అలుగుతారని చెప్పారు. రాగిడి లక్ష్మారెడ్డి వ్యాఖ్యల ప్రకారం ఎమ్మెల్యే మల్లారెడ్డి బిఆర్ఎస్ పార్టీ అధిష్టానంపై అలిగారా..? ఆయనను బిఆర్ఎస్ పార్టీ ఏమైనా దూరం పెడుతుందా, లేక మల్లారెడ్డి తానంతట తానే పార్టీకి దూరంగా ఉంటున్నారా అనే చర్చ స్థానిక నేతల్లో చర్చగా మారింది. అలాగే మల్లారెడ్డి అలకకు కారణాలు ఏముంటాయని, బిఆర్ఎస్ పార్టీని ఎమ్మెల్యే మల్లారెడ్డి నిజంగానే వీడి మరో పార్టీలో చేరుతారా అనే ప్రశ్న పలువురు స్థానిక నేతల్లో రేకెత్తుతుంది.

# ఘనంగా తెలంగాణ చెఫ్స్ అసోసియేషన్ వేడుకలు

**సురక్షితమైన ఆహారం - సురక్షితమైన దేశం పై ప్రతిజ్ఞ మరియు ప్యానెల్ చర్చ**



**శేరిలింగంపల్లి, జూలై 07 (ప్రజాజ్యోతి):** ఆహార భద్రతను జాతీయ బాధ్యతగా చాటి చెప్పే లక్ష్యంతో ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ క్యులినరీ అసోసియేషన్స్, వరల్డ్ అసోసియేషన్ ఆఫ్ చెఫ్స్ సొసైటీస్ అనుబంధ సంస్థ తెలంగాణ చెఫ్స్ అసోసియేషన్ 7వ వార్షికోత్సవాన్ని హైదరాబాద్‌లోని తాజ్ డెక్కన్‌లో నిర్వహించారు. ఈ వేడుకలను బ్యూరో డీ ఫ్రాన్స్ హెడ్ పాస్కల్ లోరియో ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ... రెండేళ్ల క్రితం ఇక్కడికి వచ్చినప్పుడు,హైదరాబాద్‌లో నా మొదటి కార్యక్రమం చెఫ్ హమీల్‌ను కలవడమే.బ్యూరో ఆఫ్ ఫ్రాన్స్ అనేది ఫ్రెంచ్ దౌత్య కార్యాలయం (ఫ్రెంచ్ కాన్సులేట్) ఒక శాఖ.నేను,హమీల్ గత వారం పర్యాటక శాఖ మంత్రిని కలిశాం. హైదరాబాద్,ఫ్రాన్స్‌లోని వివిధ నగరాల మధ్య ‘బోర్డో’ వంటి నగరాల మధ్య జరగబోయే విభిన్న సహకారాలపై చర్చించాం. ఇది ఫ్రాన్స్‌లో వైన్ (మద్యం) రాజధాని లాంటిది.నా యువ సహోద్యోగి హ్యూగో అప్పుడే హైదరాబాద్‌లో ఒక అద్భుతమైన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎప్పుడూ హై-టెక్నాలజీ గురించే మాట్లాడుతుంటాం, నేను అన్ని విషయాలను వ్యక్తపరచాలని అనుకుంటున్నాను. ఒకరోజు మా బాస్‌తో ఇలా అన్నాను.. మనకు చాలా ముఖ్యమైన ఆర్థిక రంగం ఒకటి ఉంది. అది పర్యాటకం, హోటల్, వంటకాలు,గ్యాస్ట్రోనమీ. నేను ఇక్కడికి వచ్చి రెండేళ్లకు పైగా అవుతుంది, దీంతో నాకు ఇక్కడి స్థానిక ఆహార సంస్కృతి గురించి బాగా తెలుసు.హైదరాబాద్‌లోని అన్ని విషయాలను అన్వేషించడం నాకు చాలా సంతోషాన్ని ఇచ్చింది. ఇది నిజంగా ఒక అద్భుతమైన పర్యటన అన్నారు.ఈ సందర్భంగా అలయన్స్ ఫ్రాంకైజ్ ఆఫ్ హైదరాబాద్ డైరెక్టర్ హ్యూగో కావెట్ మాట్లాడుతూ ఈ నగరానికి వచ్చి రెండేళ్లు కావస్తోందన్నారు. చెఫ్‌లు, విద్యార్థులు చూపిస్తున్న అంకితభావాన్ని ప్రత్యక్షంగా చూశానన్నారు. గతంలో రీజెన్సీ కాలేజ్, తాజ్ గ్రూప్, తెలంగాణ చెఫ్స్ అసోసియేషన్ ప్రతినిధులతో కొన్ని కార్యక్రమాలు నిర్వహించే అవకాశం లభించిందన్నారు.గత ఫిబ్రవరిలో కొందరు చెఫ్‌లు ఇక్కడికి వచ్చి మాస్టర్‌క్లాస్‌లు నిర్వహించారని చెప్పారు. తాజ్ గ్రూప్‌తో చక్కటి డిన్నర్ కార్యక్రమాన్ని కూడా ఏర్పాటు చేశామన్నారు. ఫ్రాన్స్ నైరుతి భాగంలో ఉన్న ‘బోర్డో’ నగరానికి ప్రాతినిధ్యం వహిస్తున్నానని చెప్పారు. తెలంగాణతో మాకు పదేళ్లకు పైగా సహకార ఒప్పందం ఉందన్నారు. ఇది ఎన్నో రంగాలకు విస్తరించిందన్నారు. కుకింగ్, గ్యాస్ట్రోనమీ, వైన్ ఈవెంట్‌లు బహుశా తెలంగాణతో మాకున్న అత్యంత విజయవంతమైన సహకార ప్రాజెక్టులలో కొన్ని కావచ్చన్నారు. రాబోయే కాలంలో ఫ్రాన్స్, భారత్ మధ్య సంబంధాలను మరింత బలోపేతం చేయడానికి ఎదురు చూస్తున్నామని తెలిపారు.

# కొమ్మిడి నర్సింహారెడ్డికి వేదకుమార్ నివాళి

**-మూసీ నది పరిరక్షణ ఉద్యమంలో చురుకైన పాత్ర**

హైదరాబాద్, జూలై 07 (ప్రజా జ్యోతి) : భువనగిరి మాజీ ఎమ్మెల్యే, సీనియర్ ప్రజా నాయకుడు కొమ్మిడి నర్సింహారెడ్డి మృతి పట్ల తెలంగాణ రిసోర్స్ సెంటర్ చైర్మన్ వేదకుమార్ మణికొండ తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. ప్రజాసేవ, సామాజిక సేవ పట్ల ఆయనకున్న అంకితభావం, నిరాడంబర వ్యక్తిత్వం చిరస్మరణీయమని పేర్కొన్నారు. మూసీ నది పరిరక్షణ ఉద్యమంలో కొమ్మిడి నర్సింహారెడ్డితో తనకు సుదీర్ఘ అనుబంధం ఉందని వేదకుమార్ తెలిపారు. మూసీ నది సంరక్షణ, పునరుజ్జీవనానికి సంబంధించిన అనేక కార్యక్రమాలు, చర్చలు, అవగాహన సదస్సుల్లో ఆయన చురుకుగా పాల్గొని పర్యావరణ పరిరక్షణపై విలువైన సూచనలు అందించారని గుర్తుచేశారు. ఆయన మరణంతో ప్రజా జీవితంలో నిబద్ధత కలిగిన నాయకుడిని, పర్యావరణ ఉద్యమానికి అండగా నిలిచిన ఆత్మీయ మిత్రుడిని కోల్పోయామని వేదకుమార్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా కొమ్మిడి నర్సింహారెడ్డి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.



# ఇర్షాద్ ఖాన్ (ఉప్పల్ ఖాన్) చొరవతో రాఘవేంద్ర కాలనీ, ఈస్ట్ కళ్యాణిపురి కాలనీల్లో విద్యుత్ సమస్యకు తక్షణ పరిష్కారం



**ఉప్పల్,జులై7,(ప్రజాజ్యోతి):** బీరప్పగడ్డ డివిజన్ పరిధిలోని రాఘవేంద్ర కాలనీ ఈస్ట్ కళ్యాణిపురి కాలనీలలో ప్రమాదకరంగా కిందకు వేలాడుతున్న విద్యుత్ తీగల సమస్య పై స్థానిక ప్రజల ఫిర్యాదులను స్వీకరించిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ఇర్షాద్ ఖాన్ (ఉప్పల్ ఖాన్) వెంటనే స్పందించి, హబ్సిగూడ సర్కిల్ అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ కార్యాలయానికి వెళ్లి అధికారులకు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ప్రజా సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ ప్రాధాన్యత ఇస్తూ స్థానిక ప్రజలకు అండగా నిలుస్తున్న ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి ఎం. పరమేశ్వర్ రెడ్డి కూడా ఈ సమస్యను త్వరగా పరిష్కరించాలని సూచించినట్లు ఇర్షాద్ ఖాన్ తెలిపారు.ఏడీఈ రవీందర్,ఏఈ నిఖిల్ వెంటనే స్పందించి, సంబంధిత సిబ్బందితో కలిసి రెండు కాలనీల లోని సమస్యాత్మక ప్రాంతాలను పరిశీలించారు. ప్రమాదకరంగా కిందకు వేలాడుతున్న పాత విద్యుత్ తీగలను పూర్తిగా తొలగించి, రెండు కాలనీలకు కొత్త కేబుల్ వైర్లను మంజూరు చేసి, విద్యుత్ స్తంభాలపై సురక్షితంగా కొత్త కేబుల్ వైర్లను ఏర్పాటు చేసి పనులను పూర్తి చేశారు.కేవలం ఒకే రోజులో సమస్యను పరిష్కరించడంతో స్థానిక ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు. ప్రజల ప్రాణాలకు ముప్పుగా మారిన సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లి వెంటనే పరిష్కారం చూపిన ఇర్షాద్ ఖాన్ (ఉప్పల్ ఖాన్) ను కాలనీ వాసులు ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ఇర్షాద్ ఖాన్ (ఉప్పల్ ఖాన్) మాట్లాడుతూ, వెంటనే స్పందించి పనులను పూర్తి చేసిన ఏడీఈ రవీందర్ ఏఈ నిఖిల్ విద్యుత్ శాఖ సిబ్బందికి, అలాగే ప్రజా సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ ప్రోత్సాహం అందిస్తున్న ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి ఎం. పరమేశ్వర్ రెడ్డి కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.ప్రజల సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారం కోసం నిరంతరం కృషి చేయడం తన బాధ్యతగా భావిస్తున్నానని, బీరప్పగడ్డ డివిజన్ అభివృద్ధి కోసం భవిష్యత్తులో కూడా ఇదే విధంగా ప్రజలకు అందుబాటు లో ఉంటానని ఇర్షాద్ ఖాన్ (ఉప్పల్ ఖాన్) పేర్కొన్నారు.

# బిఎల్ఓ ల శిక్షణను పరిశీలించిన ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ శ్రీ వికాస్ మహతో

**అబ్దుల్లాపూర్ మెట్టు జూలై 07(ప్రజాజ్యోతి)** ఓటరు జాబితా ప్రత్యేక సవరణ(ఎస్ఐఆర్)



కార్యక్రమంలో భాగంగా ఎల్బీనగర్ జోన్ పరిధిలోని లింగోజిగూడ వార్డు కార్యాలయంలో మంగళవారం నిర్వహిస్తున్న బూత్ లెవెల్ అధికారులు(బిఎల్ఓ లు) బిఎల్ఓ సూపర్వైజర్ ల శిక్షణ కార్యక్రమాన్ని ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ శ్రీ వికాస్ మహతో ఆకస్మికంగా సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన ఎన్యుమరేషన్ ఫారాల భర్తీ ప్రక్రియ పై జరుగుతున్న శిక్షణను పరిశీలించి పనుల పురోగతిని సమీక్షించారు. ఫారాలను పూర్తిగా ఖచ్చితమైన వివరాలతో నింపేలా బిఎల్ఓ లకు ఆయన పలు సూచనలు చేశారు.ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు విధులు నిర్వహించాలని ఆదేశించారు. ఓటరు జాబితా సవరణ ప్రక్రియను పారదర్శకంగా సమయానికి పూర్తి చేయడంలో ప్రతి బిఎల్ఓ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని జోనల్ కమిషనర్ శ్రీ వికాస్ మహతో సూచించారు.

# మంగళవారం సంత ఏర్పాటు సహకరించిన నాయకులకు శుభాకాంక్షలు

**బిజెపి ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి కి రవికుమార్ యాదవ్ కు సన్మానించిన మార్కెట్ కమిటీ సభ్యులు**



శేరిలింగంపల్లి,జూలై 07 (ప్రజాజ్యోతి): మంగళవారం సంత ఏర్పాటుకు సహకరించిన ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి ని,రాష్ట్ర అధికార ప్రతి రవికుమార్ యాదవ్ ని సన్మానించిన మార్కెట్ యార్డ్ కమిటీ సభ్యులు.సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ అధికారులతో మాట్లాడి మియాపూర్ న్యూ కాలనీ మార్కెట్ ఏర్పాటుకు సహకరించినందుకు గాను కూరగాయల మార్కెట్ కమిటీ సభ్యులు స్థానిక ఎంపీ విశ్వేశ్వర్ రెడ్డి ని ,రవికుమార్ యాదవ్ ని ఆహ్వానించి పేద ప్రజలకు అండగా నిలిచినందుకు వారి ఇరువురిని సన్మానించారు.మీరు ఏ ఒక్కరికి భయపడకుండా నిశ్చింతగా,నిర్భయంగా మీరు మార్కెట్ ను నిర్వహించుకోవచ్చునని దళారులకు, కబ్జా దారులకు భయపడే ప్రసక్తి లేదని, అవసరమైతే పార్లమెంటులో మాట్లాడి మోడల్ మార్కెట్ యార్డ్ కింద ఈ ల్యాండ్ ను సాంక్షన్ చేపిస్తానని ఎంపీ తెలిపారు.పేద ప్రజల తరపున అధికారులతో చర్చించి మార్కెట్ నిర్వహించేందుకు సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ నుంచి అధికారికంగా పర్మిషన్స్ వచ్చే విధంగా చొరవ చూపిన స్థానిక ఎంపీ గారికి స్థానిక భారతీయ జనతా పార్టీ నాయకులకు రవి కుమార్ యాదవ్ మార్కెట్ కమిటీ సభ్యుల తరఫున కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ సభ్యులు ఖాజా బాషా,భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు మహేష్ యాదవ్, అడ్వకేట్ కిషోర్ యాదవ్,లక్ష్మణ్ ముదిరాజ్ ,గణేష్ ముదిరాజ్, పవన్ యాదవ్, నాగులు, పట్టాభిరామ్,శివ భాష,రాము మొదలవారు పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని --సీఐటీయూ డిమాండ్

**కుత్బుల్లాపూర్ జులై 7(ప్రజా జ్యోతి )** నిజాంపేట్ సర్కిల్ పరిధిలో పనిచేస్తున్న మున్సిపల్ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ... సీఐటీయూ బాచుపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో నిజాంపేట్ సర్కిల్ మున్సిపల్ కార్యాలయం (జీహెచ్ఎంసీ) ఎదుట మున్సిపల్ కార్మికులతో భారీ ధర్నా నిర్వహించారు. అనంతరం డిప్యూటీ కమిషనర్ వినతిపత్రం సమర్పించారు ఈ సందర్భంగా సీఐటీయూ తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా కార్యదర్శి న్ . శ్రీనివాస్ మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులు తక్కువ వేతనాలతో, సరైన భద్రతా పరికరాలు లేకుండా, అనేక ఇబ్బందులను ఎదుర్కొంటూ పనిచేస్తున్నారని తెలిపారు. కార్మికుల శ్రమకు తగిన గుర్తింపు, హక్కులు కల్పించడం ప్రభుత్వ బాధ్యత అని పేర్కొన్నారు. వారు ప్రధానంగా ఈ డిమాండ్లను ప్రభుత్వం, అధికారులు వెంటనే అమలు చేయాలని కోరారు. మున్సిపల్ కార్మికులకు నెలకు రూ.26,000 కనీస వేతనం అమలు చేయాలని, పెండింగ్‌లో ఉన్న ఈఎస్ఐ, పీఎఫ్ బకాయిలను వెంటనే చెల్లించాలని, జీహెచ్ఎంసీ కార్మికులకు అమలులో ఉన్న వేతనాలు, సౌకర్యాలు, ప్రభుత్వ జీవోలను నిజాంపేట్ సర్కిల్ కార్మికులకు కూడా అమలు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే కార్మికులకు చీపుర్లు, షూస్, గ్లోవ్స్, సబ్బులు, నూనెలు,భద్రతా ఎప్రాన్, డ్రైనేజీ పనిముట్లు తదితర భద్రతా సామగ్రిని క్రమం తప్పకుండా అందించాలని, ప్రగతి నగర్ నుంచి బాచుపల్లికి బదిలీ చేసిన కార్మికులను తిరిగి ప్రగతి నగర్‌లోనే విధులకు నియమించాలని కోరారు. ప్రతి కార్మికుడికి నిబంధనల ప్రకారం క్యాజువల్ సెలవులు మంజూరు చేయాలని, జీహెచ్ఎంసీలో అమలులో ఉన్న రూ.18,500 వేతనాన్ని నిజాంపేట్ సర్కిల్ మున్సిపల్ కార్మికులకు కూడా వెంటనే అమలు చేయాలని, అధికారుల వేధింపులను నిలిపివేసి 8 గంటల పని దినాన్ని అమలు చేయాలని, జీహెచ్ఎంసీలో అమలులో ఉన్న పండుగ సెలవులు, మహిళలకు సంబంధించిన ప్రత్యేక సెలవులు మరియు ఇతర సంక్షేమ జీవోలను నిజాంపేట్ సర్కిల్‌లో కూడా పూర్తిగా అమలు చేయాలని డిమాండ్ చేశారు.

కార్మికుల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించకపోతే సీఐటీయూ ఆధ్వర్యంలో ఉద్యమాన్ని మరింత ఉద్ధృతం చేస్తామని నాయకులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా కమిటీ సభ్యుడు ఉన్ని కృష్ణ, నిజాంపేట్ సర్కిల్ సీఐటీయూ మున్సిపల్ అధ్యక్షుడు రాథోడ్ సంతోష్,




సిఐటియు మండల కమిటీ సభ్యులు పి.భాస్కర్ లినిజాంపేట్ సర్కిల్ మున్సిపల్ కార్యదర్శి పెంటయ్య, సిఐటియు మున్సిపల్ మండల కమిటీ సభ్యులు నరసింహ, లక్ష్మి, ఈశ్వరయ్య, నాగలక్ష్మి, రాములు, శ్రీను, నాగజ్యోతి, నాగ శేషు, తిరుపతి, మైపాల్‌తో పాటు పెద్ద సంఖ్యలో మున్సిపల్ కార్మికులు, కార్మిక నాయకులు పాల్గొన్నారు.ధన్యవాదములతోరాథోడ్ సంతోష్ సిఐటియు తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయిస్ యూనియన్ నిజాంపేట్ సర్కిల్ అధ్యక్షుడు రాథోడ్ సంతోష్

# రూ 10 కోట్ల 90 లక్షలతో దూలపల్లి-జీడిమెట్ల పారిశ్రామిక వాడ రహదారి అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్

**కుత్బుల్లాపూర్ జులై 7(ప్రజా జ్యోతి )** కుత్బుల్లాపూర్ మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్ దూలపల్లి గ్రామం నుంచి జీడిమెట్ల పారిశ్రామిక వాడకు వెళ్లే సుమారు రెండు కిలోమీటర్ల రహదారి అభివృద్ధి పనులకు స్థానిక నాయకులు, ప్రజలతో కలిసి శంకుస్థాపన చేశారు.నాలుగు నెలల క్రితం స్థానిక ప్రజల విజ్ఞప్తి మేరకు పూర్తిగా దెబ్బతిన్న ఈ రహదారిని కూన శ్రీశైలం గౌడ్ స్వయంగా పరిశీలించారు. అనంతరం రహదారి నిర్మాణానికి తక్షణమే నిధులు మంజూరు చేయాలని కోరుతూ సంబంధిత సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్‌తో పాటు సంబంధిత మంత్రులకు లేఖలు అందజేశారు.ఆయన చేసిన నిరంతర కృషి ఫలితంగా రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ఈ రహదారి నిర్మాణానికి పరిపాలనా అనుమతి మంజూరు చేసి, రూ.10.90లక్షలు నిధులను విడుదల చేసింది. టెండర్ ప్రక్రియ పూర్తికావడంతో అభివృద్ధి పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ,10 సంవత్సరాల పాటు పాలించిన బిఆర్ఎస్ పార్టీ స్థానిక ఎమ్మెల్యే ఏలాంటివి అభివృద్ధి కార్యక్రమాలకు నిధులు కేటాయించకుండా ప్రజలకు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు అన్నారు, ఈ రోడ్డు ధ్వంసమైననేపథంలో అనేకమంది ఈ రహదారీ గుండా ప్రయాణించే ఉద్యోగుల ఇతర స్థానిక ప్రజలు ప్రమాదాలకు గురయ్యారని విమర్శించారు,అదేవిధంగా రహదారి నిర్మాణ పనులను నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా, నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని సంబంధిత కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. ఈ రహదారి పూర్తయితే దూలపల్లి గ్రామ ప్రజలతో పాటు జీడిమెట్ల పారిశ్రామిక వాడకు నిత్యం రాకపోకలు సాగించే వేలాది మంది కార్మికులు, ఉద్యోగులు, వాహనదారులకు ఎంతో సౌకర్యం కలుగుతుందని ఆయన పేర్కొన్నారు..

రోడ్డు నిర్మాణానికి పూర్తిస్థాయిలో సహకరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అదేవిధంగా జిల్లా ఇన్చార్జ్ మంత్రివర్యులు శ్రీధర్ బాబు మరియు గతంలో కుత్బుల్లాపూర్ జోనల్ కమిషనర్ ఉన్నటువంటి సందీప్ కుమార్ ఝా ఐఏఎస్ మరియు ప్రస్తుత సీఎంసి కమిషనర్ సృజన ఐఏఎస్ శ్రీశైలం గౌడ్ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు..అనంతరం జీడిమెట్ల పారిశ్రామిక కంపెనీల ప్రతినిధులు మాజీ ఎమ్మెల్యే శ్రీశైలం గౌడ్ ధన్యవాదాలు తెలుపుతూ శాలువాతో సత్కరించారు....



ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ సర్పంచ్ జిమ్మి దేవేందర్, భాస్కర్ గౌడ్, మోహన్ రావు, కావలి గోపాల్,నాగేశ్వరరావు, రంగారావు,చాంద్ పాషా, మల్లేష్, వెంకటేశ్, అశోక్,సుదర్శన్ రెడ్డి, నవీన్, ఉపేందర్రెడ్డి, ఖదీర్, మరియు స్థానిక అయ్యప్ప కాలనీ వాసులు కార్యకర్తలు పాల్గొన్నారు..

# ప్రతి అడుగు అభివృద్ధి వైపు... ప్రతి రోడ్డు ప్రజల ప్రగతి కోసం...

**285 - పద్మా నగర్ డివిజన్‌లో ప్రజా సమస్యలపై బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ పాదయాత్ర... రూ.28 లక్షలతో నిర్మించిన నూతన సీసీ రోడ్డు ప్రారంభం...**



కుత్బుల్లాపూర్ జులై 7(ప్రజా జ్యోతి ) 285 - పద్మా నగర్ డివిజన్ పరిధిలోని పద్మా నగర్ ఫేజ్-2లో బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే శ్రీ కేపీ. వివేకానంద్ సంబంధిత శాఖల అధికారులతో కలిసి విస్తృతంగా పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా రోడ్ నెం.24లో సుమారు రూ.28.00 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్డును ఎమ్మెల్యే ప్రారంభించి ప్రజలకు అంకితం చేశారు.అనంతరం కాలనీలో పాదయాత్ర నిర్వహిస్తూ స్థానికుల సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా స్థానిక మహిళలు తాగునీటి సరఫరా లో-ప్రెషర్ కారణంగా ఎదురవుతున్న ఇబ్బందులను, అలాగే తెలంగాణ చౌరస్తా వద్ద రోడ్డుపై నిత్యం మురుగునీరు ప్రవహిస్తూ ప్రజలకు తీవ్ర అసౌకర్యం కలిగిస్తున్న సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే సంబంధిత అధికారులకు సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీ కేపీ. వివేకానంద్ మాట్లాడుతూ, ప్రజలకు నాణ్యమైన మౌలిక వసతులు కల్పించడం, ప్రతి కాలనీని సమగ్రంగా అభివృద్ధి చేయడమే తమ లక్ష్యమని అన్నారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా రోడ్లు, డ్రైనేజీలు, తాగునీటి వంటి మౌలిక సదుపాయాల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తూ, ప్రజల జీవన ప్రమాణాలను మరింత మెరుగుపరిచే దిశగా రానున్న రోజుల్లో కూడా అభివృద్ధి కార్యక్రమాలను కొనసాగిస్తామని తెలిపారు. తెలంగాణ చౌరస్తాలో మురుగునీరు ఓవర్ ఫ్లో కాకుండా నూతన డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు చేయడంతో పాటు తాగునీటి సమస్య పరిష్కారానికి తగిన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ ఏఈ అభిరామ్, వాటర్ వర్క్స్ మేనేజర్ శివప్రసాద్, నియోజకవర్గ యువజన అధ్యక్షులు దూదిమెట్ల సోమేష్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు దేవరకొండ శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి సత్తి రెడ్డి, సీనియర్ నాయకులు కిషోర్ చారి, బొంబాయి శీను, రాకేష్ జాలిగం, మధుకర్ రెడ్డి, ఎం.డి. నజీరుద్దీన్, రమణారెడ్డి, ఆంజనేయులు, వెంకటేష్, దుర్గా రెడ్డి, కళ్లెం శ్రీనివాస్, అలాగే కాలనీ ప్రతినిధులు శౌరి రాజ్, కేదార్ నాథ్, వెంకట్ సాయి, దశరథ్, రామ్ దాస్, సంతోష్, ఏలా నగేష్ తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించాలి

### -10న రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీ అధికారులకు వినతులు

**హైదరాబాద్, జూలై 07: ప్రజా జ్యోతి** రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టులకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సదుపాయం కల్పించాలని కోరుతూ ఈనెల 10వ తేదీన "జర్నలిస్టుల వినతులు"అనే కార్యక్రమం చేపట్టనున్నట్టు తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మామిడి సోమయ్య, తన్నీరు శ్రీనివాస్ లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టులకు ఆర్టీసీ బస్ చార్జీల్లో 1/3 వంతు రాయితీ కల్పించినప్పటికి ఆర్టీసీ సంస్థ మాత్రం దాదాపు 50 శాతం చార్జీలు వసూలు చేస్తున్నారని, దీనివల్ల నిత్యం వార్తా సేకరణకు ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించే జర్నలిస్టులకు భారమవుతుందని అన్నారు. ప్రభుత్వం చాలా ఏళ్ళుగా జర్నలిస్టులకు ఆర్టీసీ బస్సుల్లో 1/3 రాయితీ పై ప్రయాణ సదుపాయం అమలు చేస్తుందని, అయితే ఇటీవల కాలంలో టోల్ ఫీజు, సర్వీస్ చార్జి పేరుతో మూడోవంతు చార్జీలను 50 శాతానికి పెంచారని తెలిపారు. పేరుకే 1/3 చార్జీలని, కానీ 50% చార్జీలు వసూలు చేస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో అనేక మంది జర్నలిస్టులు సరైన వేతనాలు లేకపోయినప్పటికి జర్నలిజం వృత్తిలో కొనసాగుతూ ప్రభుత్వానికి, ప్రజలకు, ఆర్టీసీ సంస్థకు సేవలందిస్తున్నారని, అటువంటి జర్నలిస్టులు వార్తల సేకరణ కోసం ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించాల్సి వస్తుందని, ఫలితంగా ఆర్టీసీ ప్రయాణ చార్జీల భారం విపరీతంగా పడుతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించిన ప్రభుత్వం, ఆర్టీసీ సంస్థ...కొద్ది సంఖ్యలో ఉన్న జర్నలిస్టులకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించకపోవడం బాధాకరమని అన్నారు. జర్నలిస్టులకు ఉచిత ప్రయాణ సదుపాయం కల్పించడం వల్ల ప్రభుత్వానికి, ఆర్టీసీ సంస్థకు పెద్ద ఆర్థిక భారమేమీ పడదని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే జర్నలిస్టులకు అన్ని అర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సదుపాయం కల్పించాలని వారు కోరారు.ఈ నెల 10వ తేదీన రాష్ట్ర రవాణా శాఖ మంత్రితో పాటు రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీ అధికారులకు అనగా ఆర్టీసీ వైస్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు, రీజినల్ మేనేజర్లు, డివిజనల్ మేనేజర్లు డిపో మేనేజర్లకు వినతి పత్రాలు ఇవ్వనున్నట్లు తెలిపారు.



# ప్రపంచ నైపుణ్యాలపై సన్నద్ధం చేసే కార్యక్రమం




హైదరాబాద్ వేగంగా అభివృద్ధిచెందుతున్న టెక్నాలజీ రంగంలో రాణించడానికి అవసరమైన నైపుణ్యాలు, అనుభవం మరియు ఆలోచనా విధానంతో విద్యార్థులను సన్నద్ధం చేసే ఏఐ-ఫస్ట్, ఇండస్ట్రీ-అలైన్డ్ లెర్నింగ్ ఎకోసిస్టమ్ నిర్మించేదిశగా ఒక ముఖ్యమైనా ముందడుగు వేస్తూ , ఆల్టాస్కూల్ ఆఫ్ టెక్నాలజీ హైదరాబాద్లోని డిఆర్కె ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ (డిఆర్కెఐఎస్టి)తో వ్యూహాత్మక సహకారాన్ని ప్రకటించింది. ఆల్టా స్కూల్ ఆఫ్ టెక్నాలజీ అనేది నైపుణ్యానికి ప్రాధాన్యతనిచ్చే విధానం ద్వారా ఉన్నత విద్యను పునర్నిర్వచించడానికి రూపొందించబడిన ఒక ఏఐ-ఫస్ట్ కంప్యూటర్ సైన్స్ ప్రోగ్రామ్. సన్స్టోన్ వెనుక ఉన్న బృందం స్థాపించిన ఆల్టా, అకడమిక్ లెర్నింగ్తో పాటు ప్రాక్టికల్ ప్రాజెక్ట్ డెవలప్మెంట్, పెయిడ్ ఇంటర్న్షిప్లు, పరిశ్రమ నిపుణుల నుండి మెంటార్షిప్ మరియు అత్యాధునిక టెక్నాలజీలకు ఎక్స్పోజర్ను మిళితం చేస్తుంది. ఈ ప్రోగ్రామ్ విద్యార్థులకు మొదటిరోజు నుండే వాస్తవ ప్రపంచ నైపుణ్యాలను పెంపొందించుకోవడానికి వీలు కల్పిస్తుంది. మరియు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డేటాసైన్స్, మెషిన్ లెర్నింగ్, మరియు క్లౌడ్ కంప్యూటింగ్ వంటి అభివృద్ధి చెందుతున్న రంగాలలో వృత్తి జీవితానికి వారిని సిద్ధం చేస్తుంది.

# కుత్బుల్లాపూర్‌లో నూతన డివిజన్ అధ్యక్షులకు నర్సారెడ్డి భూపతిరెడ్డి శుభాకాంక్షలు



**కుత్బుల్లాపూర్ జులై 7(ప్రజా జ్యోతి )** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, సుభాష్ నగర్ డివిజన్ (290) నూతన అధ్యక్షులుగా ఎన్నికైన నాగిరెడ్డి మరియు సాయి బాబా నగర్ డివిజన్ (292) అధ్యక్షులుగా ఎన్నికైన ఆకుల హరి కిరణ్ టీపీసీసీ మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతిరెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నర్సారెడ్డి భూపతిరెడ్డి నూతన అధ్యక్షులకు శుభాకాంక్షలు తెలియచేసి, డివిజన్ లో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసి రానున్న ఎన్నికలలో కాంగ్రెస్ జెండా ఎగురవేసే విధంగా కృషిచేయాలనీ సూచించారు.

# ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు పరామర్శించిన శాసన మండలి ప్రతిపక్ష నేత ఎమ్మెల్సీ మధుసూదన చారి , ఎమ్మెల్సీలు దేశపతి శ్రీనివాస్ , తక్కళ్లపల్లి రవీందర్ రావు



**కుత్బుల్లాపూర్ జులై 7(ప్రజా జ్యోతి )** ఇటీవల వరంగల్ కన్నెపల్లి రిజర్వాయర్ పర్యటనకు వెళ్తున్న నేపథ్యంలో మార్గమధ్యలో జరిగిన ప్రమాదంలో స్వల్పంగా గాయపడ్డ మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు శంభీపూర్ లోని నివాసంలో వారిని మర్యాదపూర్వకంగా కలిసి పరామర్శించిన శాసన మండలి ప్రతిపక్ష నేత ఎమ్మెల్సీ మధుసూదన చారి , ఎమ్మెల్సీలు దేశపతి శ్రీనివాస్ , తక్కళ్లపల్లి రవీందర్ రావు ఈ సందర్భంగా వారి యోగ క్షేమాలను అడిగి తెలుసుకున్నారు..

# వెంకటేశ్వర కాలనీ లో సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం



**ఉప్పల్,జులై 7,(ప్రజా జ్యోతి):** ఉప్పల్ డివిజన్ లోని వెంకటేశ్వర కాలనీ లో 90 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణ పనులు చేపట్టారు, మాజీ కార్పొరేటర్ రజితపరమేశ్వర్ రెడ్డి దృష్టికి ఇటీవల కాలనీల వాసులు రోడ్డు సమస్యలను తెచ్చారు. దీనిపై స్పందించిన మాజీ కార్పొరేటర్ సంబంధిత అధికారులతో మాట్లాడి సీసీ రోడ్డు పనులు ప్రారంభమయ్యేలా చర్యలు చేపట్టారు.మంగళవారం సీసీ రోడ్డు పనులను ఉప్పల్ మాజీ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి పనులను పరిశీలించారు, ఈ కార్యక్రమం యాసోజు నర్సింహా చారి,సల్ల ప్రభాకర్ రెడ్డి,అన్నపూర్ణరెడ్డి,సోమయ్య ,వెంకటేష్ గౌడ్,వెంకటేష్ యాదవ్ శ్రీనివాస్ రావు,రత్నయ్య నరహరి,రాజు చారిరామకృష్ణ గౌడ్,మాన్య నాయక్, రామూర్తి , జ్యోతి,బాలకృష్ణ,వైష్ణవి, శ్రీనివాస్ రెడ్డి,భాస్కర్ రెడ్డి,వెంకటేష్ గౌడ్, జగన్ రెడ్డి,మధు గౌడ్,భాస్కర్ రెడ్డి,మైసయ్య,వెంకట రమణ ,శ్రీనివాస్, కాలనీవాసులు పాల్గొన్నారు

# బీఆర్ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అశ్వంత్ కుమార్ జన్మదిన వేడుకలు

## బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అడుగుజాడల్లో గిఫ్ట్ ఏ స్మైల్ ను అనుసరించడం అభినందనీయం




**కూకట్ పల్లి, జూలై 07 (ప్రజా జ్యోతి)** :బీఆర్ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అశ్వంత్ కుమార్ జన్మదిన సందర్భంగా మంగళవారం వెంకటేశ్వర నగర్ డివిజన్ పరిధిలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలకు కూకట్ పల్లి నియోజకవర్గ కో ఆర్డినేటర్ సతీష్ అరోరా, మాజీ కార్పొరేటర్ మాధవరం రంగనాథ్ సమక్షంలో సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు.
ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాలకు అవసరమైన వంట సామాగ్రిని, అలాగే విద్యార్థులకు ఉపయోగపడే తినే ప్లేట్లు, గ్లాసులను అశ్వంత్ కుమార్ స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా అశ్వంత్ కుమార్ మాట్లాడుతూ బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అడుగుజాడల్లో నడుస్తూ గిఫ్ట్ ఏ స్మైల్ కార్యక్రమం ద్వారా ప్రభావితమై ఈ సేవా కార్యక్రమం చేపట్టడం జరిగింది. పిల్లల ముఖాల్లో చిరునవ్వు చూడడమే మాకు అసలైన పుట్టినరోజు కానుక"బి అని ఆయన సంతోషం వ్యక్తం చేశారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం విద్యతో పాటు మౌలిక వసతులు కూడా అవసరమని, భవిష్యత్ లో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలు కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక బిఆర్ఎస్ నాయకులు, మాచర్ల భద్రయ్య సత్యనారాయణ, లక్ష్మీనరసయ్య, సోమేష్, సాయి, రమేష్, రమణ, నరేందర్, ప్రసాద్, మారుతి, ప్రసాద్, రాకేష్, రాజు, అనిల్, దీపు కార్యకర్తలు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల నివారణకు వైద్యులు అప్రమత్తం ఉండాలి

## రంగారెడ్డి జిల్లా వైద్యాధికారి డాక్టర్ స్వర్ణకుమారి
## సీజనల్ వ్యాధుల నివారణపై డిఎంహెచ్వో కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించిన వైద్య అధికారి డాక్టర్ స్వర్ణ కుమారి

**రాజేంద్రనగర్, జూలై 07 (ప్రజా జ్యోతి)** సీజనల్ వ్యాధుల నివారణకు వైద్యులు అప్రమత్తం ఉండాలని రంగారెడ్డి జిల్లా వైద్యాధికారి డాక్టర్ స్వర్ణకుమారి పేర్కొన్నారు.
సీజనల్ వ్యాధుల నివారణపై మంగళవారం రంగారెడ్డి జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ కార్యాలయంలో జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ స్వర్ణ కుమారి అధ్యక్షతన జిల్లాలోని వైద్యాధికారులతో సీజనల్ వ్యాధుల నివారణ, నియంత్రణ మరియు ముందస్తు సన్నద్ధతపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వర్షాకాలంలో డెంగ్యూ, మలేరియా, చికున్‌గున్యా, వైరల్ జ్వరాలు, అతిసారం వంటి సీజనల్ వ్యాధుల నివారణకు అన్ని ఆరోగ్య సంస్థలు పూర్తి స్థాయిలో అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. ప్రతి వైద్యాధికారి తమ పరిధిలో వ్యాధుల పర్యవేక్షణను నిరంతరం నిర్వహిస్తూ, అనుమానిత కేసులను వెంటనే గుర్తించి చికిత్స అందించాలన్నారు. ప్రజల్లో సీజనల్ వ్యాధులపై విస్తృత అవగాహన కల్పించాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం, నీరు నిల్వ కాకుండా చర్యలు తీసుకోవడం, దోమల నివారణ చర్యలు చేపట్టడం, జ్వరం లేదా ఇతర లక్షణాలు కనిపించిన వెంటనే సమీప ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించాలని ప్రజలకు తెలియజేయాలని సూచించారు.
ప్రభుత్వం నిర్దేశించిన సీజనల్ వ్యాధుల నివారణ కార్యక్రమాలను ఏ స్థాయిలోనూ నిర్లక్ష్యం చేయరాదని, విధుల నిర్వహణలో అలసత్వం లేదా నిర్లక్ష్యం ప్రదర్శించిన




అధికారులపై కఠినమైన శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి హెచ్చరించారు. ఈ సమావేశంలో జిల్లా క్షయవ్యాధి నియంత్రణ అధికారి డా. కళ్యాణ్ చక్రవర్తి, ఉప జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి డా. పూనమ్, జిల్లాలోని వైద్యాధికారులు మరియు సంబంధిత కార్యక్రమాల అధికారులు పాల్గొన్నారు.

# ఎన్ఏబిహెచ్ గుర్తింపు పొందిన మెడిసిటీ హాస్పిటల్

## తెలంగాణలో మెడిసిటీ ఆసుపత్రికి అరుదైన ఘనత




**మేడ్చల్, జూలై 07 ( ప్రజాజ్యోతి):** మేడ్చల్ జిల్లా ఘన్‌పూర్‌లోని మెడిసిటి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్కు అనుబంధంగా ఉన్న మెడిసిటి ఆస్పత్రి ప్రతిష్ఠాత్మక ఎన్ఏబీహెచ్ (నేషనల్ అక్రిడిటేషన్ బోర్డ్ ఫర్ హాస్పిటల్స్ అండ్ హెల్త్‌కేర్ ప్రొవైడర్స్) గుర్తింపును సాధించింది. తెలంగాణలోని మెడికల్ కాలేజీలకు అనుబంధంగా ఉన్న టీచింగ్ ఆస్పత్రుల్లో ఈ గుర్తింపు పొందిన అతి కొద్ది సంస్థల్లో మెడిసిటి ఒకటిగా నిలవడం విశేషం. ఈ నేపథ్యంలో మంగళవారం మిమ్స్ ఆవరణలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో సంస్థ అధ్యక్షుడు ప్రొఫెసర్ కె. శివరామకృష్ణ, మెడిసిటి గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ సీఈఓ ఐనిష్ మర్చంట్, మెడిసిటి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ ప్రిన్సిపాల్ డా. దేవేంద్ర సింగ్ నేగి పాల్గొని ఎన్ఏబీహెచ్ గుర్తింపు ప్రాధాన్యాన్ని వివరించారు. సీఈఓ ఐనిష్ మర్చంట్ మాట్లాడుతూ వైద్య సేవల్లో నాణ్యత అనేది నిరంతర ప్రక్రియ అని తెలిపారు. రోగులకు అత్యుత్తమ సేవలు అందించాలనే లక్ష్యంతో గత కొన్నేళ్లుగా ఆస్పత్రిలో నాణ్యతా ప్రమాణాలను కచ్చితంగా అమలు చేయడంతో ఎన్ఏబీహెచ్ గుర్తింపు లభించిందన్నారు. ఇది సంస్థ వైద్య సేవల నాణ్యతకు నిదర్శనమని పేర్కొన్నారు. ప్రొఫెసర్ కె. శివరామకృష్ణ మాట్లాడుతూ, 1980లలో స్థాపించబడిన మెడిసిటి సంస్థ వైద్యరంగంలో ఎన్నో మైలురాళ్లు సాధించిందన్నారు. 1993లో హైదరాబాద్‌లో గుండె బైపాస్ శస్త్రచికిత్సలు, స్టెంట్ చికిత్సలను అందుబాటులోకి తీసుకువచ్చిన తొలి ఆస్పత్రుల్లో మెడిసిటి ఒకటని గుర్తు చేశారు. లాభాపేక్ష లేకుండా అమెరికాలో పనిచేస్తున్న భారతీయ వైద్యుల సహకారంతో ప్రారంభమైన ఈ సంస్థ ప్రస్తుతం అత్యాధునిక వైద్య సేవలను అందిస్తూ ప్రజల విశ్వాసాన్ని పొందుతోందన్నారు. ఎన్ఏబీహెచ్ గుర్తింపు పొందేందుకు ఆస్పత్రిలోని అన్ని విభాగాలను నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా సమగ్రంగా పరిశీలించి, ప్రత్యేక తనిఖీలు నిర్వహించిన అనంతరమే ఈ గుర్తింపు లభిస్తుందని తెలిపారు. ఈ గుర్తింపు శాశ్వతం కాదని, ప్రతి రెండు నుంచి మూడు సంవత్సరాలకు ఒకసారి తిరిగి తనిఖీలు నిర్వహిస్తారని, అందువల్ల నాణ్యమైన సేవలను నిరంతరం కొనసాగించాల్సిన బాధ్యత ఆస్పత్రిపై ఉంటుందని చెప్పారు. ఈ గుర్తింపు ద్వారా వైద్యులు, సిబ్బందిలో నాణ్యత పట్ల మరింత బాధ్యత పెరుగుతుందని, రోగులకు మరింత సురక్షితమైన, లోపరహిత వైద్య సేవలు అందించే అవకాశం కలుగుతుందని వివరించారు. ఇప్పటికే పలు ఆధునిక వైద్య సదుపాయాలు అందుబాటులో ఉన్నాయని, భవిష్యత్తులో మరిన్ని ప్రత్యేక సేవలను ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. విలేకరుల సమావేశంలో పాల్గొన్న ప్రతినిధులు మీడియా ప్రతినిధులు అడిగిన పలు ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చారు.

# ఎమ్మార్పీఎస్ ఉద్యమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లి మాదిగల ఆత్మగౌరవాన్ని చాటిన నాయకుడు మందకృష్ణ మాదిగ

**ఇములే నర్వ,సిద్ధాపూర్,ఎస్ బి పల్లి లో ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరించిన గ్రామ శాఖ అధ్యక్షులు**
**గ్రామాలలో ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరణ ఆవిర్భవ దినోత్సవ వేడుకలు**
**ఎమ్మార్పీఎస్ కొత్తూరు మండల అధ్యక్షులు జెనిగ శ్రీశైలం మాదిగ**

**కొత్తూర్ జూలై 07 (ప్రజా జ్యోతి)** ఎమ్మార్పీఎస్ ఉద్యమాన్ని గ్రామ గ్రామాన విస్తరింపజేసి మాదిగల ఆత్మగౌరవాన్ని సమాజానికి చాటిన ఉద్యమనేత మందకృష్ణ మాదిగ అని ఎమ్మార్పీఎస్ కొత్తూరు మండల అధ్యక్షులు జెనిగ శ్రీశైలం మాదిగ అన్నారు.ఎమ్మార్పీఎస్ ఆవిర్భవ దినోత్సవం మంద కృష్ణ మాదిగ జన్మదిన వేడుకలు కొత్తూరు మండలం పరిధిలోని సిద్దాపూర్,ఎస్ బి పల్లి,ఇములనర్వ పలు గ్రామాలలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.అనంతరం జెనిగ శ్రీశైలం మాదిగ మాట్లాడుతూ.. సామాజిక న్యాయం సమాన అవకాశాలు ఎస్సీ వర్గీకరణ వంటి అంశాలపై ఆయన దశాబ్దాలుగా సాగిస్తున్న పోరాటం అనేక మందికి స్ఫూర్తిగా నిలిచిందని పేర్కొన్నారు మాదిగ సమాజ హక్కుల సాధన కోసం నిరంతరం ప్రజల మధ్య ఉంటూ ఉద్యమాన్ని ముందుకు నడిపిన నాయకుడిగా మందకృష్ణ మాదిగ ప్రత్యేక గుర్తింపు పొందారని తెలిపారు



ఎమ్మార్పీఎస్ ద్వారా అణగారిన వర్గాల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించి సామాజిక చైతన్యాన్ని కలిగించడంలో ఆయన కీలక పాత్ర పోషించారని అన్నారు మాదిగల ఆత్మగౌరవం సామాజిక న్యాయం రాజ్యాంగబద్ధ హక్కుల పరిరక్షణ కోసం సాగుతున్న ఉద్యమానికి ప్రజలు మరింత మద్దతు ఇవ్వాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సిద్దాపూర్ సర్పంచ్ దాస్ నాయక్,ఉప సర్పంచ్ దోబ్బల యాదయ్య,ఎమ్మార్పీఎస్ గ్రామ అధ్యక్షులు దోబ్బల రమేష్,మాజీ ఎంపిటిసి వడ్డే బాలయ్య,ఎస్ బి పల్లి ఎమ్మార్పీఎస్ ఉపాధ్యక్షులు దండు జంగయ్య,దాసరి నరేష్, ఇములే నర్వ,పెంటనోళ్ళ బుషణ్,ఎమ్మార్పీఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కొమ్మిడి నర్సింహారెడ్డి పార్థివ దేహానికి నివాళులర్పించిన కంది శ్రవణ్ రెడ్డి



**ఉప్పల్,జులై 7,(ప్రజా జ్యోతి)** :మంగళవారం ఉదయం తీవ్ర అనారోగ్య సమస్యలతో మృతి చెందిన భువనగిరి మాజీ ఎమ్మెల్యే కొమ్మిడి నర్సింహారెడ్డి పార్థివ దేహానికి హబ్సీగూడ డివిజన్ ప్రెసిడెంట్ కంది శ్రవణ్ కుమార్ రెడ్డి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమకారుడిగా, నిరాడంబర జీవితానికి ప్రతీకగా కొమ్మిడి నరసింహ రెడ్డి నిలిచారని, రెండుసార్లు ఎమ్మెల్యే గా పనిచేసినా సొంతిల్లు లేకపోవడం, చివరివరకు సాధారణ స్కూటర్ పై తిరగడం ఆయన నిస్వార్థ రాజకీయ జీవితానికి నిదర్శనమని కొనియాడారు.ప్రస్తుతం రామంతపూర్ హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ సమీపంలో నివసిస్తున్న ఆయన పెద్ద కుమార్తె రాణి ఇంటి వద్ద సందర్శనార్థం ఆయన పార్థివ దేహాన్ని ఉంచారు. ఆయన స్వగ్రామమైన యాదాద్రి భువనగిరి జిల్లాలోని బ్రాహ్మణపల్లిలో రేపు అధికారిక లాంఛనాలతో అంత్యక్రియలు జరగనున్నాయి. కంది శ్రవణ్ రెడ్డి తో పాటు హబ్సీగూడ సీనియర్ నాయకులు గుండు రాజన్న, మాలు నాయక్, సుమన్ నాయక్ తదితరులు నివాళులర్పించారు.

# 16న నగరంలో డబ్ల్యూఎంఎన్సీ-26 ప్రారంభం




**హైదరాబాద్, జూలై 07 (ప్రజా జ్యోతి)** : జూలై 16-18 తేదీల్లో హైటెక్స్‌లో జరగనున్న వరల్డ్ మిఠాయి అండ్ నమకీన్ కన్వెన్షన్(డబ్ల్యూఎంఎన్సీ-2026) పర్చేసింగ్ ఎడిషన్ పోస్టర్‌ను మంగళవారం నగరంలో ఆవిష్కరించినట్లు నిర్వాహకులు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 300కిపైగా ఎగ్జిబిటర్లు, 30 వేలకుపైగా వ్యాపార సందర్శకులు హాజరుకానున్న ఈ కన్వెన్షన్‌లో ముడి పదార్థాలు, డ్రైఫ్రూట్స్, యంత్రాలు, ప్యాకేజింగ్, గిఫ్టింగ్, ఆటోమేషన్, వ్యాపార సేవల ప్రదర్శనలు, సాంకేతిక సదస్సులు నిర్వహించనున్నట్లు చెప్పారు. అలాగే ఫన్నా బాబు మెమోరియల్ డబ్ల్యూఎంఎన్సీ క్రికెట్ లీగ్ కూడా ప్రత్యేక ఆకర్షణగా నిలవనుందని తెలిపారు. ప్రారంభోత్సవానికి అనుముల బాబూరావు(కేఫ్ నిలోఫర్), మహ్మద్ అబ్దుల్ మజీద్(పిస్తా హౌస్), రాజేష్ దాదు(దాదూస్), నాగార్జున ముప్పాల(ఆల్మండ్ హౌస్), పూనమ్‌చంద్ పన్వార్(బాలాజీ రతన్‌లాల్), సుధీర్ షా(స్కూప్స్ ఐస్‌క్రీమ్) హాజరుకానున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫిరోజ్ హెచ్.నక్వీ, మల్లి బాబు, హేమంత్ గెహ్లోత్, డోరా రాజు, కల్నల్ భాస్కర్, ఇమ్తియాజ్ సిద్ధిఖీ, జితేష్ వఖారియా, నిలీష్ దేధియా, శ్రీనివాస్ పాల్గొన్నారు.

# నాచారంలోని తెలంగాణ ఫుడ్స్ లో బాలమృతం కొత్త ప్లాంట్ ను ప్రారంభించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



**ఉప్పల్,జులై 7,(ప్రజాజ్యోతి)** హాజరైన మంత్రి సీతక్క, సలహాదారు హర్కర వేణుగోపాల్, ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డి, ఎమ్మెల్సీలు అద్దంకి దయాకర్, బల్మూర్ వెంకట్, తెలంగాణ ఫుడ్స్ చైర్మన్ ఫహీమ్, టి ఎస్ ఐ సి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి,

# ఆడబిడ్డ పెళ్లికి ఆర్థిక సహాయం

## సర్పంచ్ బిసా కవిత కరుణాకర్ రెడ్డి



**కేశంపేట జూలై 7 (ప్రజా జ్యోతి)** ప్రతినిధి కేశంపేట మండలం తొమ్మిదిరేకుల గ్రామానికి చెందిన బాగరి సావిత్రి--కేశవులు దంపతుల కుమార్తె భార్గవి వివాహం జూలై 8న నిర్ణయించారు పేద ఇంటి ఆడపడుచు కు గ్రామ సర్పంచ్ బీస కవితా కరుణాకర్ రెడ్డి పెళ్లికి ఆర్థిక సహాయం అందించారు. పెళ్లి కుమార్తెకు చీరతో పాటు రూ.10,000 నగదు ఆర్థిక సహాయం అందజేశారు. పెళ్లి కుమార్తె తల్లిదండ్రులు బీస కవిత కరుణాకర్ రెడ్డికీ కృతజ్ఞతలు తెలియజేశారు ఈ సందర్భంగా సర్పంచ్ కవితా కరుణాకర్ రెడ్డి మాట్లాడుతూ, నిరుపేద కుటుంబాల ఆడబిడ్డల వివాహాలకు తమ వంతు సహాయం చేయడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఆపదలో ఉన్న కుటుంబాలకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ రంగయ్య, మాజీ ఉపసర్పంచ్ నరసింహారెడ్డి, వార్డు సభ్యులు గుత్తి చంద్రయ్య, పోగుల నర్సింలు, నరేష్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చిట్టిరెడ్డి వెంకట్ రెడ్డి, గుత్తి శేఖర్, నిరంజన్, శ్రీనివాస్ రెడ్డి, రామ్ రెడ్డి, మురళీధర్ గౌడ్, పాండు, మల్లయ్య, మాధవయ్య, దాసరి రవి, రామచంద్రయ్య తదితరులు పాల్గొన్నారు. ప్రజా పక్షం

# రూ 1.60 కోట్ల విలువ చేసే నిషేదిత సింథటిక్ డ్రగ్స్ పట్టివేత

- డ్రగ్స్ కంట్రోల్ ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ అవినాష్ మహంతి
- ఎక్సైజ్ స్టేట్ టాస్క్‌ఫోర్స్ టీమ్ ,డ్రగ్ ఇన్‌స్పెక్టర్ల సంయుక్త తనిఖీలు..
- 5.860 కేజీల ఎన్ బెంజిలపైపేరాజైన్ డ్రగ్స్ సీజ్ .
- హైమా సింథసిస్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీపై కేసు నమోదు..

**శేరిలింగంపల్లి,జూలై 07 (ప్రజాజ్యోతి):** నార్కోటిక్ డ్రగ్స్ అండ్ సైకోట్రోపిక్ సబ్ స్టాన్సెస్ చట్టం 1985 యాక్ట్ (ఎన్డీపీఎస్) కింద నిషేదిత డ్రగ్ గా గుర్తించిన డ్రగ్స్‌ను ఎక్సైజ్ స్టేట్ టాస్క్‌ఫోర్స్ టీమ్ , డ్రగ్ ఇన్‌స్పెక్టర్ల సంయుక్త తనిఖీలు చేసి మంగళ వారం పట్టుకున్నారు. నిషేదిత ఎన్ బెంజిలపైపేరజైన్ డ్రగ్స్ 5.860 కేజీల డ్రగ్‌ను సీజ్ చేశారు.పట్టుకున్న డ్రగ్ విలువ రూ. 1.60 కోట్లుగా ఉంటుందని అంచనా వేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం...డ్రగ్ కంట్రోల్,ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ అవినాశ్ మహంతి అదేశాల మేరకు మంగళ వారం ఎస్టీఎఫ్ డీ టీమ్ డీఎస్పీ తిరుపతి యాదవ్, సీఐ నాగరాజ్ సిబ్బంది,డ్రగ్ కంట్రోల్ నుంచి డ్రగ్ ఇన్‌స్పెక్టర్లు ఇందిరా ప్రియదర్శిని,అన్వేష్ కలిసి నాచారంలో ఉన్న కెమికల్స్ అమ్మకాలు జరిపే హైమా సింథసిస్ ప్రైవేట్ లిమిటెడ్ ట్రేడింగ్ షాపుపై దాడులు నిర్వహించి తనిఖీలు చేపట్టారు.నార్కోటిక్ డ్రగ్స్ అండ్ సైకోట్రోపిక్ సబ్ స్టాన్సెస్ (ఎన్‌డీపీఎస్) కింద నిషేదించబడిన ఎన్ బెంజిలపైపేరజైన్ డ్రగ్స్‌ను అమ్మకాలు జరుపుతున్నట్లు గుర్తించారు.ఈ డ్రగ్‌ను గుజరాత్ నుంచి తీసుక వచ బెంగూళూరు, హైదరాబాద్, ముంబాయి నగరాలకు సరఫరా చేస్తున్నట్లు గా గుర్తించారు.సింథటిక్ డ్రగ్‌గా ఎన్‌డీపీఎస్‌లో ఉన్న ఎన్ బెంజిలపైపేరజైన్ డ్రగ్స్ అమ్మకాలు జరుపు తున్నట్లుగా గుర్తించారు.దుకాణంలో ఉన్న 5.860 కేజీల బెంజ్హిపేరాజిన్ డ్రగ్‌ను సీజ్ చేశారు.ఈ డ్రగ్స్‌ను అమ్మకాలు జరుపుతున్న హైమా సింథసిస్ ప్రైవేట్ లిమిటెడ్



కంపెనీ కి సంబంధించిన ముదిగొండ ఈశ్వర్‌పై కేసు నమోదు చేశారు.డ్రగ్స్ ను నిందితుడిని నాచారం ఎక్సైజ్ స్టేషన్లో అప్పగించారు.ఎన్ డి పి ఎస్ చట్టం ప్రకారం ఇది నియంత్రిత సైకో ట్రాఫిక్ పదార్థం కావడంతో దీనిని అనుమతి లేకుండా తయారు చేయడం, కొనుగోలు చేయడం, విక్రయించడం, రవాణా చేయడం శిక్షారమైన నేరంగా పరిగణించబడుతుందని అధికారులు తెలిపారు.ఈ డ్రగ్ వ్యవహారంలో మరింత లోతుగా దర్యాప్తు చేయనున్నట్లు అధికారులు పేర్కొన్నారు.

# చిన్నప్పటి నుంచే ట్రాఫిక్ నియమాలు అలవర్చుకోవాలి

**అల్వాల్ జూలై 7 ప్రజా జ్యోతి** చిన్నప్పటి నుంచే ట్రాఫిక్ నియూలను నేర్చుకుని వాటిని నిత్యజీవితంలో పాటించడం ద్వారా సురక్షిత సమాజ నిర్మాణానికి ప్రతి విద్యార్థి తోడ్పడాలని మల్కాజిగిరి సిటీ సెక్యూరిటీ కౌన్సిల్ అసోసియేట్ డైరెక్టర్ సావిత్రి అన్నారు. మల్కాజిగిరి కమిషనరేట్ పోలీస్ కమిషనర్ సుమతి, ఐపీఎస్ ఆదేశాల మేరకు, ట్రాఫిక్--× డీసీపీ రాహుల్ రెడ్డి, ఐపీఎస్ మార్గదర్శకత్వంలో, మల్కాజిగిరి సిటీ సెక్యూరిటీ కౌన్సిల్ సహకారంతో ఆల్వాల్ ట్రాఫిక్ పోలీసులు ఓల్డ్ ఆల్వాల్‌లోని లయోలా అకాడమీలో మంగళవారం ట్రాఫిక్ ఑ రోడ్ సేఫ్టీ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈ సందర్భంగా సావిత్రి మాట్లాడుతూ, చిన్న వయస్సు నుంచే బాధ్యతాయుతమైన రహదారి ప్రవర్తన అలవడితే ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని తెలిపారు. విద్యార్థులు తమ కుటుంబ సభ్యులు, స్నేహితులకు కూడా రహదారి భద్రతపై అవగాహన కల్పిస్తూ రోడ్ సేఫ్టీ రాయబారులుగా వ్యవహరించాలని సూచించారు. అనంతరం నిర్వహించిన అవగాహన సదస్సులో ట్రాఫిక్ నియమాల ప్రాముఖ్యత, ఐఎస్ఐ ప్రమాణాలు కలిగిన హెల్మెట్ వినియోగం, సీటు బెల్ట్



తప్పనిసరిగా ధరించడం, ట్రాఫిక్ సిగ్నళ్లను గౌరవించడం, లేన్ క్రమశిక్షణ పాటించడం, అతివేగం, వాహనం నడుపుతూ మొబైల్ ఫోన్ వినియోగం, రాంగ్ సైడ్ డ్రైవింగ్, ట్రిపుల్ రైడింగ్ వంటి ప్రమాదకర అలవాట్లను నివారించాల్సిన అవసరాన్ని విద్యార్థులకు వివరించారు. ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతమైన రహదారి వినియోగదారులుగా మారి తమ పరిసరాల్లో రహదారి భద్రతపై అవగాహన పెంపొందించాలని అధికారులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి సిటీ సెక్యూరిటీ కౌన్సిల్ ట్రాఫిక్ ఑ రోడ్ సేఫ్టీ ఫోరం లీడ్ మురళీకృష్ణ ఎ., త్రిముల్గెర్రీ ట్రాఫిక్ ఏసీపీ జి. శంకర్ రాజు, ఆల్వాల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ జి. పవన్ కుమార్ రెడ్డి, రిజర్వ్ ఇన్‌స్పెక్టర్ హరిలాల్, లయోలా అకాడమీ ప్రిన్సిపాల్ ఫాదర్ ఎన్. బి. బాబు, ఎస్.జె., వైస్ ప్రిన్సిపాల్ ఫాదర్ ఎ. ఎం. జోసెఫ్ కుమార్, ఎస్.జె.తో పాటు 500 మందికి పైగా విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు. కార్యక్రమం ముగింపులో ట్రాఫిక్ నియమాలను ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించి, రహదారులను మరింత సురక్షితంగా మార్చేందుకు తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని అధికారులు పిలుపునిచ్చారు.అవసరమైతే ఇదే వార్తను టీవీ స్క్రిప్ట్, ప్రెస్ రిలీజ్ శైలి, లేదా పెద్ద పత్రిక ఫార్మాట్లో కూడా సిద్ధం చేయగలను.

# నేటి యువత దేశ భవిష్యత్తుకు బలమైన పునాది

- ఏబీవీపీ సెంట్రల్ వర్కింగ్ కమిటీ సభ్యుడు సందీప్
- సైబర్ నేరాల పట్ల యువత అప్రమత్తంగా ఉండాలి
- ఆర్జీఐఏ ఎస్సై ఇంద్రసేనారెడ్డి
- ఏబీవీపీ ఆధ్వర్యంలో శంషాబాద్ లో సైబర్ సెక్యూరిటీ, డ్రగ్స్ పై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం
- పాల్గొన్న ఏబీవీపీ సెంట్రల్ వర్కింగ్ కమిటీ సభ్యుడు సందీప్,ఆర్జీఐఏ ఎస్సై ఇంద్రసేనారెడ్డి






**రాజేంద్రనగర్, జూలై 07 (ప్రజా జ్యోతి)** నేటి యువత దేశ భవిష్యత్తుకు బలమైన పునాది అని ఏబీవీపీ సెంట్రల్ వర్కింగ్ కమిటీ సభ్యుడు సందీప్ అన్నారు.ఒజాతీయ విద్యార్థి దినోత్సవం సందర్భంగా మంగళవారం ఏబీవీపీ శంషాబాద్ శాఖ ఆధ్వర్యంలో శంషాబాద్ లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సైబర్ సెక్యూరిటీ, డ్రగ్స్ పై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏబీవీపీ సెంట్రల్ వర్కింగ్ కమిటీ సభ్యుడు సందీప్,ఆర్జీఐఏ ఎస్సై ఇంద్రసేనారెడ్డి హాజరై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏబీవీపీ సెంటర్ వర్కింగ్ కమిటీ సభ్యుడు సందీప్ మాట్లాడుతూ నేటి యువత దేశ భద్రతకు బలమైన పునాది అని అన్నారు. అలాంటి విద్యార్థులు సోషల్ మీడియా డిజిటల్ మీడియాను బాధ్యతాయుతంగా వినియోగించుకోవాలన్నారు. సైబర్ నేరాల పట్ల ప్రమాదంగా ఉండాలని సూచించారు. మాధక ద్రవ్యాలు యువత జీవితాలను నాశనం చేస్తాయని అలాంటి వ్యసనాలకు యువత విద్యార్థులు దూరంగా ఉండాలన్నారు. విద్య వ్యక్తిత్వ వికాసం, దేశ సేవ లక్ష్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. విద్యార్థుల హక్కులు, నాణ్యమైన విద్య, సమాజ నిర్మాణం కోసం ఏబీవీపీ నిరంతరం పోరాడుతుందని అన్నారు. విద్యార్థుల్లో జాతీయత సేవాభావం నాయకత్వ లక్షణాలను పెంపొందించేందుకు ఇలాంటి అవగాహన కార్యక్రమాలు రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తుంది అన్నారు. ఆర్జీఐఏ ఎస్సై ఇంద్రసేనారెడ్డి మాట్లాడుతూ సైబర్ నేరాల నుంచి ఎలా రక్షించుకోవాలి, వ్యక్తిగత సమాచారం ఓటీపీలు బ్యాంకులకు వివరాలను ఎవరితో పంచుకోవద్దని విద్యార్థులకు సూచించారు. డ్రగ్స్ కు దూరంగా ఉండి చట్టాలను గౌరవిస్తూ బాధ్యతగ పౌరుడిగా ఎదగాలని పిలుపునిచ్చారు. విద్యార్థులకు విద్యతో పాటు సామాజిక అవగాహన కూడా ఎంతో అవసరం అన్నారు. ఏబీవీపీ చేపట్టిన ఈ కార్యక్రమం ఎంతో ఉపయోగపడుతుందని అభినందించారు. ఈ కార్యక్రమంలో నగర సంఘటన కార్యదర్శి పరశురాం, నగర కార్యదర్శి భక్తుల భరత్, నగర్ కార్యకర్తలు దక్ష్,తిరుపతి, మనీష్, వేణు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఫుడ్స్ లో “బాలామృతం” కొత్త ప్లాంట్ ను ప్రారంభించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**ఉప్పల్,జులై7,(ప్రజాజ్యోతి)** హాజరైన మంత్రి సీతక్క, సలహాదారు హర్కర వేణుగోపాల్, ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డి, ఎమ్మెల్సీలు అద్దంకి దయాకర్, బల్మూర్ వెంకట్, తెలంగాణ ఫుడ్స్ ఛైర్మన్ ఫహీమ్, టి.ఎస్.ఐ.ఐ,సి, ఛైర్మన్ నిర్మల జగ్గారెడ్డి, తదితరులు, స్విచ్ ఆన్ చేసి బాలామృతం కొత్త ప్లాంట్ ను ప్రారంభించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బాలామృతం ఉత్పత్తి ప్యాకింగ్ ప్రాసెస్ ను పరిశీలించిన సీఎం మంగళవారం తెలంగాణ ఫుడ్స్ లో బాలమృతం కొత్త ప్లాంట్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ గర్భిణీలను ఆదుకోవాలని ఆనాడు ఇందిరాగాంధీ,మహబూబ్ నగర్ జిల్లాలో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు.అంచెలంచెలుగా ఇది ఒక పరిశ్రమగా ఎదిగింది అందుకే మంగళవారం నూతన బాలామృతం ప్లాంట్ ను ప్రారంభించుకున్నాం అన్నారు, ఇందిరా గాంధీ, సోనియా గాంధీ, ప్రియాంక గాంధీ నుంచి మంత్రి సీతక్క వరకు మహిళలు రాజకీయాల్లో రాణిస్తారని నిరూపించారు

ప్రజా ప్రభుత్వంలో 2 కోట్లకు పైగా మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించడం తో పాటు ఇందిరమ్మ ఇండ్లను మహిళ పేరుతోనే ఇస్తున్నామన్నారు, 200 యూనిట్ల ఉచిత కరెంటు తో పాటు 3 కోట్ల 28 లక్షల తెలంగాణ బిడ్డలకు ప్రభుత్వం సన్నబియ్యం అందిస్తున్నామని తెలిపారు పట్టణ ప్రాంతంలో పేదలను ఆదుకునేందుకు లక్ష ఇండ్లు నిర్మించాలని లక్ష్యంగా నిర్ణయించుకున్నామన్నారు వెయ్యి బస్సులకు మహిళలను యజమానులను చేశామని అన్నారు, వెయ్యి మెగావాట్ల సోలార్ విద్యుత్ ఉత్పత్తి చేసే ప్రాజెక్టును మహిళలకు అప్పగించామన్నారు, 2034 లోగా కోటి మంది ఆడబిడ్డలను కోటీశ్వరులను చేయడమే నా లక్ష్యం అని స్పష్టం చేశారు దిశగా చర్యలు చేపడుతూ ముందుకు వెళుతున్నామని ముఖ్యమంత్రి తెలిపారు



ఆడబిడ్డలను ఆర్థికంగా నిలబెట్టడమే కాదు. గర్భిణీ ఆడబిడ్డలకు పౌష్టిక ఆహారం అందించాలనే బాలామృతం కొత్త ప్లాంటు ప్రారంభించు కున్నామని తెలిపారు. అభివృద్ధి చెందిన ఆరోగ్య తెలంగాణ ఏర్పాటు చేయాలనే ఈ కార్యక్రమాన్ని ప్రవేశపెట్టామన్నారు, పేదల బిడ్డలు ఆకలితో ఉండకూడదనే ప్రభుత్వ పాఠశాలల్లో బ్రేక్ ఫాస్ట్ స్కీం ను తీసుకొచ్చామని తెలిపారు. విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులకు బ్రేక్ ఫాస్ట్, లంచ్ స్కీం మొదలు పెట్టా మన్నారు,కార్పొరేట్ స్కూళ్లకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చి దిద్దుతున్నాం అని అన్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందిచడమే లక్ష్యంగా పని చేస్తున్నాశీ అని అన్నారు,ఇది మేం ఖర్చుగా భావించడం లేదని, విద్యార్థుల ఆరోగ్యం, చదువు పై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందన్నారు. ఓటు బ్యాంకు పథకాలు కాదు.. విద్యార్థుల భవిష్యత్ బాగు కోసమే ప్రభుత్వం పని చేస్తుందన్నారు.రాజకీయాలకి అతీతంగా ఉప్పల్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తామన్నారు.

# మొక్కలు నాటండి.. ప్రకృతిని కాపాడండి

- చేవెళ్ల ఎస్ఐ శిరీష
- సిల్వర్ డేల్ పాఠశాల ఆధ్వర్యంలో వనమహోత్సవ ర్యాలీ



**చేవెళ్ల జూలై 07(ప్రజా జ్యోతి):** పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని, మొక్కలు నాటి వాటిని సంరక్షించడం ద్వారా భావితరాలకు పచ్చని ప్రకృతిని అందించవచ్చని చేవెళ్ల ఎస్ఐ శిరీష అన్నారు. సోమవారం సిల్వర్ డేల్ ఇంటర్నేషనల్ పాఠశాల ఆధ్వర్యంలో నిర్వహించిన వనమహోత్సవ కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల నుంచి చేవెళ్ల పట్టణ శివారు వరకు విద్యార్థులు భారీ అవగాహన ర్యాలీ నిర్వహించారు. మొక్కల ప్రాధాన్యం, పర్యావరణ పరిరక్షణ అవసరాన్ని వివరిస్తూ రంగురంగుల ప్లకార్డులు ప్రదర్శించారు. “మొక్కలు నాటుదాం.. ప్రకృతిని కాపాడుదాం” అంటూ నినాదాలు చేస్తూ ప్రజల్లో హరిత చైతన్యాన్ని పెంపొందించారు. అనంతరం చేవెళ్ల పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన వనమహోత్సవ కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్ఐ శిరీష మాట్లాడుతూ...మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని, పచ్చదనంతోనే పర్యావరణ సమతుల్యత, సమాజ సర్వతోముఖాభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. సిల్వర్ డేల్ పాఠశాల స్కౌట్స్ అండ్ గైడ్స్ విభాగం విద్యార్థుల క్రమశిక్షణతో కూడిన ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ మోహన్ చారి, ప్రిన్సిపాల్ సునీత రెడ్డి, అధ్యాపక బృందం, పోలీసు సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# సౌకర్యాల కమిటీ సభ్యుడిగా ఎంపికైన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

**ఉప్పల్,జులై 7,(ప్రజాజ్యోతి)** తెలంగాణ శాసనసభలో ఏర్పాటు చేసిన సౌకర్యాల కమిటీ (కమిటీ ఆన్ ఆమెనిటీస్) సభ్యుడిగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఎంపికయ్యారు. తెలంగాణ శాసనసభ స్పీకర్ అధ్యక్షతన పనిచేసే ఈ కమిటీలో శాసనసభ నుంచి పలువురు ఎమ్మెల్యేలు, శాసన మండలి నుంచి సభ్యులు చోటు దక్కించుకున్నారు. ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కి సభ్యునిగా అవకాశం లభించడం ఉప్పల్ నియోజకవర్గం కు గర్వకారణంగా భావిస్తున్నారు. ఈ సందర్భంగా బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి ఈ బాధ్యత అప్పగించిన తెలంగాణ శాసనసభ స్పీకర్కు కృతజ్ఞతలు తెలిపారు.కమిటీ సభ్యుడిగా తన బాధ్యతలను సమర్థవంతం గా నిర్వహిస్తూ శాసనసభ కార్యకలాపాలకు, ప్రజా ప్రయోజనాలకు తోడ్పాటునందించేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు.



2. COMMITTEE ON AMENITIES:

| | | |
|---|---|---|
| 1. | Hon'ble Speaker, Telangana Legislative Assembly. | Chairman |
| 2. | Sri Komatireddy Raj Gopal Reddy | Member from Assembly |
| 3. | Sri Medipally Sathyam | -do- |
| 4. | Sri T.Prakash Goud | -do- |
| 5. | Sri Muta Gopal | -do- |
| 6. | Sri Bandari Lakshma Reddy | -do- |
| 7. | Sri Dhanpal Suryanarayana | -do- |
| 8. | Sri Mohammed Mubeen | -do- |
| 9. | Sri Mahesh Kumar Goud Bomma | Member from Council |
| 10. | Sri Lgandula Ramana | -do- |
| 11. | Sri Satyam Nellikanti | -do- |

# పార్టీ నాయకుల మెప్పు కొరకే ఎమ్మెల్యేపై విమర్శలు

- ఎమ్మెల్యేపై విమర్శలు చేసే ముందు ఆత్మపరిశీలన చేసుకోవాలి
- జిహెచ్ఎంసి మాజీ వార్డు సభ్యుడు సోమ శ్రీనివాస్ గుప్త



**రాజేంద్రనగర్, జూలై 07 (ప్రజా జ్యోతి)** పార్టీ నాయకుల మెప్పు కొరకే ఎమ్మెల్యేపై విమర్శలు చేస్తున్నారని జిహెచ్ఎంసి మాజీ వార్డు సభ్యుడు సోమ శ్రీనివాస్ గుప్త అన్నారు.

బాబుల్‌రెడ్డి నగర్ అభివృద్ధిపై ఎమ్మెల్యేను విమర్శించే ముందు తన రాజకీయ ప్రస్థానాన్ని, చేసిన పనులను ఆత్మపరిశీలన చేసుకోవాలని అన్నారు. దాదాపు 25 ఏళ్లుగా ఎమ్మెల్యేతో కలిసి రాజకీయాల్లో కొనసాగిన వ్యక్తి ఇప్పుడు బాబుల్‌రెడ్డి నగర్‌కు ఏమీ చేయలేదని చెప్పడం సిగ్గుచేటు అన్నారు.ప్రతి సారి ఎమ్మెల్యేను విమర్శిస్తే బిఆర్ఎస్ పార్టీ అధిష్ఠానం కార్పొరేటర్ టికెట్ ఇస్తుందని భావించడం భ్రమేనన్నారు. గత పదేళ్లలో వేరే పార్టీకి చెందిన కార్పొరేటర్ ఉండటంతో అనేక పనులు ఆలస్యమైన విషయం అందరికీ తెలిసిందేనని తెలిపారు. కార్పొరేటర్‌ను ప్రశ్నించకుండా ఎమ్మెల్యేపై ఆరోపణలు చేయడం రాజకీయ అవకాశవాదమేనని విమర్శించారు. ఇటీవల డ్రైనేజీ పైప్‌లైన్ పనుల వద్ద ఫోటోలు దిగుతూ తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. పైప్‌లైన్ పనుల సందర్భంగా మంచినీటి పైపులు ఎదురవడంతో కాంట్రాక్టర్ పనులను తాత్కాలికంగా నిలిపి వాటర్ బోర్డుకు సమాచారం ఇచ్చారని, సమస్య పరిష్కారానంతరం పనులు కొనసాగుతాయని చెప్పారు. ఆ పనులకు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ఇప్పటికే నిధులు మంజూరు చేయించారని పేర్కొన్నారు. బాబుల్‌రెడ్డి నగర్‌లో గతంలో జరిగిన అభివృద్ధి పనుల వద్ద ఫోటోలు దిగిన వారే ఇప్పుడు అభివృద్ధి జరగలేదని చెప్పడం ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నమన్నారు.హిందూ స్మశానవాటిక అభివృద్ధితో పాటు నర్సబాయి కుంట సుందరీకరణ, పార్కు అభివృద్ధి, దెబ్బతిన్న మ్యాన్‌వాల్స్ మరమ్మతుల కోసం కూడా ఎమ్మెల్యే సంబంధిత అధికారులను ఆదేశించారని తెలిపారు. శాలువాలు, పూలదండలు వేసుకోవడం వల్ల పార్టీ టికెట్లు రావని, ప్రజలే ఎవరు అభివృద్ధి చేశారో, ఎవరు రాజకీయ ప్రచారం చేస్తున్నారో గమనిస్తున్నారని సోమ శ్రీనివాస్ గుప్త అన్నారు.

# ధ్రువ హోటల్‌లో బొంత పురుగు కలకలం

**కస్టమర్లకు షాక్.. తినే ప్లేట్‌లో బొంత పురుగు**

**ధ్రువ హోటల్ పరిశుభ్రతపై ప్రశ్నలు**

**కలుషిత ఆహారంపై ఆగ్రహం.. ఫుడ్ సేఫ్టీ అధికారుల తనిఖీలలు చేయాలని డిమాండ్**

**మొయినాబాద్ :జూలై 07( ప్రజా జ్యోతి)**మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని హిమాయత్ నగర్ గేట్ సమీపంలోని ధ్రువ కేఫ్‌లో భోజనం చేస్తున్న కస్టమర్లకు అనూహ్య అనుభవం ఎదురైంది. మస్కూరి రాజు తన స్నేహితులు ఖాజాగూడ, గచ్చిబౌలి, మొయినాబాద్ ప్రాంతాలకు చెందిన మొత్తం 12 మందితో కలిసి మంగళవారం మధ్యాహ్నం సుమారు 3 గంటల సమయంలో హోటల్‌కు వెళ్లి బిర్యానీ ఆర్డర్ చేశారు. భోజనం చేస్తున్న సమయంలో వారి ప్లేట్‌లో బొంత పురుగు తిరుగుతున్నట్లు గుర్తించారు. దీంతో ఒక్కసారిగా కస్టమర్లు దిగ్భ్రాంతికి గురై హోటల్ యాజమాన్యాన్ని ప్రశ్నించారు. అయితే తమ ప్రశ్నలకు యాజమాన్యం నుంచి సరైన సమాధానం రాలేదని వారు ఆరోపించారు. హోటల్‌లో పరిశుభ్రత ప్రమాణాలు పాటించడం లేదని, ఇలాంటి ఘటనలు ప్రజల ఆరోగ్యానికి ముప్పుగా మారతాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ ఘటనపై సంబంధిత అధికారులు వెంటనే స్పందించి విచారణ చేపట్టి, నిబంధనలు ఉల్లంఘించినట్లయితే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కస్టమర్లు కోరారు. అలాగే ఫుడ్ సేఫ్టీ అధికారులు కనీసం నెలకు ఒకసారి అయినా హోటళ్లు, రెస్టారెంట్లలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని, పరిశుభ్రత ప్రమాణాలను కచ్చితంగా అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రజల ఆరోగ్యంతో ముడిపడి ఉన్న ఆహార భద్రత విషయంలో అధికారులు నిర్లక్ష్యం వహించకుండా కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.



# హిమాయత్ నగర్ 60 గజాల ఇళ్ల స్థలాల కోసం మంత్రి శ్రీధర్ బాబును కలిసిన మాజీ సర్పంచ్ పల్లగోల్ల మల్లేష్ యాదవ్ బాధితులు

**హిమాయత్ నగర్ సర్వే నెం.151 సమస్యపై గ్రామస్తులు వినతిపత్రం**

**కలెక్టర్‌కు ఫోన్ చేసి వివరాలు అడిగిన మంత్రి శ్రీధర్ బాబు**

**పేదలకు ఇళ్ల స్థలాల పట్టాలు అందేలా చర్యలు తీసుకుంటాం.. మంత్రి హామీ**

**జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్ చొరవతో సమస్య పరిష్కారానికి వేగం**

**మొయినాబాద్, జూలై 7 (ప్రజా జ్యోతి):** మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని హిమాయత్ నగర్ రెవెన్యూ పరిధి సర్వే నంబర్ 151లో 60 గజాల ఇళ్ల స్థలాల కోసం ఎన్నో ఏళ్లుగా పోరాడుతున్న పేద కుటుంబాలకు మద్దతుగా హిమాయత్ నగర్ గ్రామ మాజీ సర్పంచ్ పల్లగోల్ల మల్లేష్ యాదవ్, కౌన్సిలర్ పల్లగోల్ల విజయలక్ష్మి అశోక్ యాదవ్, వజీర్‌తో పాటు



గ్రామస్తులు మంగళవారం హైదరాబాద్‌లోని సచివాలయంలో మంత్రి శ్రీధర్ బాబును కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సర్వే నంబర్ 151లో నివసిస్తున్న అర్హులైన పేదలకు 60 గజాల ఇళ్ల స్థలాల పట్టాలు మంజూరు చేసి, వారి సమస్యకు శాశ్వత పరిష్కారం కల్పించాలని కోరారు. బాధితుల సమస్యను శ్రద్ధగా విన్న మంత్రి శ్రీధర్ బాబు వెంటనే రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డికి ఫోన్ చేసి పూర్తి వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం సమస్యను త్వరితగతిన పరిష్కరించేలా అవసరమైన చర్యలు చేపట్టాలని జిల్లా అధికారులను మంత్రి ఆదేశించారు. అలాగే ఈ అంశాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి, అర్హులైన పేదలకు న్యాయం జరిగేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని హామీ ఇచ్చారు. ఈ సమస్య పరిష్కారంలో జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్ కూడా ప్రత్యేక చొరవ చూపుతున్నారని గ్రామ నాయకులు తెలిపారు. త్వరలోనే అర్హులైన పేదలకు ఇళ్ల స్థలాల పట్టాలు అందజేసి, సొంత ఇంటి కలను సాకారం చేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతుందని మంత్రి శ్రీధర్ బాబు భరోసా ఇవ్వడంతో బాధిత కుటుంబాలు ఆనందం వ్యక్తం చేశాయి. తమ సమస్యపై వెంటనే స్పందించిన మంత్రి శ్రీధర్ బాబు, ఎమ్మెల్యే నవీన్ యాదవ్, జిల్లా అధికారులకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

# జూలై 10 రాష్ట్రవ్యాప్త విద్యాసంస్థల బంద్‌ను విజయవంతం చేయాలి: ఎస్ఎఫ్ఐ పిలుపు

**విద్యాసంస్థల బంద్ పోస్టర్‌ను ఆవిష్కరించిన ఎస్ఎఫ్ఐ మొయినాబాద్ మండల నాయకులు**

**విద్యారంగ సమస్యల పరిష్కారమే లక్ష్యం.. ప్రభుత్వాన్ని డిమాండ్లపై స్పందించాలన్న ఎస్ఎఫ్ఐ**

**మొయినాబాద్ :జూలై 7 (ప్రజా జ్యోతి)** విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు ఈ నెల 10న నిర్వహించనున్న రాష్ట్రవ్యాప్త విద్యాసంస్థల బంద్‌ను విజయవంతం చేయాలని ఎస్ఎఫ్ఐ మొయినాబాద్ మండల కమిటీ పిలుపునిచ్చింది. ఈ సందర్భంగా మండల నాయకులు బంద్ పోస్టర్‌ను ఆవిష్కరించి విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పెద్దఎత్తున బంద్‌కు మద్దతు తెలపాలని కోరారు. ఎస్ఎఫ్ఐ మొయినాబాద్ మండల అధ్యక్షుడు రేశ్వంత్, మండల కార్యదర్శి గోటూరి చరణ్ గౌడ్ మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యారంగ సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. ప్రభుత్వ విద్యను బలోపేతం చేయడంతో పాటు విద్యార్థుల హక్కులను పరిరక్షించాలని, విద్యను వ్యాపారంగా మార్చే




విధానాలను అరికట్టాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ పాఠశాలల విలీన ప్రతిపాదనను ఉపసంహరించుకోవాలని, విద్యార్థులకు యూనిఫారాలు, పాఠ్యపుస్తకాలు సకాలంలో అందించాలని కోరారు. అలాగే ఖాళీగా ఉన్న ఉపాధ్యాయులు, ఎంఈఓ, డీఈఓ, లెక్చరర్ల పోస్టులను వెంటనే భర్తీ చేయాలని, ఫీజు నియంత్రణ చట్టాన్ని అమలు చేయాలని, విద్యాహక్కు చట్టం ప్రకారం పేద విద్యార్థులకు 25 శాతం ఉచిత ప్రవేశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయడంతో పాటు ఇంటర్మీడియట్ కళాశాలల్లో మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రారంభించాలని కోరారు. ప్రతి పాఠశాలలో మౌలిక వసతులు, కంప్యూటర్ ల్యాబ్‌లు, ఉచిత రవాణా సౌకర్యం కల్పించాలని, విద్యార్థుల ప్రయోజనాలకు విరుద్ధమైన విధానాలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఎస్ఎఫ్ఐ మొయినాబాద్ మండల నాయకులు వినోద్, ప్రణవ్, నితీశ్, ప్రవీణ్, నవీన్, బబ్లూ తదితరులు పాల్గొన్నారు.

# మాదిగల ఆత్మగౌరవ పోరాటానికి ప్రతీక మందకృష్ణ -- ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు ఉద్దాల జైపాల్

**ఘనంగా మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలు**

**అంబేద్కర్ విగ్రహం వద్ద కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలుపుకున్న నాయకులు**

**మోమిన్‌పేట్ జులై 7 (ప్రజా జ్యోతి )** మాదిగల సామాజిక న్యాయం కోసం మూడు దశాబ్దాలకు పైగా నిరంతర పోరాటం చేసి ఎస్సీ వర్గీకరణ సాధనలో చారిత్రక పాత్ర పోషించిన ఘనత మందకృష్ణ మాదిగకే దక్కుతుందని సర్పంచుల ఐక్యవేదిక రాష్ట్ర మాజీ అధ్యక్షుడు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కొనింటి సురేష్ అన్నారు.

మంగళవారం మందకృష్ణ మాదిగ జన్మదినాన్ని పురస్కరించుకుని మోమిన్‌పేట్ మండల కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం వద్ద ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి నాయకులు,



కార్యకర్తలకు పంపిణీ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా కొనింటి సురేష్ మాట్లాడుతూ, 1994లో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎమ్మార్పీఎస్)ను స్థాపించిన మందకృష్ణ మాదిగ, ఎస్సీ వర్గీకరణ సాధనే లక్ష్యంగా ఎన్నో ఆందోళనలు, మహాసభలు నిర్వహిస్తూ మూడు దశాబ్దాల పాటు అహర్నిశలు శ్రమించారని గుర్తు చేశారు. సుదీర్ఘ పోరాటంలో ఎప్పుడూ శాంతిభద్రతలకు భంగం కలగకుండా అహింసా మార్గాన్నే ఎంచుకుని ప్రభుత్వాలతో పోరాడిన అరుదైన ఉద్యమ నాయకుడిగా మందకృష్ణ నిలిచారని కొనియాడారు.

ఆయన చేసిన సామాజిక సేవలు, ఉద్యమ స్ఫూర్తికి గుర్తింపుగా దేశ అత్యున్నత పౌర పురస్కారాల్లో ఒకటైన పద్మశ్రీ అవార్డు లభించడం ప్రతి మాదిగకు గర్వకారణమని అన్నారు. ఎస్సీ వర్గీకరణ ద్వారా లభించిన అవకాశాలను మాదిగ యువత సద్వినియోగం చేసుకుని విద్య, ఉద్యోగాలు, సామాజిక రంగాల్లో ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు.

మందకృష్ణ మాదిగ జన్మదినం సందర్భంగా ఆయనకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తూ, సామాజిక న్యాయం కోసం ఆయన చూపిన మార్గం భావితరాలకు ఆదర్శంగా నిలుస్తుందని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు జైపాల్, నర్సింలు, భీమయ్య, మహిపాల్, రాజు, చంద్రకాంత్, శామ్యూల్, దాస్, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం ఇచ్చిన గన్‌మెన్‌లను మరోసారి వెనక్కి పంపిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

**ప్రజల ప్రేమ అభిమానాలు విశ్వాసమే నిజమైన భద్రత**

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి,(ఉప్పల్),** జులై 7, అఖండ దీపం: ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ప్రభుత్వం కేటాయించిన గన్‌మెన్‌లను మరోసారి తిరిగి పంపించారు. ప్రజాప్రతినిధిగా తనకు ప్రజల ప్రేమాభిమానాలు, విశ్వాసమే నిజమైన భద్రత అని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు. ప్రజల మధ్యే ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయడం తన బాధ్యత అని, అదనపు భద్రత అవసరం లేదనే తన అభిప్రాయాన్ని మరోసారి వ్యక్తం చేశారు. ప్రజలతో నిత్యం మమేకమై, అందుబాటులో ఉంటూ సేవ చేయడమే తన లక్ష్యమని ఎమ్మెల్యే తెలిపారు. ఈ నిర్ణయం ద్వారా ప్రజలతో తన అనుబంధాన్ని, నిరాడంబర మైన ప్రజాసేవ పట్ల తన నిబద్ధత ను మరోసారి చాటుకున్నారని పార్టీ నాయకులు, కార్యకర్తలు పేర్కొన్నారు.



# వన మహోత్సవంతో పచ్చదనానికి శ్రీకారం.

**నారాయణ పాఠశాలల జీఎం వేణుగోపాల్ రెడ్డి.**

**అబ్దుల్లాపూర్ మెట్టు జూలై 07(ప్రజాజ్యోతి)** వనస్థలిపురం బ్రాంచ్ నారాయణ పాఠశాలలో మంగళవారం వన మహోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. నారాయణ పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీమతి భవాని ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన నారాయణ పాఠశాలల జీఎం వేణుగోపాల్ రెడ్డి పాఠశాల సిబ్బంది, విద్యార్థులతో కలిసి పాఠశాల ఆవరణలో ఖాళీ ప్రదేశాల్లో ఉత్సాహంగా మొక్కలు నాటి వాటికి నీరు పోశారు. ఈ సందర్భంగా జిఎం వేణుగోపాల్ రెడ్డి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ వన మహోత్సవం అనేది కేవలం మొక్కలు నాటే కార్యక్రమం మాత్రమే కాదు అని, భవిష్యత్ తరాలకు పచ్చని ప్రకృతిని అందించే మహత్తర ఉద్యమం అన్నారు. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, పెరుగుతున్న కాలుష్యాన్ని తగ్గించి భావితరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించాలంటే ప్రతి ఒక్కరు మొక్కలు నాటి వాటి సంరక్షణ బాధ్యతను తీసుకోవాలన్నారు. పర్యావరణం పై విద్యార్థులకు అవగాహన పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలను తరచుగా నిర్వహించడం గర్వంగా ఉందన్నారు. వృక్షాలు మనకు ప్రాణవాయువును అందించడమే కాకుండా భూగర్భ జలాలను పెంపొందించడం, జీవవైవిధ్యాన్ని కాపాడడం, భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని, ఒక మొక్కను నాటడం అంటే ఒక ప్రాణాన్ని కాపాడమేనని ఆయన వివరించారు.అనంతరం నారాయణ పాఠశాల ప్రిన్సిపాల్ భవాని మాట్లాడుతూ విద్యార్థులు తమ పుట్టినరోజు సందర్భంగా ఒక మొక్కను నాటి అది వృక్షంగా ఎదిగే వరకు సంరక్షించే బాధ్యతను తీసుకుంటే పర్యావరణ పరిరక్షణకు మన వంతు కృషి చేసిన వాళ్ళం అవుతామన్నారు, నేటి కాలంలో పెరుగుతున్న కాలుష్యం వాతావరణ మార్పులు అడవుల నరికివేత వంటి సమస్యలను తగ్గించడానికి ప్రతి ఒక్కరూ కనీసం ఒక మొక్క నాటాలని, మొక్క నాటుదాం భూమిని కాపాడుదాం అనే సంకల్పంతో ముందుకు సాగాలన్నారు.ప్రతి ఇంట్లో ఒక మొక్క ప్రతి మనసులో ప్రకృతి పట్ల ప్రేమ ఉండేలా కృషి చేద్దామని పిలుపునిచ్చారు. విద్యార్థులు పచ్చదనం ప్రాముఖ్యత తెలిపే ప్లకార్డులను ఎంతో నైపుణ్యంతో ప్రదర్శించి పర్యావరణం పట్ల ప్రజల బాధ్యతను గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో నారాయణ పాఠశాల ఏజీఎం హేమాంబర్,ఆర్ ఐ రవి ప్రసాద్,విద్యాసంస్థల ఆర్ అండ్ డి మహేశ్వరి, పాఠశాల సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.




# ప్రమాదాలకు నిలయంగా మారిన డివైడర్ గ్యాప్

**మూసివేయాలని స్థానికుల డిమాండ్**

**చేవెళ్ల జూలై 07(ప్రజా జ్యోతి):** చేవెళ్ల--షాద్‌నగర్ ప్రధాన రహదారిపై కందవాడ గ్రామానికి వెళ్లే మార్గం ఎదురుగా, విద్యావికాస్ కళాశాల సమీపంలో డివైడర్ తొలగించిన భాగం ప్రమాదాలకు కారణమవుతోంది. కొద్దిదూరంలోనే యూ-టర్న్ సౌకర్యం ఉన్నప్పటికీ, కొందరు వాహనదారులు దానిని వినియోగించకుండా నేరుగా డివైడర్ గ్యాప్ వద్ద నుంచి రాకపోకలు సాగిస్తుండటంతో తరచూ ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. గతంలో ఇదే ప్రాంతంలో జరిగిన రోడ్డు ప్రమాదాల్లో పలువురు ప్రాణాలు కోల్పోగా, మరికొందరు తీవ్రంగా గాయపడ్డారు. అయినప్పటికీ పరిస్థితిలో మార్పు రాకపోవడంతో స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రజల ప్రాణ భద్రత దృష్ట్యా డివైడర్ తొలగించిన భాగాన్ని వెంటనే మూసివేసి, వాహనదారులు యూ-టర్న్‌ను మాత్రమే వినియోగించేలా చర్యలు తీసుకోవాలని స్థానికులు, వాహనదారులు సంబంధిత అధికారులను కోరుతున్నారు.



# వ్యక్తి అదృశ్యం

**అదృశ్యమైన ఠాకూర్ రాకేష్ సింగ్**

బోయినపల్లి, జూలై 7 (ప్రజా జ్యోతి): బోయినపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ఓ వ్యక్తి అదృశ్యమైన ఘటన చోటుచేసుకుంది. ఎస్ఐ రామకృష్ణ తెలిపిన వివరాల ప్రకారం.. ఓల్డ్ బోయినపల్లి బృందావన్ కాలనీలో నివాసం ఉంటున్న ఠాకూర్ రాకేష్ సింగ్ (47) ప్రైవేట్ ఉద్యోగం చేస్తూ భార్య సంగీత సింగ్‌తో కలిసి జీవనం సాగిస్తున్నారు. వీరికి ముగ్గురు పిల్లలు ఉన్నారు. కొంతకాలంగా రాకేష్ సింగ్ మానసిక ఆందోళనతో బాధపడుతుండగా, ఆయనకు బోయినపల్లిలోని ఎన్ ఐ ఈ పి ఐ డీ సంస్థలో చికిత్స కొనసాగుతోంది. గత వారం తన స్నేహితుడి ఇంటికి వెళ్లి వస్తానని భార్యకు చెప్పి ఇంటి నుంచి వెళ్లిన రాకేష్ సింగ్ తిరిగి ఇంటికి చేరుకోలేదు.కుటుంబ సభ్యులు, బంధువులు, పరిచయస్తుల వద్ద గాలించినప్పటికీ ఆయన ఆచూకీ లభించకపోవడంతో భార్య సంగీత సింగ్ మంగళవారం బోయినపల్లి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు మేరకు పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.



# ప్రభుత్వ బడుల్లో కనీస సౌకర్యాలు లేని దుస్థితి

సిపిఎం పార్టీ జిల్లా నాయకులు అంజయ్య

సమస్యలు కోకొల్లలు.. పట్టించుకునే వారేరి.?

విద్యార్థులను వెక్కిరిస్తున్న కనీస సౌకర్యాలు

పర్యవేక్షణ లోపం శిథిలమవుతున్న వసతులు

ఎంపీడీవో సందర్శించి సమస్యలు పరిష్కరించాలి

సమస్యలపై విద్యాశాఖ మంత్రి కళ్ళు తెరవాలి

వసతులు కల్పించుకుంటే ఆందోళనకు దిగుతాం



**యాచారం, జూలై 07 (ప్రజాజ్యోతి):** ప్రభుత్వ బడుల్లో మెరుగైన వసతులు కల్పిస్తామని చెబుతున్న మౌలిక వసతులు కరువు అవుతున్నాయి. ఎట్టకేలకు నిధుల సమీకరణతో పాఠశాలల్లో వసతులు కల్పించిన వసతుల పర్యవేక్షణ అంతంత మాత్రమే ఉండడంతో సౌకర్యాలు క్రమంగా శిథిలమైపోతున్నాయని సిపిఎం పార్టీ జిల్లా నాయకులు అంజయ్య అన్నారు. కురుమిద్దలోని ప్రభుత్వ బడులైన హై స్కూల్, ప్రైమరీ స్కూళ్లలోని వసతులను సిపిఎం ఆధ్వర్యంలో పరిశీలించారు. ఈ సందర్భంగా అంజయ్య మాట్లాడారు. పాఠశాలల్లో కనీస సౌకర్యాలు లేని దుస్థితి నెలకొందన్నారు. విద్యా రంగానికి పెద్దపీట వేస్తున్నామని చెబుతున్న ప్రభుత్వం ప్రభుత్వ బడుల పట్ల సవతి ప్రేమను ప్రదర్శిస్తుందన్నారు. సమస్యలు కోకొల్లలుగా ఉన్నాయని అయినా వాటిని పట్టించుకునే వారే కరువయ్యారని చెప్పారు. కనీస సౌకర్యాలు విద్యార్థులను వెక్కిరిస్తున్నాయని చెప్పారు. మరుగుదొడ్లు, మూత్రశాలల తలుపులు శిథిలావస్థకు చేరుకున్నాయని లోపల మురికి కూపాలను తలపిస్తున్నాయని చెప్పారు. నాణ్యత ప్రమాణాలు లోపించి ప్రహరీ గోడ కూలిపోయిందని వెంటనే ప్రహరీని పునర్నిర్మించాలన్నారు. మరోవైపు విద్యార్థులు తరగతి గదులు సరిపోక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని చెప్పారు. పైకి మాటలు చెప్పడమే తప్ప ఆచరణ మాత్రం శూన్యం అన్నారు. ఎంపీడీవో పాఠశాలను సందర్శించి సమస్యలు పరిష్కరించాలన్నారు. చాలీచాలని అరకొర వసతులపై విద్యాశాఖ మంత్రి కళ్ళు తెరచి దృష్టి సారించాలన్నారు. లేని క్రమంలో ఆందోళనకు దిగుతామన్నారు. కార్యక్రమంలో నాయకులు మడ్డి సురేష్ తదితరులు ఉన్నారు.

# చిన్నప్పటి నుంచే ట్రాఫిక్ నియమాలు నేర్చుకోవాలి: సావిత్రి

లయోలా అకాడమీలో ఆల్వాల్ ట్రాఫిక్ పోలీసుల రోడ్ సేఫ్టీ అవగాహన కార్యక్రమం

500 మందికి పైగా విద్యార్థులు, అధ్యాపకుల పాల్గొనిక





**బోయిన్ పల్లి, జూలై07.(ప్రజా జ్యోతి):** విద్యార్థులు చిన్నప్పటి నుంచే ట్రాఫిక్ నియమాలను తెలుసుకుని వాటిని ఆచరించాలని మల్కాజిగిరి సిటీ సెక్యూరిటీ కౌన్సిల్ (ఎం.కె.ఎస్.సి) అసోసియేట్ డైరెక్టర్ సావిత్రి అన్నారు. మల్కాజిగిరి పోలీస్ కమిషనర్ సుమతి, ఐపీఎస్ ఆదేశాల మేరకు, డీసీపీ ట్రాఫిక్--× రాహుల్ రెడ్డి, ఐపీఎస్ మార్గదర్శకత్వంలో, మల్కాజిగిరి సిటీ సెక్యూరిటీ కౌన్సిల్ సహకారంతో ఆల్వాల్ ట్రాఫిక్ పోలీసులు మంగళవారం ఓల్డ్ ఆల్వాల్‌లోని లయోలా అకాడమీలో ట్రాఫిక్ ఒ రోడ్ సేఫ్టీ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సావిత్రి మాట్లాడుతూ, చిన్న వయస్సులోనే బాధ్యతాయుతమైన రహదారి ప్రవర్తన అలవడితే సురక్షిత సమాజ నిర్మాణానికి దోహదపడుతుందని తెలిపారు. విద్యార్థులు తమ కుటుంబ సభ్యులు, స్నేహితులకు రహదారి భద్రతపై అవగాహన కల్పిస్తూ రోడ్ సేఫ్టీ రాయబారులుగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు. అనంతరం నిర్వహించిన అవగాహన సదస్సులో ట్రాఫిక్ అధికారులు విద్యార్థులకు ట్రాఫిక్ నియమాల ప్రాముఖ్యత, ఐఎస్ఐ ప్రమాణాలు కలిగిన హెల్మెట్ వినియోగం, సీటు బెల్ట్ తప్పనిసరి, ట్రాఫిక్ సిగ్నల్స్ పాటించడం, లేన్ క్రమశిక్షణ, అతివేగం, వాహనం నడుపుతూ మొబైల్ ఫోన్ వినియోగం, రాంగ్ సైడ్ డ్రైవింగ్, ట్రిపుల్ రైడింగ్ వంటి ప్రమాదకర చర్యల వల్ల కలిగే నష్టాలను వివరించారు. ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతమైన రహదారి వినియోగదారులుగా మారాలని సూచించారు. కార్యక్రమంలో మల్కాజిగిరి సిటీ సెక్యూరిటీ కౌన్సిల్ ట్రాఫిక్ ఒ రోడ్ సేఫ్టీ ఫోరం లీడ్ మురళీకృష్ణ ఎ., త్రిముల్గెర్రీ ట్రాఫిక్ ఏసీపీ జి. శంకర్ రాజు, ఆల్వాల్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ జి. పవన్ కుమార్ రెడ్డి, రిజర్వ్ ఇన్‌స్పెక్టర్ హరిలాల్, లయోలా అకాడమీ ప్రిన్సిపాల్ ఫాదర్ ఎన్.బి. బాబు, ఎస్.జె., వైస్ ప్రిన్సిపాల్ ఫాదర్ ఎ.ఎం. జోసెఫ్ కుమార్, ఎస్.జె. పాల్గొన్నారు. ఈ అవగాహన కార్యక్రమంలో 500 మందికి పైగా విద్యార్థులు, అధ్యాపకులు ఉత్సాహంగా పాల్గొన్నారు. చివరగా ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించి రహదారులను మరింత సురక్షితంగా మార్చేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యత నిర్వర్తించాలని అధికారులు పిలుపునిచ్చారు.

# కొత్తపేటలో ఘనంగా ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు.



**రంగారెడ్డి జూలై 7 ప్రజాజ్యోతి** మాదిగలకు ఆత్మగౌరవాన్ని, అస్తిత్వాన్ని, గుర్తింపును తీసుకొచ్చిన జెండా ఎమ్మార్పీఎస్ అని కొమ్ము రాజశేఖర్ మాదిగ అన్నారు.

కొత్తపేటలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు కొమ్ము రాజశేఖర్ మాదిగ ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ 32 ఆవిర్భావ దినోత్సవ వేడుకలు , మాదిగల ఆరాధ్య దైవం పద్మశ్రీ మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాలకుల వైఫల్యాలను, ప్రతిపక్షాలు విస్మరించిన అంశాలను, పార్టీలు పట్టించుకోని సమస్యలను ప్రధాన అస్త్రంగా చేసుకొని ప్రజల పక్షాన నిలబడి తమ పోరాటాల ద్వారా సమాజానికి అనేక సంక్షేమ పథకాలు అందించిన జెండా అని కొనియాడారు. ఎస్సీ వర్గీకరణ ఉద్యమానికి తన జీవితాన్నే అంకితం చేసిన ఉద్యమ నాయకుడు, మాదిగ సమాజ ఆత్మగౌరవానికి చిరునామా, సామాజిక న్యాయం కోసం నిరంతరం పోరాడుతున్న మందకృష్ణ మాదిగ కి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు మీసాల నాగరాజు ,విహెచ్పిఎస్ నాయకులు వేణు, రమేష్, శ్రీను, వెంకట్ ,ప్రవీణ, వీరబాబు, రాంపాక జంపన్న, సురార్ హుస్సేన్, కలకోట సాయి మహేందర్, మహేష్, గణేష్, వంశీ, జేమ్స్ ,నాగరాజ్, ఎమ్మార్పీఎస్ నాయకులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులకు గ్రామ సర్పంచ్ మందుగుల విజయ శ్రీశైలం గౌడ్ శంకుస్థాపన.



**అబ్దుల్లాపూర్మెట్ జూలై 07 (ప్రజాజ్యోతి)** అబ్దుల్లాపూర్ మెట్టు మండల కేంద్రంలోని రామోజీ ఫిలిం సిటీ కాలనీ నుండి బీసీ కాలనీ వరకు చేపట్టనున్న సిసి రోడ్డు నిర్మాణ పనులకు గ్రామ సర్పంచ్ బంధువుల విజయ శ్రీశైలం గౌడ్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ విజయ మాట్లాడుతూ గ్రామ ప్రజలకు మెరుగైన రహదారి సౌకర్యాలు కల్పించడం. కాలనీల సమగ్ర అభివృద్ధి, మరియు మౌలిక వసతుల విస్తరణే ప్రధాన లక్ష్యమని తెలిపారు. గ్రామ అభివృద్ధిలో భాగంగా ఇప్పటికే పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని,రామోజీ ఫిల్మ్ సిటీ కాలనీ నుండి బీసీ కాలనీ వరకు నిర్మించనున్న ఈ సీసీ రోడ్డు పూర్తయిన అనంతరం స్థానిక ప్రజలకు రాకపోకలు మరింత సౌకర్యవంతంగా మారడంతో పాటు, ప్రాంత అభివృద్ధికి కూడా దోహదపడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అబ్దుల్లాపూర్ మెట్టు మండల మాజీ ఎంపీపీ బుర్రరేఖ మహేందర్ గౌడ్, ఉప సర్పంచ్ అంతటి సుష్మా అశోక్ గౌడ్ మరియు పాలకవర్గ సభ్యులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, గ్రామ పెద్దలు, కాలనీవాసులు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# దామరగిద్దలో రెపరెపలాడిన ఎమ్మార్పీఎస్ జెండా

- ఘనంగా 32వ ఆవిర్భావ వేడుకలు..
- పద్మశ్రీ మందకృష్ణ మాదిగకు జన్మదిన శుభాకాంక్షలు



**చేవెళ్ల జూలై 07 (ప్రజా జ్యోతి):**ఎమ్మార్పీఎస్ 32వ ఆవిర్భావ దినోత్సవాన్ని చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని దామరగిద్ద వార్డులో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఎమ్మార్పీఎస్ వార్డు అధ్యక్షుడు చంద్రయ్య ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ తాళ్లపల్లి నర్సింలు ఎమ్మార్పీఎస్ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు, పద్మశ్రీ పురస్కార గ్రహీత మందకృష్ణ మాదిగ జన్మదినాన్ని పురస్కరించుకుని కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. మాదిగ జాతి ఆత్మగౌరవ సాధన, ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణతో పాటు సమాజంలోని పేద, అణగారిన వర్గాల హక్కుల కోసం నిరంతరం పోరాడి ఫలితాలు సాధించిన ఏకైక సామాజిక ఉద్యమం ఎమ్మార్పీఎస్‌దేనని అన్నారు. మూడు దశాబ్దాలకు పైగా ఉద్యమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లి సామాజిక న్యాయం కోసం అలుపెరగని పోరాటం సాగించిన పద్మశ్రీ మందకృష్ణ మాదిగ సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. ఉద్యమ ఆశయాల సాధనకు ప్రతి కార్యకర్త అంకితభావంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# మందకృష్ణ మాదిగ సేవలు స్ఫూర్తిదాయకం

ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు జెనిగ శ్రీశైలం

కొత్తూరులో ఘనంగా మంద కృష్ణ మాదిగ 61వ జన్మదినం,ఎమ్మార్పీఎస్ 32వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**కొత్తూర్ జులై 07 (ప్రజా జ్యోతి)** మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎంఆర్పీఎస్) 32వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా,సంస్థ వ్యవస్థాపకులు పద్మశ్రీ శ్రీ మంద కృష్ణ మాదిగ 61వ జన్మదిన వేడుకలను కొత్తూరు మున్సిపాలిటీలో ఘనంగా నిర్వహించారు. కొత్తూరు ఎంఆర్పీఎస్ మండల అధ్యక్షులు జెనిగ శ్రీశైలం ఆధ్వర్యంలో కొత్తూరు అంగన్వాడి భవనం వద్ద అభిమానుల సమక్షంలో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు మాట్లాడుతూ..మాదిగ రిజర్వేషన్ పోరాట సమితిని స్థాపించి 32 సంవత్సరాలుగా సామాజిక న్యాయం,మాదిగల హక్కుల పరిరక్షణ,రిజర్వేషన్ సాధన కోసం పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ నిరంతరం పోరాటం చేస్తున్నారని ఆయన కొనియాడారు. ఆయన సేవలు మాదిగ సమాజానికి స్ఫూర్తిదాయకమని పేర్కొంటూ, ఆయురారోగ్యాలతో మరెన్నో సంవత్సరాలు ప్రజాసేవ కొనసాగించాలని ఆకాంక్షిస్తూ వారు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షుడు జనార్దన్,నాయకులు కర్రోల్ల లక్ష్మయ్య,తుప్పర రమేష్,తుప్పర గణేష్,కాసిగానీ యాదయ్య,తుప్పర శంకర్,జెనిగ శివ,గాలిగాని ఆంజనేయులు,అనిల్, శ్రీశైలం,సురేందర్,రాజు, వెంకటేష్,శ్రీకాంత్,ప్రమోద్, తదితరులు పాల్గొన్నారు.

# స్టాళ్ల నిర్వహణకు టెండర్ల ఆహ్వానం

డిపో మేనేజర్ సుజాత

టెండర్ దరఖాస్తులకు ఈ నెల 16 వరకు గడువు

ఈనెల 17 వరకు దరఖాస్తుల సమర్పణ

ఆసక్తిగల వారంతా అవకాశం వినియోగించుకోవాలి



**యాచారం, జూలై 07 (ప్రజాజ్యోతి):** యాచారం బస్ స్టాండ్ లో వాణిజ్య స్టాళ్ల నిర్వాహణ కోసం సీల్డ్ టెండర్లు ఆహ్వానిస్తున్నట్లు మంగళవారం డిపో మేనేజర్ సుజాత తెలిపారు. ఆసక్తి కలిగిన వారు ఈ నెల 2 నుంచి 16 వరకు హైదరాబాద్ రీజియన్ కార్యాలయం, కాచిగూడ లోని ప్రాంతీయ మేనేజర్ కార్యాలయంలో రూ. 885 చెల్లించి టెండర్ దరఖాస్తు ఫారాలను పొందవచ్చని సూచించారు. టెండర్ దరఖాస్తులను పూర్తిగా నింపి అవసరమైన పత్రాలతో ఈఎండీతో కలిసి ఈనెల 17న మధ్యాహ్నం 2 గంటలలోపు హైదరాబాద్ డివిజన్ కార్యాలయం, కాచిగూడ సివిస్సి రెండవ అంతస్తులో సమర్పించాలని చెప్పారు.. అదే రోజు మధ్యాహ్నం 3 గంటలకు టెండర్ కమిటీ సమక్షంలో టెండర్లు తెరవనున్నట్లు చెప్పారు. స్థానిక వ్యాపారవేత్తలు, స్వయం ఉపాధి పొందే యువత, మహిళా పారిశ్రామికవేత్తలు, ఆసక్తి గల వారంతా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# హయత్ నగర్ పోలీసుల చాకచక్యంతో పగటి చోరీల నిందితుడు అరెస్ట్.

సుమారు 391 గ్రాముల బంగారు ఆభరణాలు స్వాధీనం.



**అబ్దుల్లాపూర్ మెట్టు జూలై 07(ప్రజాజ్యోతి)** ఎల్బీనగర్ జోన్ పరిధిలోని హయత్ నగర్ పోలీస్ స్టేషన్ లో నమోదైన పలు పగటి చోరీ కేసులను హయత్ నగర్ పోలీసులు ఛేదించారు. మల్కాజ్గిరి పోలీస్ కమిషనర్ బి. సుమతి ఆదేశాల మేరకు విశ్వసనీయ సమాచారం మేరకు హయత్ నగర్ పోలీసులు మంగళవారం మునగనూరులో నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. ఇందుకు సంబంధించిన పూర్తి వివరాలను వనస్థలిపురం ఏసిపి కాశిరెడ్డి, హయత్ నగర్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ చింతా శంకరయ్య, డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ సంతోష్ కుమార్ లతో కలసి విలేకరుల సమావేశంలో వెల్లడించారు. నగరంలోని చింతల్ వాజ్పేయి నగర్ కు చెందిన శ్రీరాం నరసింహ చారి,అలియాస్ రాజేష్(39) వృత్తిరీత్యా కార్పెంటర్ గా పనిచేస్తూనే డ్రైవర్ గా జీవనం కొనసాగిస్తున్నాడు. విశ్వసనీయ సమాచారం మేరకు హయత్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మునగనూరులో సదరు నిందితుడిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అతడి వద్ద సుమారు 391 గ్రాముల పుస్తెలతాడు, లాంగ్ చైన్లు, నాలుగు గాజులు, ఐదు ఉంగరాలు, చెవి టాప్స్, హ్యాంగింగ్స్, మ్యాటినీలు, బ్రాస్లెట్స్, నెక్లెస్, చెవి పోగులు వంటి బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు. హయత్ నగర్ పోలీస్ స్టేషన్లో నమోదైన 1110/2026,1107/2026, 630/2026,639/2026 కేసులకు సంబంధించి ఈ అరెస్ట్ జరిగినట్లు పోలీసులు తెలిపారు. కోర్టు హాజరుపరచగా, స్వాధీనం చేసుకున్న బంగారు ఆభరణాలను సంబంధిత బాధితులకు అప్పగించే ప్రక్రియను చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై నరసింహ, క్రైమ్ సిబ్బంది పాల్గొన్నారు.

# పార్కు భూమిపై బిల్డింగ్ పర్మిట్ రద్దు చేయాలని వినతి



**అల్వాల్, జూలై 6 ప్రజా జ్యోతి** అల్వాల్ జీహెచ్ఎంసీ పరిధిలోని భీంరావు కాలనీలో పార్కుగా కేటాయించిన స్థలానికి భవన నిర్మాణ అనుమతులు మంజూరు చేయడాన్ని వ్యతిరేకిస్తూ కాలనీవాసులు ఆందోళన వ్యక్తం చేశారు. నిర్మాణ అనుమతిని వెంటనే రద్దు చేసి పార్కు భూమిని పరిరక్షించాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ మల్కాజిగిరి ఇన్‌చార్జి తోట లక్ష్మీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో భీంరావు కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో అల్వాల్ డిప్యూటీ కమిషనర్ భోగేశ్వర్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు రిటైర్డ్ సి.జి. గణేష్ మాట్లాడుతూ, ఎస్.ఎస్. ప్రసాద్‌రావుకు జారీ చేసిన భవన నిర్మాణ అనుమతి ఆమోదిత లేఅవుట్‌లో పార్కుగా నమోదైన స్థలానికేనని ఆరోపించారు. గతంలో ఆ ప్రాంతంలో మోటబావి ఉండేదని, అనంతరం జీహెచ్ఎంసీ ఆధ్వర్యంలో చిన్నారుల పార్కు అభివృద్ధి చేసి పార్కు బోర్డు కూడా ఏర్పాటు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. అయితే ప్రస్తుతం అదే స్థలంలో నిర్మాణాలకు అనుమతులు ఇవ్వడం ప్రజా ప్రయోజనాలకు విరుద్ధమని కాలనీవాసులు పేర్కొన్నారు. ఈ అంశంపై గతంలో పలుమార్లు అధికారులకు, ప్రజాప్రతినిధులకు ఫిర్యాదులు చేసినప్పటికీ తగిన చర్యలు తీసుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. వివాదాస్పద బిల్డింగ్ పర్మిట్‌ను వెంటనే రద్దు చేసి, పార్కు స్థలాన్ని ఆక్రమణల నుంచి రక్షించి ప్రజలకు అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలని కాలనీవాసులు అధికారులను కోరారు. ఈ విషయాన్ని సానుకూలంగా పరిశీలించి న్యాయం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు.

# విద్యుత్ శాఖ అధికారులతో సమన్వయం చేసి క్రేన్ సహాయంతో స్తంభం తొలగింపు

.ప్రమాదాన్ని నివారించిన ముద్దం నరసింహ యాదవ్




**బోయినపల్లి, జూలై 7 (ప్రజా జ్యోతి):**హస్మత్‌పేట్ డివిజన్‌లోని దుబాయ్ గేట్ సమీపంలో ఇటీవల వీచిన ఈదురుగాలుల కారణంగా ఓ విద్యుత్ స్తంభం పక్కనే ఉన్న భవనంపైకి ఒరిగి ప్రమాదకర పరిస్థితి నెలకొంది. దీంతో స్థానికులు ఆందోళన వ్యక్తం చేశారు. విషయం తెలుసుకున్న వెంటనే ఓల్డ్ బోయిన్‌పల్లి మాజీ కార్పొరేటర్ శ్రీ ముద్దం నరసింహ యాదవ్ స్పందించి విద్యుత్ శాఖ అధికారులతో సమన్వయం చేశారు. అనంతరం క్రేన్ సహాయంతో ఒరిగిన విద్యుత్ స్తంభాన్ని సురక్షితంగా తొలగించి, ఎలాంటి ప్రమాదం జరగకుండా చర్యలు తీసుకున్నారు. ఈ సందర్భంగా స్థానికులు వెంటనే స్పందించి సమస్యను పరిష్కరించిన ముద్దం నరసింహ యాదవ్‌తో పాటు విద్యుత్ శాఖ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

# యెన్కెపల్లిలో ఘనంగా మహేంద్ర సింగ్ ధోని జన్మదిన వేడుకలు

ధోని వీరాభిమాని ప్రతాప్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి అభిమానుల సందడి



**మొయినాబాద్ :జూలై 7:( ప్రజా జ్యోతి)** రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని యెన్కెపల్లి గ్రామంలో భారత మాజీ క్రికెట్ జట్టు కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోని జన్మదిన వేడుకలను ఆయన అభిమానులు ఘనంగా నిర్వహించారు. ధోని వీరాభిమాని ప్రతాప్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో అభిమానులు కేక్ కట్ చేసి ధోనికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రతాప్ మాట్లాడుతూ, మహేంద్ర సింగ్ ధోని భారత క్రికెట్‌కు ఎన్నో చిరస్మరణీయ విజయాలు అందించిన గొప్ప కెప్టెన్ అని కొనియాడారు. తన ప్రశాంత స్వభావం, నాయకత్వ లక్షణాలు, ఆట పట్ల అంకితభావం యువతకు ఆదర్శమని పేర్కొన్నారు. ధోని మరిన్ని సంవత్సరాలు ఆరోగ్యంగా, ఆనందంగా జీవించాలని ఆకాంక్షిస్తూ అభిమానులు హర్షం వ్యక్తం చేశారు. ఈ వేడుకల్లో మొయినాబాద్ ప్రజా జ్యోతి రిపోర్టర్ ప్రదీప్ ముదిరాజ్, సాయి, శ్రీను, ప్రశాంత్, లడ్డు సాయి, శ్రీను ,నాని,రాజు విరాట్ కోహ్లీ అభిమాని,ధనంజయ్,శ్రీకాంత్ ,సల్మాన్‌తో పాటు కాలనీకి చెందిన యువకులు, ధోని అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం కేక్ పంపిణీ చేసి ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. యెన్కెపల్లిలో ధోని అభిమానులు ఉత్సాహంగా నిర్వహించిన ఈ జన్మదిన వేడుకలు స్థానికంగా ఆకట్టుకున్నాయి.

# ఓటు హక్కు ప్రతి పౌరుడి బాధ్యత

– డా. మెతుకు ఆనంద్



**వికారాబాద్, జూలై 7(ప్రజా జ్యోతి):** ఓటు హక్కు ప్రతి పౌరుడికి అత్యంత ముఖ్యమైన హక్కు మాత్రమే కాకుండా బాధ్యత కూడా అని వికారాబాద్ మాజీ ఎమ్మెల్యే డా. మెతుకు ఆనంద్ పేర్కొన్నారు. మంగళవారం ఆయన తన కుటుంబ సభ్యులతో కలిసి ఎన్యుమరేషన్ ఫారాలను బిఎల్ఓల సమక్షంలో నింపి వారికి అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ తమ ఫారాలను ఆలస్యం చేయకుండా పూర్తి చేసి సంబంధిత బిఎల్ఓలకు సమర్పించాలని సూచించారు. అర్హత ఉన్న ప్రతి ఓటరు ఓటు హక్కును వినియోగించుకోవడం ఎంత ముఖ్యమో, అర్హత లేని వారి పేర్లు ఓటరు జాబితా నుండి తొలగించడం కూడా అంతే ముఖ్యమని ఆయన తెలిపారు. బిఎల్ఓలు ఇంటింటికి వచ్చినప్పుడు వారికి పూర్తి సహకారం అందించాలని, అలాగే రాజకీయ పార్టీలకు చెందిన బిఎల్ఏలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఫారాలు సమర్పించే సమయంలో అవసరమైన ధృవపత్రాలను తప్పనిసరిగా జతచేయాలని ప్రజలకు ఆయన సూచించారు

# క్రిస్టియన్లకు ఆర్థిక తోడ్పాటు పథకం దరఖాస్తులు ప్రారంభం

– మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి ఎం సుధీర్



**వికారాబాద్ ప్రతినిధి, జూలై 7( ప్రజా జ్యోతి):** జిల్లాలోని అర్హులైన క్రిస్టియన్ నిరుద్యోగులకు ఆర్థిక సహాయం అందించేందుకు ప్రభుత్వం చేపట్టిన క్రిస్టియన్ ఆర్థిక తోడ్పాటు పథకానికి దరఖాస్తులు ప్రారంభమైనట్లు జిల్లా మైనారిటీస్ వెల్ఫేర్ అధికారి ఎం. సుధీర్ తెలిపారు. 2026--27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఈ పథకం కింద చిన్న వ్యాపార యూనిట్లకు ఆర్థిక సహాయం అందించడంతో పాటు కుట్టు యంత్రాలు, ఈ-బైక్‌లు, ఈ-స్కూటీలు, మోటార్ బైక్ యూనిట్లు అందజేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు. 21 నుండి 50 సంవత్సరాల మధ్య వయస్సు కలిగి, పట్టణ ప్రాంతాల్లో వార్షిక కుటుంబ ఆదాయం రూ.2 లక్షల లోపు, గ్రామీణ ప్రాంతాల్లో రూ.1.5 లక్షల లోపు ఉన్న నిరుద్యోగులు ఈ పథకానికి అర్హులని తెలిపారు. దరఖాస్తులు నేటి నుండి జూలై 18 సాయంత్రం 5 గంటల వరకు ఆన్లైన్‌లో సమర్పించవచ్చని, ‍ ాంశీఎఎం.ఎస్త్రస్త్ర.స్త్రశీజ.ఱఅ వెబ్‌సైట్ ద్వారా అప్లై చేయాలని సూచించారు. మరిన్ని వివరాల కోసం వికారాబాద్ జిల్లా ఐడీఓసీ లోని జిల్లా మైనారిటీస్ సంక్షేమ శాఖ కార్యాలయాన్ని సంప్రదించాలని కోరారు.

# ఎస్ఐఆర్ ఫారాల సేకరణ, అప్‌లోడింగ్‌లో ప్రజలు సహకరించాలి

-- కౌన్సిలర్లు వార్ల రవీందర్, సమీనా మీర్ తాహేర్ అలీ



పరిగి, జూలై 07 (ప్రజాజ్యోతి):పరిగి మున్సిపల్ పరిధిలోని 12, 13 వార్డులకు చెందిన పీఎస్ నెంబర్లు 211, 212, 213, 214, 215 పరిధిలో ఎస్ఐఆర్ కార్యక్రమంలో భాగంగా ఎన్యూమరేషన్ ఫారాల సేకరణ మరియు డిజిటలైజేషన్ (అప్‌లోడింగ్) కార్యక్రమాన్ని మంగళవారం మున్సిపల్ కౌన్సిలర్లు వార్ల రవీందర్, సమీనా మీర్ తాహేర్ అలీ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా కౌన్సిలర్ సమీనా మీర్ తాహేర్ అలీ మాట్లాడుతూ, ఆయా వార్డుల ఓటర్లు తమ ఎస్ఐఆర్ ఫారాలను త్వరితగతిన పూర్తి చేసి బీఎల్‌వోలకు సమర్పించాలని సూచించారు. ఫారం నింపడానికి అవసరమైన ఆధార్ కార్డు, గుర్తింపు పత్రాలు, ఇతర సంబంధిత ధ్రువపత్రాలను ముందుగానే సిద్ధంగా ఉంచుకోవాలని తెలిపారు. బీఎల్‌వోలు ఇంటింటికి వచ్చినప్పుడు వారి సూచనలు తీసుకుని ఫారాలను సక్రమంగా నింపాలని, సమర్పించిన ఫారాల ప్రతిని తమ వద్ద భద్రపరుచుకోవాలని సూచించారు. ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ప్రజలందరూ సహకరించాలని కౌన్సిలర్లు కోరారు. ఈ కార్యక్రమంలో బీఎల్‌వోలు, బీఎల్ఏలు, వార్డు ప్రజలు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎమ్మార్పీఎస్ 32వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు.



**రంగారెడ్డి జూలై 7 (ప్రజా జ్యోతి)**ఎమ్మార్పీఎస్ ఎల్బీ నగర్ నియోజకవర్గం ఆధ్వర్యంలో ఎల్బి నగర్ మహనీయుల విగ్రహాలు దగ్గర ఏర్పాటు చేసిన కార్యమానికి ముఖ్య అతిథిగా బత్తిన సుధాకర్ మాదిగ పాల్గొని ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరించి పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి అందరికి ఆవిర్భావ దినోత్సవం, జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్బంగా మాట్లాడుతూ ముదున్నారా దశబ్దలు ఉద్యమానికి మద్దతుగా నిలిచినా అన్ని వర్గాల సమాజంకి ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. 1994 జులై 7 ఆవిర్భావించిన జెండా పిడిత ప్రజల పక్షాన, ప్రభుత్వలతో మంద కృష్ణ మాదిగ నాయకత్వం ఉద్యమం చేసి వృద్దులు, వికలాంగుల, వితంతుల ఆరోగ్యశ్రీ వంటి పథకాలను సాధించిన చరిత్ర ఎమ్మార్పీఎస్ కు ఉన్నది అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమం లో జిల్లా నాయకులు చిత్రం సైదులు, గద్ద పాటి యాదయ్య మాదిగ , ఏం ఎస్ పి నాయకులు హేమంత్ గుప్త నాయకులు ప్రకాష్ మాదిగ , యాదగిరి మాదిగ ,డివిజన్ నాయకులు రాజు ,గిరి , నర్సిగ్ రావు ,క్రాంతికుమార్ , యాదయ్య ,యాదయ్య ఏసు, దేవా ,చరణ్ తదితరులు పాల్గొన్నారు.

# సర్ ప్రక్రియ వేగవంతానికి పోలింగ్ బూత్‌ల వద్ద హెల్ప్‌డెస్క్‌లు.

నేటి నుండి ప్రత్యేక ఏర్పాట్లు.

ఓటర్లకు తహసీల్దార్ పి. వేణుగోపాల్ విజ్ఞప్తి



**రంగారెడ్డి జూలై 7 (ప్రజా జ్యోతి)** ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ (సర్ ) కార్యక్రమాన్ని వేగవంతం చేయడంతో పాటు ఓటర్లకు మరింత సౌకర్యవంతమైన సేవలు అందించేందుకు రేపటి నుంచి నియోజకవర్గ పరిధిలోని ప్రతి పోలింగ్ బూత్ వద్ద ప్రత్యేక హెల్ప్‌డెస్క్‌లను ఏర్పాటు చేయనున్నట్లు తహసీల్దార్ తెలిపారు.ఈ హెల్ప్‌డెస్క్‌ల ద్వారా ఓటర్లు తమ ఓటరు జాబితా వివరాలను పరిశీలించుకోవడం, అవసరమైన దరఖాస్తులను నింపడం, సంబంధిత పత్రాలను సమర్పించడం, ఓటరు జాబితాకు సంబంధించిన సందేహాలను నివృత్తి చేసుకోవడం వంటి సేవలను ఒకే చోట పొందే అవకాశం కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు.ప్రత్యేకించి వృద్ధులు, దివ్యాంగులు, మహిళలు మరియు ఇతర ఓటర్లు కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా తమకు కేటాయించిన పోలింగ్ కేంద్రం వద్దే సేవలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ప్రతి హెల్ప్‌డెస్క్ వద్ద సంబంధిత బీఎల్‌వోలు అందుబాటులో ఉండి దరఖాస్తుల స్వీకరణ, పత్రాల పరిశీలన, అవసరమైన సూచనలు అందిస్తారని వెల్లడించారు.

సర్ ప్రక్రియలో ఎలాంటి అపోహలకు తావు ఇవ్వకుండా, ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం ప్రతి దరఖాస్తును పరిశీలించి చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ స్పష్టం చేశారు. అర్హులైన ప్రతి ఓటరు తమ ఓటు హక్కును పరిరక్షించుకునేందుకు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

ఓటర్లు తమ ఆధార్ కార్డు, ఓటరు గుర్తింపు కార్డు, నివాస ధ్రువీకరణ పత్రాలు లేదా అవసరమైన ఇతర పత్రాలతో పోలింగ్ బూత్‌కు వచ్చి హెల్ప్‌డెస్క్ సేవలను వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రజలు, రాజకీయ పార్టీల ప్రతినిధులు, బీఎల్‌వోలు పరస్పర సహకారంతో సర్ ప్రక్రియను విజయవంతం చేయాలని తహసీల్దార్ వేణుగోపాల్ కోరారు.

# ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల బలోపేతంకే అందరూ సమిష్టిగా కృషి చేయాలి

– రాంపూర్ గ్రామ కంటెస్టెంట్ సర్పంచ్ ముక్తాలహహనంత నరసింహ గౌడ్.

. తలకొండపల్లి.

రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల పరిధిలోని రాంపూర్ గ్రామ ప్రభుత్వ జిల్లా పరిషత్ పాఠశాలలో చదివే విద్యార్థులను ప్రోత్సహించాలనే లక్ష్యంతో రాంపూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకుల సమిష్టితో గ్రామ కంటెస్టెడ్ సర్పంచ్ ముక్తాల అనంతా నరసింహ గౌడ్ గారు ఈరోజు విద్యార్థులకు సైకిళ్లను పంపిణీ చేయడం జరిగింది. ప్రభుత్వ పాఠశాలలో చదివే పేద విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ కార్యక్రమానికి మంగళవారం శ్రీకారం చుట్టినట్లు వారు పేర్కొన్నారు....ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివే నిరుపేద విద్యార్థులకు సురక్షితమైన అధునాతనమైన సురక్షితమైన సైకిల్లను పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు వారు పేర్కొన్నారు .ఇలాంటి కార్యక్రమాలకు అందరూ సహకరించాలని వారు కోరారు.. రాబోయే రోజుల్లో విద్యార్థులు అందరూ మంచి ఫలితాలు సాధించి గ్రామానికి, ఉపాధ్యాయులకు, కన్న తల్లిదండ్రులకు, పేరు ప్రఖ్యాతలు సంపాదించి పెట్టాలని వారు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ ఎంపీ పీఏ మధుసూదన్ రెడ్డి, మాజీ సర్పంచ్ మిద్దెల శ్యాంసుందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ శ్రీనివాస్ ఆచారి, సింగల్ విండో డైరెక్టర్ ఎండి నయూమ్, మాజీ ఉప సర్పంచ్ సాబేర్, ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పాలకృష్ణారెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాకి కృష్ణ, శ్రవణ్ కుమార్ రెడ్డి ,కాకి లక్ష్మయ్య, జంగారెడ్డి, కటికల జంగయ్య,సుధాకర్, వెంకటేష్, తిక్కల శివ ,శ్రీకాంత్ గ్రామ యువకులు నాయకులు తదితరులున్నారు.

# ఎస్ఐఆర్ ప్రక్రియపై అవగాహన కల్పించాలి మొయినాబాద్ మున్సిపాలిటీ వైస్ చైర్మన్ గరుగు రాజు

బీఎల్ఓలకు అవగాహన సమావేశం నిర్వహించిన మున్సిపాలిటీ యంత్రాంగం

ఓటర్లకు ఇబ్బందులు లేకుండా ఫారాల నమోదు చేపట్టాలని సూచన






**మొయినాబాద్, జూలై 7 (ప్రజా జ్యోతి):** మొయినాబాద్ మున్సిపాలిటీలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) ప్రక్రియపై అవగాహన కల్పించేందుకు మున్సిపాలిటీ వైస్ చైర్మన్ గరుగు రాజు ఆధ్వర్యంలో బీఎల్ఓలకు ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐఆర్ ప్రక్రియను పారదర్శకంగా, సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు.

వైస్ చైర్మన్ గరుగు రాజు మాట్లాడుతూ ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రతి ఇంటికి వెళ్లి ఎస్ఐఆర్ ఫారాల నమోదు ప్రక్రియను పూర్తి చేయాలని బీఎల్ఓలకు సూచించారు. ప్రజలకు అవసరమైన వివరాలను స్పష్టంగా తెలియజేస్తూ, అర్హులైన ప్రతి ఓటరికి సహకారం అందించాలని కోరారు. ఫారాల స్వీకరణ, నమోదు, ధ్రువీకరణ వంటి ప్రతి దశలో బాధ్యతాయుతంగా వ్యవహరించి ఎన్నికల సంఘం మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు.అదేవిధంగా ప్రజలు కూడా తమ వివరాలను సకాలంలో అందించి ఎస్ఐఆర్ ప్రక్రియను విజయవంతం చేయడంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఓటరు జాబితా ఖచ్చితత్వం కోసం బీఎల్ఓలు నిబద్ధతతో పనిచేయాలని పేర్కొన్నారు. ఈ అవగాహన కార్యక్రమంలో 1వ వార్డు కౌన్సిలర్ సదువు శ్రీలత రాంచందర్, 19వ వార్డు కౌన్సిలర్ కల్లెంల జగపతి, 20వ వార్డు కౌన్సిలర్ గునుగుర్తి శిరీష కిరణ్, గౌర యాదగిరి, బీఎల్ఓలు, మున్సిపాలిటీ సిబ్బంది, ప్రజాప్రతినిధులు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# స్టాళ్ల నిర్వహణకు టెండర్ల ఆహ్వానం

డిపో మేనేజర్ సుజాత

టెండర్ దరఖాస్తులకు ఈ నెల 16 వరకు గడువు

ఈనెల 17 వరకు దరఖాస్తుల సమర్పణ

ఆసక్తిగల వారంతా అవకాశం వినియోగించుకోవాలి




**యాచారం, జూలై 07 (ప్రజాజ్యోతి):** యాచారం బస్ స్టాండ్ లో వాణిజ్య స్టాళ్ల నిర్వాహణ కోసం సీల్డ్ టెండర్లు ఆహ్వానిస్తున్నట్లు మంగళవారం డిపో మేనేజర్ సుజాత తెలిపారు. ఆసక్తి కలిగిన వారు ఈ నెల 2 నుంచి 16 వరకు హైదరాబాద్ రీజియన్ కార్యాలయం, కాచిగూడ లోని ప్రాంతీయ మేనేజర్ కార్యాలయంలో రూ. 885 చెల్లించి టెండర్ దరఖాస్తు ఫారాలను పొందవచ్చని సూచించారు. టెండర్ దరఖాస్తులను పూర్తిగా నింపి అవసరమైన పత్రాలతో ఈఎండీతో కలిసి ఈనెల 17న మధ్యాహ్నం 2 గంటలలోపు హైదరాబాద్ డివిజన్ కార్యాలయం, కాచిగూడ సిఎస్సి రెండవ అంతస్తులో సమర్పించాలని చెప్పారు.. అదే రోజు మధ్యాహ్నం 3 గంటలకు టెండర్ కమిటీ సమక్షంలో టెండర్లు తెరవనున్నట్లు చెప్పారు. స్థానిక వ్యాపారవేత్తలు, స్వయం ఉపాధి పొందే యువత, మహిళా పారిశ్రామికవేత్తలు, ఆసక్తి గల వారంతా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# కొత్తపేటలో ఘనంగా ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు.



**రంగారెడ్డి జూలై 7 ప్రజాజ్యోతి** మాదిగలకు ఆత్మగౌరవాన్ని, అస్తిత్వాన్ని, గుర్తింపును తీసుకొచ్చిన జెండా ఎమ్మార్పీఎస్ అని కొమ్ము రాజశేఖర్ మాదిగ అన్నారు. కొత్తపేటలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు కొమ్ము రాజశేఖర్ మాదిగ ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ 32 ఆవిర్భావ దినోత్సవ వేడుకలు , మాదిగల ఆరాధ్య దైవం పద్మశ్రీ మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాలకుల వైఫల్యాలను, ప్రతిపక్షాలు విస్మరించిన అంశాలను, పార్టీలు పట్టించుకోని సమస్యలను ప్రధాన అస్త్రంగా చేసుకొని ప్రజల పక్షాన నిలబడి తమ పోరాటాల ద్వారా సమాజానికి అనేక సంక్షేమ పథకాలు అందించిన జెండా అని కొనియాడారు. ఎస్సీ వర్గీకరణ ఉద్యమానికి తన జీవితాన్నే అంకితం చేసిన ఉద్యమ నాయకుడు, మాదిగ సమాజ ఆత్మగౌరవానికి చిరునామా, సామాజిక న్యాయం కోసం నిరంతరం పోరాడుతున్న మందకృష్ణ మాదిగ కి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు మీసాల నాగరాజు ,విహెచ్పిఎస్ నాయకులు వేణు, రమేష్, శ్రీను, వెంకట్ ,ప్రవీణు, వీరబాబు, రాంపాక జంపన్న, సురార్ హుస్సేన్, కలకోట సాయి మహేందర్, మహేష్, గణేష్, వంశీ, జేమ్స్ ,నాగరాజ్, ఎమ్మార్పీఎస్ నాయకులు పాల్గొన్నారు.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com

## ప్రతి అర్హుడికి ఓటు హక్కు కల్పించాలి

– సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్



**వికారాబాద్ ప్రతినిధి, జూలై 7( ప్రజా జ్యోతి):** ఎస్ఆర్ఐ (ప్రత్యేక సమగ్ర సవరణ) ప్రక్రియలో బూతు స్థాయి ఏజెంట్లు సక్రియంగా భాగస్వాములు కావాలని శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ సూచించారు. మంగళవారం వికారాబాద్‌లోని సత్యభారతి ఫంక్షన్ హాల్‌లో మున్సిపాలిటీ బూతు స్థాయి ఏజెంట్లు, మున్సిపల్ కౌన్సిలర్లతో నిర్వహించిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అర్హులైన ప్రతి ఒక్కరు ఓటర్‌గా నమోదవ్వేలా చూడాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. కేంద్ర ఎన్నికల సంఘం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఎస్ఐఆర్ ప్రక్రియను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. బీఎల్ఏలు, యువత అధికారులు సమన్వయంతో పని చేసి ప్రక్రియను సజావుగా నిర్వహించాలన్నారు. గ్రామాలు, మున్సిపల్ పరిధిలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఓటర్ కార్డు నమోదయ్యేలా ప్రజా ప్రతినిధులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. ప్రతి ఓటర్‌కు ఎన్యూమరేషన్ ఫారాలు అందేలా బీఎల్ఏలు, బీఎల్ఓలు సమన్వయంతో పనిచేయాలని చెప్పారు. ఈ సమావేశంలో తహసిల్దార్ లక్ష్మీనారాయణ, మున్సిపల్ వైస్ చైర్మన్ అర్థ సుధాకర్ రెడ్డి, ఎస్ఐఆర్ ట్రైనింగ్ కోఆర్డినేటర్ చైతన్య కృష్ణారెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు, బూతు స్థాయి ఏజెంట్లు పాల్గొన్నారు.

## బాచారం గ్రామంలో ఆయిల్‌పామ్ తోటను పరిశీలించిన

– జిల్లా కలెక్టర్ దీపక్ తివారి



**వికారాబాద్ ప్రతినిధి, జూలై 07(ప్రజా జ్యోతి):** వికారాబాద్ జిల్లా ధారూర్ మండలం బాచారం గ్రామ పరిధిలో గల కేరెల్లి గ్రామానికి చెందిన రైతు నర్సింహా రెడ్డి సాగు చేస్తున్న ఆయిల్‌పామ్ తోటను మంగళవారం జిల్లా కలెక్టర్ దీపక్ తివారి సందర్శించారు. నర్సింహా రెడ్డి తన 6 ఎకరాల వ్యవసాయ భూమిలో ఆయిల్‌పామ్ పంటను సాగు చేస్తున్నాడు. జాతీయ తినదగిన నూనెల మిషన్––ఆయిల్‌పామ్ (ఎన్ఎంఈఓ– ఒపి) పథకం కింద ఉద్యాన శాఖ ద్వారా ఆయిల్‌పామ్ మొక్కలతో పాటు డ్రిప్ ఇరిగేషన్ సదుపాయం అందించబడింది. ఈ సందర్భంగా తోటను పరిశీలించిన జిల్లా కలెక్టర్, పంట పురోగతి, మొక్కల పెరుగుదల, డ్రిప్ ఇరిగేషన్ నిర్వహణపై రైతుతో చర్చించి వివరాలు తెలుసుకున్నారు. ఆయిల్‌పామ్ పంట రైతులకు దీర్ఘకాలికంగా స్థిరమైన ఆదాయాన్ని అందించే లాభదాయకమైన పంటగా పేర్కొన్నారు. జిల్లాలో ఆయిల్‌పామ్ సాగు విస్తీర్ణాన్ని మరింత పెంచేందుకు ఉద్యాన శాఖ అధికారులు రైతులకు విస్తృతంగా అవగాహన కల్పించాలని, ప్రభుత్వ సబ్సిడీ పథకాలను సద్వినియోగం చేసుకునేలా ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమల అధికారి ఎం.ఏ. సత్తార్, మండల స్థాయి అధికారులు, ఉద్యాన శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎన్‌హెచ్-44పై నిఘా మరింత పటిష్ఠం

### తూప్రాన్ టోల్‌గేట్ కంట్రోల్ రూమ్‌ను తనిఖీ చేసిన అదనపు ఎస్పీ

**మెదక్ తూప్రాన్ :** జాతీయ రహదారి–44పై భద్రతా పర్యవేక్షణను మరింత సమర్థవంతంగా నిర్వహించాలని మెదక్ జిల్లా అదనపు ఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్, ఐపీఎస్ సూచించారు. మంగళవారం తూప్రాన్ టోల్‌గేట్ వద్ద ఉన్న కంట్రోల్ రూమ్‌ను ఆయన పరిశీలించి సీసీ కెమెరాల పనితీరును తనిఖీ చేశారు. ఎన్‌హెచ్–44పై వాహనాల రాకపోకలను నిరంతరం పర్యవేక్షిస్తూ అనుమానాస్పద వాహనాలు, వ్యక్తుల కదలికలను వెంటనే గుర్తించి సంబంధిత పోలీసు స్టేషన్లకు సమాచారం అందించాలని అధికారులను ఆదేశించారు. సీసీ కెమెరాలు ఎల్లప్పుడూ పనిచేసే స్థితిలో ఉండేలా నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ఈ సందర్భంగా కంట్రోల్ రూమ్‌లో అత్యవసర పరిస్థితుల్లో సిబ్బంది తీసుకునే చర్యలు, సమాచార సేకరణ, స్థానిక పోలీసు స్టేషన్లతో సమన్వయం, స్పందించే విధానాన్ని అదనపు ఎస్పీ అడిగి తెలుసుకున్నారు. అత్యవసర సమయంలో ఎలాంటి జాప్యం లేకుండా వెంటనే స్పందించి అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థంగా వినియోగించడం ద్వారా నేరాల నియంత్రణతో పాటు రహదారి భద్రతను మరింత బలోపేతం చేయవచ్చని అదనపు ఎస్పీ పేర్కొన్నారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ వెంట తూప్రాన్ డీఎస్పీ నరేందర్ గౌడ్, ఎస్ఐ గంగరాజు, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## దోస్త్- 2026 ప్రవేశాల్లో రాష్ట్రంలో ఎస్ఆర్ఆర్ ప్రభుత్వ కళాశాలకు ప్రథమ స్థానం

**కరీంనగర్ :** దోస్త్ 2026 డిగ్రీ ప్రవేశాల్లో కరీంనగర్‌లోని ఎస్.ఆర్.ఆర్ ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల (అటానమస్) రాష్ట్రవ్యాప్తంగా 1,561 అడ్మిషన్లతో ప్రథమ స్థానం సాధించినట్లు ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె. రామకృష్ణ తెలిపారు. మూడు విడతల కౌన్సెలింగ్ ద్వారా ఈ ప్రవేశాలు పూర్తయ్యాయని, మిగిలిన సీట్లను దోస్త్ స్పెషల్ ఫేజ్ ద్వారా భర్తీ చేయనున్నట్లు పేర్కొన్నారు. ఇంకా సీట్లు పొందని విద్యార్థులు స్పెషల్ ఫేజ్‌ను వినియోగించుకోవాలని సూచించారు.

## దౌల్తాబాద్ మండల నూతన ఉపసర్పంచుల సంఘం ఏర్పాటు



**దౌల్తాబాద్ జులై, 07(ప్రజాజ్యోతి):** వికారాబాద్ జిల్లా ఉపసర్పంచుల సంఘం అధ్యక్షులు ఎస్ గోపాల్ ఆధ్వర్యంలో ఉప సర్పంచ్ల సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు లావుడియా రాములు నాయక్ ఆదేశాల మేరకు మండల ఉపసర్పంచుల సంఘం నూతన కమిటీని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు ఎస్ గోపాల్ నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులకు నియామక పత్రాలను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. మండల ఉపసర్పంచుల సంఘం మండల అధ్యక్షులుగా పట్లోళ్ల నాగరాజు (నాగిరెడ్డి) ఉపాధ్యక్షులు చంద్రప్ప,శామప్ప,రాజు. గౌరవాధ్యక్షులు సావిత్రమ్మ,గోపాల్ వర్కింగ్ ప్రెసిడెంట్ అంబయ్య,జు. అశోక్ ప్రధాన కార్యదర్శి గా పుష్పాల్ రెడ్డి2. =. అశోక్ కార్యదర్శులుగా. శివలత,ఆంజనేయులను నియమిస్తూ నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ఉపసర్పంచుల హక్కుల పరిరక్షణ, ఆత్మగౌరవం, ఐక్యత మరియు గ్రామాభివృద్ధి కోసం మండలంలోని ఉపసర్పంచులందరూ సమష్టిగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో మండలం లోని వివిధ గ్రామాల ఉపసర్పంచ్ లు పాల్గొన్నారు.

## ఆర్టీసీ బస్సు కారు డీ

- –42 మంది ప్రయాణికులు క్షేమం
- –చాకచక్యంగా వ్యవహరించిన ఆర్టీసీ డ్రైవర్
- –చెన్గోముల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఘటన
- –కారు డ్రైవర్ పై ఫిర్యాదు చేసిన ఆర్టీసీ డ్రైవర్
- –ఊపిరి పీల్చుకున్న ప్రయాణికులు
- –ఘటన స్థలానికి చేరుకున్న తాండూర్ డిపో మేనేజర్ ప్రవీణ్ కుమార్ రెడ్డి



**తాండూరు జులై 7 ప్రజా జ్యోతి :–** వికారాబాద్ జిల్లా తాండూరు బస్సు డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు నంబర్ టిఎస్ 34జెడ్ 0031 గల ఎక్స్ప్రెస్ బస్సు డ్రైవర్ యంఎస్ బేగ్, కండక్టర్ గోరెప్ప లు తాండూరు నుండి హైదరాబాద్ వైపు 47 మంది ప్రయాణికులతో వెళ్లుచుండగా వికారాబాద్ పట్టణ శివారులోని మన్నెగూడ చెన్గోముల్ పోలీస్ స్టేషన్ సమీపంలో అతి వేగంగా వస్తున్న కారు నంబర్ ఏపీ 25ఎఎల్ 3888 గల కారు డ్రైవర్ అజాగ్రత్తతో నడిపి ఎదురుగా వస్తున్న ఆర్టిసి బస్సును ఢీ కొట్టినట్లు స్థానికులు చెప్పారు. వేగంగా వస్తున్న కారును ముందుగానే గుర్తించిన ఆర్టీసీ డ్రైవర్ ప్రమాదం నుంచి తప్పించుటకు బస్సును రోడ్డు కు ఎడమవైపు మళ్ళించే క్రమంలో హైదరాబాద్ నుంచి వేగంగా దూసుకొచ్చిన కారు బస్సు ముందు భాగంలోని కుడి బంపర్ వద్ద బలంగా ఢీ కొట్టడం బస్సులో ఉన్న ప్రయాణికులందరూ భయభ్రాంతులకు గురైనట్లు చెప్పారు. ప్రమాదాన్ని పసిగట్టిన బస్సు డ్రైవర్ ప్రమాదం నుంచి తప్పించే క్రమంలో సుమారు 35 అడుగుల దూరంలోకీ వెళ్ళిన బస్సు నిలిచిపోయినట్టు చెప్పారు. బస్సు డ్రైవర్ చాకచక్యంగా వ్యవహరించి బస్సు లో ఉన్న ప్రయాణికులను, అలాగే కారు డ్రైవర్ ను కూడ ప్రమాదం నుండి కాపాడినందుకు బస్సులోని కొందరు మహిళా ప్రయాణికులు ఆర్టీసీ డ్రైవర్ కు ప్రశంసించారు. విషయం తెలుసుకున్న తాండూరు డిపో మేనేజర్ ప్రవీణ్ కుమార్, స్టేషన్ మేనేజర్ నర్సిములు, సేఫ్టీ వార్డెన్ జర్నప్పలు ఘటన స్థలానికి చేరుకుని డ్రైవర్ ను అక్కడి ఏరియా హాస్పిటల్ నందు ప్రాథమిక చికిత్స చేయించిన అనంతరం చెన్గోముల్ పోలీస్ స్టేషన్ లో ప్రమాదానికి కారణమైన కారు డ్రైవర్ పై ఫిర్యాదు చేసినట్లు డిపో మేనేజర్ ప్రవీణ్ కుమార్ చెప్పారు. డ్రైవర్ అప్రమత్తంగా వ్యవహరించి పెద్ద ప్రమాదాన్ని తప్పించిన డ్రైవర్ను అభినందించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు.

## కొత్తపల్లి గ్రామ పంచాయతీ సెక్రెటరీ పై రాజకీయ కుట్ర

- ఎంపీడీవోకు వినతి పత్రం కార్యదర్శి కొత్తపల్లిలోనే విధులు కొనసాగించాలి
- ఉప సర్పంచ్ ఎడ్ల రాములమ్మ శ్రీనివాస్ మరియు వార్డు సభ్యులు



**చౌడాపూర్ మండల్ (ప్రజా జ్యోతి)** జూలై 07 : వికారాబాద్ చౌడాపూర్ మండల కేంద్ర పరిధిలోని కొత్తపల్లి గ్రామ పంచాయతీలో విధులు నిర్వహిస్తున్న పంచాయతీ కార్యదర్శి సురేందర్ ను రాజకీయపరంగా మా గ్రామం నుంచి తొలగించాలంటూ కొత్తపల్లి గ్రామ స్థానిక సర్పంచ్ జంబుల రజిత నర్సింలు కొన్ని రోజులుగా పై అధికారుల నుంచి రాజకీయపరంగా ఒత్తిడి చేస్తున్నారు. కావున మంగళవారం రోజు కొత్తపల్లి గ్రామపంచాయతీ వార్డు సభ్యులు ఎంపీడీవో సోమలింగం కు లిఖిత పూర్వకంగా కొత్తపల్లి గ్రామంలోని విధులు నిర్వహించాలని గ్రామ ప్రజలందరికీ ప్రభుత్వం నుంచి వచ్చే సంక్షేమ పథకాలను అందిస్తూ గ్రామ ప్రజలకు అన్ని రకాలుగా సహకరిస్తున్నారు కాబట్టి మా గ్రామానికి గ్రామపంచాయతీ కార్యదర్శి సురేందర్ విధులు కొనసాగించాలని ఎంపీడీవో సోమలింగం కు వినతి పత్రం అందజేస్తూ గ్రామ సమస్యల గురించి వివరించారు.

## ఎస్ఐఆర్-2026 పనులపై అధికారుల క్షేత్రస్థాయి పర్యవేక్షణ

పరిగి నియోజకవర్గంలోని పలు పోలింగ్ స్టేషన్ల సందర్శన.. పురోగతిపై సమీక్ష



**పరిగి, జూలై 07 (ప్రజా జ్యోతి):** ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమం (ఎస్ఐఆర్–2026)లో భాగంగా పరిగి నియోజకవర్గ పరిధిలో జరుగుతున్న ఎన్యూమరేషన్ ప్రక్రియపై అధికారులు క్షేత్రస్థాయిలో విస్తృత పర్యవేక్షణ చేపట్టారు. మంగళవారం సాయంత్రం 4 గంటల నాటికి వివిధ గ్రామాలు, పట్టణ ప్రాంతాల్లోని పోలింగ్ స్టేషన్లను సందర్శించి పనుల పురోగతిని సమీక్షించారు. ఎన్నికల శాఖ అధికారి బర్కత్‌పల్లి గ్రామంలోని పోలింగ్ స్టేషన్ నెం. 252ను సందర్శించి ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ, సేకరణ ప్రక్రియను పరిశీలించారు. అదే విధంగా పరిగి మున్సిపాలిటీ పరిధిలోని పోలింగ్ స్టేషన్ నెం. 221 వద్ద క్షేత్ర పర్యటన నిర్వహించి బీఎల్ఓలు చేపడుతున్న పనులను తనిఖీ చేశారు.

పరిగి మున్సిపల్ కమిషనర్ పరిగి పట్టణంలోని పోలింగ్ స్టేషన్ నెం. 209ను సందర్శించి ఓటరు జాబితా సవరణ కార్యక్రమం అమలును పరిశీలించారు. పరిగి మండల నాయిబ్ తహసీల్దార్ గోవిందాపూర్ గ్రామంలోని పోలింగ్ స్టేషన్ నెం. 229ను సందర్శించి ఎన్యూమరేషన్ ప్రక్రియ పురోగతిని సమీక్షించారు. అదేవిధంగా డిప్యూటీ తహసీల్దార్ పరిగి మున్సిపల్ పరిధిలోని తుంకుల్ గడ్డ ప్రాంతంలోని పోలింగ్ స్టేషన్ నెం. 222, 225లను సందర్శించి ఫారాల సేకరణ, డేటా నమోదు పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులు ప్రతి ఇంటికి చేరుకొని అర్హులైన ఓటర్ల వివరాలను నమోదు చేయాలని, ఫారాల సేకరణలో నిర్లక్ష్యం లేకుండా విధులు నిర్వహించాలని బీఎల్ఓలకు సూచించారు.

ఎస్ఐఆర్–2026 కార్యక్రమాన్ని నిర్ణీత గడువులోపు విజయవంతంగా పూర్తి చేయాలని, ప్రతి అర్హ ఓటరికి ఓటరు జాబితాలో స్థానం కల్పించేలా చర్యలు చేపట్టాలని అధికారులు స్పష్టం చేశారు.

## 90 శాతం లోపు నమోదు ఉన్న బూత్‌లపై ప్రత్యేక దృష్టి పెట్టాలి: మున్సిపల్ కమిషనర్ కే. మల్లేష్




**పరిగి, జూలై 07 (ప్రజా జ్యోతి):** పరిగి మున్సిపాలిటీ పరిధిలో ఓటర్ల నమోదు, సవరణల ప్రక్రియను మరింత పారదర్శకంగా, వేగవంతంగా పూర్తి చేయాలని మున్సిపల్ కమిషనర్ కే. మల్లేష్ అధికారులను ఆదేశించారు. మంగళవారం మున్సిపాలిటీ పరిధిలో కొనసాగుతున్న ఎస్ఐఆర్ ట ఫారాల పంపిణీ కార్యక్రమాన్ని ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా పట్టణంలోని పలు పోలింగ్ కేంద్రాలను స్వయంగా సందర్శించిన కమిషనర్, ఓటర్ల నమోదు పురోగతి, రికార్డుల నిర్వహణను తనిఖీ చేశారు. మున్సిపాలిటీ పరిధిలో 90 శాతం కంటే తక్కువ నమోదు ఉన్న పోలింగ్ బూత్‌లపై ప్రత్యేక శ్రద్ధ సారించాలని అధికారులకు సూచించారు. ఓటర్ల నమోదు ప్రక్రియలో ఉన్న లోపాలను అధిగమించేందుకు వివిధ రాజకీయ పార్టీల నాయకులతో సమావేశమై చర్చించినట్లు తెలిపారు. అర్హులైన ప్రతి పౌరుడికి ఓటు హక్కు కల్పించే దిశగా బూత్ స్థాయి అధికారులు (బీఎల్ఓలు) క్షేత్రస్థాయిలో శ్రమిస్తున్నారని, వారికి రాజకీయ పార్టీల ప్రతినిధులు, స్థానిక నాయకులు సంపూర్ణ సహకారం అందించాలని కోరారు. అదేవిధంగా ఓటర్ల జాబితా డిజిటలైజేషన్ ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని, నమోదైన వివరాలను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో నవీకరించేలా చర్యలు తీసుకోవాలని సిబ్బందికి ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్, కౌన్సిలర్లు, కో–ఆప్షన్ సభ్యులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## అమ్మ వచ్చేసింది... సంతోషంలో అక్క చెల్లెలు

- –అదృశ్యమైన మహిళ ఆచూకీ లభ్యం
- –వికారాబాద్ లో గుర్తించిన గ్రామస్తులు
- –పోలీస్ అధికారులకు–పత్రికా విలేకరులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన కుటుంబ సభ్యులు

**బషీరాబాద్ జూలై 7 ప్రజా జ్యోతి** గత నెల 8వ తేదీన వికారాబాద్ కూలి పనుల కోసం వెళ్లి అదృశ్యమైన ఎనుముల మహేశ్వరి (మైసమ్మ)



ఎట్టకేలకు ఆచూకి లభ్యంమైంది. కుటుంబ సభ్యులు వారి అన్న ఎనుముల వీరప్ప తెలిపిన వివరాల ప్రకారం. జీవన్గి గ్రామానికి చెందిన కొందరు గ్రామస్తులు మంగళవారం వికారాబాద్ కూలి పనులకు నిమిత్తం వెళుతుండగా వికారాబాద్ రైల్వే స్టేషన్ లో మహేశ్వరి కనిపించడంతో వెంటనే వారన్నకు ఫోన్ ద్వారా సమాచారం అందించారు. మహేశ్వరుని సురక్షితంగా ఇంటికి తీసుకురండి అని వారి అన్న తెలపడం జరిగింది మహేశ్వరిని క్షేమంగా ఇంటికి చేరుకోవడంతో కుటుంబ సభ్యులు ఆనంద వ్యక్తం చేశారు. ముఖ్యంగా తల్లి కోసం ఆవేదనతో ఎదురుచూసిన ఇద్దరు కుమార్తెలు తల్లి తిరిగి రావడంతో భావోద్వేగానికి గురై సంతోష వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అన్న వీరప్ప మాట్లాడుతూ మా చెల్లెలు ఆచూకీ కోసం నిరంతరం కృషిచేసిన పోలీస్ అధికారులకు, ఇట్టి విషయాన్ని పత్రికలో ఎలక్ట్రానిక్ మీడియాలో వేసిన వారందరికీ పలువురు రాజకీయ నాయకులకు సమాచారం అందించిన గ్రామస్తులందరికీ కుటుంబ సభ్యులైన వారి అన్న ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. తమ కుటుంబానికి అండగా నిలిచిన మహేశ్వర ఆచూకీ లభించేందుకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ విషయం తెలుసుకున్న బషీరాబాద్ ఎస్ఐ విఠల్, కానిస్టేబుల్ నరసమ్మ మహేశ్వరి ఇంటికి వెళ్లి ఆమెతో మాట్లాడడం జరిగింది ఆ చిన్నారులను కుటుంబ సభ్యులను పరామర్శించారు . ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# సామాన్య ప్రజానికానికి ప్రభుత్వ కార్యాలయాల్లో కరువైన మర్యాద

ప్రభుత్వ కార్యాలయాల్లో కిందిస్థాయి ఉద్యోగుల హవా
నేను ఎవరితో మాట్లాడుతున్నా..?
ఎమ్మార్వోతోనా... ఎంపిడిఓతోనా..., ఎస్సైతోనా....?
ఈ సారు ఇంతఘాటుగా మాట్లాడుతున్నాడు అంటే పెద్ద సారే అయి ఉంటారులే
అంటూ సందేహించుకుంటున్న సామాన్య జనాలు
తెల్లనీ కద్దరు వేసుకున్నవారికి ఆఫీసులో గంటలకొద్దీ సమయం..
సామాన్య ప్రజానికాని ఆఫీస్ లో నిమిషం కూడా లేదు
మా దగ్గర తెల్లని కద్దరు బట్టలు లేవు సారు....
అంటూ అసహనం వ్యక్తం చేస్తున్న సామాన్య జనాలు

**కోటపల్లి జులై 07(ప్రజా జ్యోతి):**కోటపల్లి మండల పరిధిలోని 18 గ్రామ పంచాయతీల ప్రజలు చర్చించుకుంటున్న ముక్య విషయాలు.... ఒకానొక సందర్భంలో ఏదైనా పని విషయంలో ప్రభుత్వ అధికారి వద్దకు వెళితే ఆ అధికారి నుండి వచ్చే సమాధానం చాలా ఘాటుగా ఉంటుంది ఎందుకంటే కారణం లేదు ఇంకా లోతుగా ఆలోచిస్తే ఆ సామాన్యుడు నిరుపేద కావడం ఉతకలేని బట్టలు వేసుకోవడం చదువుకోలేకపోవడం వంటి చిన్న చిన్న కారణాలుగా తెలుస్తున్నాయి ప్రభుత్వ కార్యాలయాల్లో ఉదాహరణకు

**ఎమ్మార్వో ఆఫీస్ లో పరిస్థితి........?**

ఎమ్మార్వోతో మాట్లాడాలి పని చేయించుకోవాలి అంటే మొదట అటెండ్ నుండి స్టార్ట్ అయితది ఈ కిందిస్థాయి ఉద్యోగుల చేతులు తడపాల్సి వస్తుంది అంతపెద్ద స్థాయిలో ఉన్న ఎమ్మార్వో అయినా కాస్త చూసి మాట్లాడుతాడు కానీ ఈ కిందిస్థాయి ఉద్యోగులు తహసిల్దార్ కార్యాలయానికి పనివిషయమై వెళ్లిన సామాన్యుడిని మనిషిగా చూడడం మానేశారు అదే తెల్లబట్టలు వేసుకుని వెళితే ముందుకు ముందుగా సారు వచ్చిండు వెళ్ళి కలువుపో అని చెప్తుంటారు, వారైతే ఎప్పుడో ఒకసారి చేతులు తడుపుతున్నారని వాళ్ళను ఒకవిధంగా సామాన్యులను ఒకవిధంగా చూడొద్దుగా సామాన్య ప్రజల ఫైల్ ముందుకు సాగాలంటే ఈ కిందిస్థాయి ఉద్యోగుల నోటి నుండి ఎన్నో అవమానాలు ఎదుర్కొన్న తర్వాతా అన్ని దిగమింగుకుని సైలెంట్ గా ఉన్నప్పుడు మెల్లగా ఎంతని కొంత రుసుం మాట్లాడుకుని పెద్దవారు టేబుల్ మీదకు సంతకం కోసం వెళ్తుంది సామాన్యుల అవతారాలను చూసి గ్రుమని లేస్తున్న నోరు కద్దురు బట్టలు ధరించి వచ్చే వారి పై లేవకపోవడానికి గల కారణం ఏంటి...? ఏ... వాళ్ళు మనుషులు , వీళ్ళు మనుషులు కారా...? ఇంకెన్నాళ్ళు ఈ అసమానతలు.

**పోలీస్ స్టేషన్ లో పరిస్థితి........?**

పోలీస్ స్టేషన్ కు వెళితే పెద్ద కుర్చీలో కూర్చున్న ఎస్సై అయినా ప్రజలతో కొంచం ఆచితూచి నెమ్మదిగా మాట్లాడుతారు కానీ ఈ కిందిస్థాయి సిబ్బంది ఉన్నలేని అధికారమంత మాదే నా వొంటిపై యూనిఫాం ఉండగా నన్నెవరూ ఏం చెయ్యలేరు అన్నట్లుగా సమాన్య ప్రజలతో కనీస మర్యాద లేకుండా ప్రవర్తిస్తుంటారు కొన్ని కొన్ని సందర్భాల్లో వాటి నోటికొచ్చిన జబ్బు మాటలు మరెక్కడా విని ఉండరు వారు పది ఉండరు అన్నట్లుగా మాట్లాడుతుంటారు పలాన దగ్గర సంఘటన జరిగింది అంటే అందులో కొంత సెటిల్మెంట్ మాట్లాడుకుని ముందుగా తమ జేబులోకి వెళ్లాల్సింది వెళ్ళి ఆ తర్వాత ఎస్సై కి ఎంతో కొంత చేతులు తడపడం ఆ తర్వాత దానిని మర్చిపోవడం అంతే స్టేషన్ కు ఎందైనా కొట్లాట పంచాయతీ వచ్చిందంటే కిందిస్థాయి ఉద్యోగులకు ఆరోజు ఎర పడ్డట్లే ఈ విషయం ఎస్సై వరకు వెళ్లదు వెళ్లనివ్వరు కూడా, కోటపల్లి మండల పరిధిలో ఎన్నో బెల్ట్ షాప్ లు నడుస్తున్నాయి ఎన్ని కల్తీ కళ్ళు షాప్స్ ఉన్నాయో వాటిని ఏ ఒక్కరోజు ఎక్సైజ్ శాఖవారు వచ్చి చూసి ఫైన్ వేసినట్లు ఎక్కడ కనిపించలేదు కనీసం వినిపించలేదు ఎందుకనీ ఎందుకంటే ప్రతినెలా వారికి అందాల్సిన మామూలు అందుతున్నాయని ప్రజలు గుగ్రుమంటున్నారు ఈ విషయంలో ఎందరో మహిళల తాళిబొట్లు తెగిపడుతున్నాయి చాలా కుటుంబాల్లో భార్యాభర్తల తెగదెంపులు కూడా జరుగుతున్నాయి కారణం పెద్దమనిషి ఏమనకపోవడం కిందిస్థాయి ఉద్యోగులకు ఇదే అదను వచ్చిన ప్రతిసారి ఎంతో కొంత తడుపుకొని వెళ్ళడం వారికి పరిపాటిగా మారింది.

**ఎంపిడిఓ కార్యాలయం.......?**

ఎంపిడిఓ కార్యాలయంలో ఏరోజైనా ఒకానొక పనిమీద తమరితో మాట్లాడాలని వెళితే ముందుగా సార్ రూమ్ దగ్గర ఉండే అటెండర్ నుండి స్టార్ట్ అయితది నస సార్ బిజీగా ఉండు తరువాత కలవండి అని సమాధానం సార్ బిజీగా ఉంటారు ఎందుకు ఉండరు సార్ ఉన్నది ఎవరికోసం అతను ఉండే బిజీబిజీ పనులన్నీ మానుకుని ప్రజల తమ దగ్గరకు వచ్చినప్పుడు ప్రజల సమస్యలను విని తగిన సంధానం ఇచ్చి పంపాలి, అయినా ప్రజలతో మాట్లాడి సమాధానం ఇవ్వడానికి ఎంపిడిఓ రెడీగా ఉన్న కూడా ఆఫీస్ లో పని చేసే కింది స్థాయి ఉద్యోగులు సామాన్యుడి లోపలికి వెళ్లించడంలో జాప్యం చూపిస్తుంటారు ఎంపిడిఓ ను కలిసి మా గ్రామంలో పాలన సమస్య ఉంది మా సర్పంచ్ లను సెక్రటరీ కూడా పట్టించుకోవడం లేదు మరి మేము ఎవరిని అడగాలి అని బోరుమని తమ సమస్యను చెప్పుకోడానికి వెళితే ఆహా ఎంపిడిఓ కి కంప్లైట్ చేశాడు వాడు వాన్ని ఎక్కడైనా ఒక దగ్గర ఇరికించాలి అనే దుర్బుద్ధితో చూస్తుంటారు కోటపల్లి మండలంపరిదిలోని గ్రామాల్లో ఉపాధి హామీ పని విషయంలో గతంలో రెండు మూడేళ్లలో ఎన్నో అవకతవకలు జరిగాయి పంటపొలాల్లో రాలు ఎర్పించామని, గుంతలు తవ్వించామని, పంటపొలాల మధ్యలో చెక్ డ్యామ్ లు కట్టించామని లక్షల రూపాయలు స్వాహా చేశారు వాటన్నింటినీ పట్టించుకున్న నాధుడు లేదు ఈ అవకతవకాల్లో కిందిస్థాయి ఉద్యోగుల పాత్ర చాలా కీలకంగా ఉండేది ప్రస్తుతం దాని రూపురేఖలే లేకుండా చేశారు నేటి ఆధునిక సమాజంలో మనిషిని మనిషిగా చూద్దాం కోటపల్లి మండలంలో ఉన్న ప్రభుత్వ కార్యాలయాల్లోని అధికారులు సామాన్యుల పట్ల మెలిగే విధానంలో కొని మార్పులు చేర్పులు చేసుకోవాలి మీరున్నది ప్రజలకు సేవలు చెయ్యడానికి ప్రజలే లేకపోతే మీకు పోస్టింగ్ లేదు కదా ప్రజలు లేని చోట అధికారి ఉండలేరు కాబట్టి ఇదివరకు జరిగిన తప్పులన్నీ వదిలినా ఇకనుండైనా పెద్ద చైర్ లో కూర్చునే పెద్దమనుషులు ఈ కిందిస్థాయి ఉద్యోగులు చేసే తప్పిదాలను జెర ఎప్పటికప్పుడు కన్నేసి చూస్తూ వారి భారీ నుండి సామాన్య ప్రజలను కాపాడాలని మండల పరిధిలోని ప్రజలు ముఖ్యంగా యువకులు అభిప్రాయపడుతున్నారు.

# గులాబీకి మల్లారెడ్డి గుడ్ బై...

**హైదరాబాద్ :** తనదైన డైలాగులు, విలక్షణమైన రాజకీయ శైలితో నిత్యం సోషల్ మీడియాలో, ప్రజల్లో హల్‌చల్ చేసే మేడ్చల్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి చామకూర మల్లారెడ్డి చేసిన తాజా వ్యాఖ్యలు తెలంగాణ రాజకీయాల్లో తీవ్ర సంచలనంగా మారాయి. తాజాగా ఓ కార్యకర్త జన్మదిన వేడుకల్లో పాల్గొన్న ఆయన, "ఃఖీకు దూరమయ్యానని నన్ను మర్చిపోతున్నారు" అంటూ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు రాష్ట్ర వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారాయి. బీఆర్ఎస్ పార్టీకి ఆయన గుడ్ బై చెప్పి, త్వరలోనే భారతీయ జనతా పార్టీ తీర్థం పుచ్చుకోబోతున్నారనే ఊహాగానాలు బలంగా వినిపిస్తున్న తరుణంలో ఈ కామెంట్స్ రావడం ప్రాధాన్యత సంతరించుకుంది. గతంలో బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు పార్టీ అగ్రనేతల వద్ద అత్యంత కీలక వ్యక్తిగా, పార్టీకి ప్రధాన బలంగా నిలిచిన మల్లారెడ్డి, అధికారం కోల్పోయిన తర్వాత కూడా చాలాకాలంపాటు ఆయన పార్టీలో చురుగ్గా ఉండేవారు. కానీ కొంతకాలంగా అంటీముట్టనట్లు వ్యవహరిస్తున్నారు. గత కొన్ని రోజులుగా ఆయన పార్టీ ప్రధాన కార్యాలయమైన తెలంగాణ భవన్ వైపు రావడం పూర్తిగా తగ్గించేశారు. కేటీఆర్, హరీశ్ రావు వంటి పార్టీ ముఖ్య నేతలు నిర్వహించే ప్రెస్ మీట్లు, కీలక సమావేశాల్లోనూ మల్లారెడ్డి మునుపటిలా యాక్టివ్‌గా కనిపించడం లేదు. కాంగ్రెస్, బీజేపీ, చివరికి టీడీపీలో చేరేందుకు కూడా ఆయన ప్రయత్నాలు చేస్తున్నారనే ప్రచారం చాలా రోజులుగా నడుస్తోంది. తాజాగా "నేను బీఆర్ఎస్‌కు దూరమయ్యానని నన్ను దూరం పెడుతున్నారు" అంటూ నేరుగా కార్యకర్తల సమక్షంలో వ్యాఖ్యానించడం.. ఆయన పార్టీ మారడం ఖాయమనే సంకేతాలను ఇస్తోందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. మల్లారెడ్డి కుటుంబం బీజేపీ వైపు చూస్తోందనడానికి మరో ప్రధాన కారణం.. ఆయన కోడలు డాక్టర్ ప్రీతిరెడ్డి ఇటీవల చేసిన కొన్ని ఆసక్తికర కామెంట్స్ కూడా ఉన్నాయి. ఆమె ఓ ఇంటర్వ్యూలో ప్రధాని నరేంద్ర మోడీపై ప్రశంసలు కురిపించడం పొలిటికల్ సర్కిల్స్‌లో హాట్ టాపిక్‌గా మారింది. అంతేకాకుండా, ఆమె బీజేపీ రాష్ట్ర కార్యాలయానికి వెళ్లి అక్కడ ఆ పార్టీ సంస్థాగత ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ తివారీ సహా కీలక నేతలతో భేటీ కావడం చర్చకు దారితీసింది. అయితే, ఇది కేవలం డిజిటల్ ఇండియా ఈవెంట్ గురించిన భేటీ అని, రాజకీయ ప్రాధాన్యత లేదని ఆమె వివరణ ఇచ్చినప్పటికీ ఊహాగానాలు మాత్రం ఆగలేదు.ప్రస్తుతం మల్లారెడ్డి, ఆయన అల్లుడు మర్రి రాజశేఖర్ రెడ్డి ఇద్దరూ బీఆర్ఎస్ తరఫున ఎమ్మెల్యేలుగా కొనసాగుతున్నారు. అయితే, భవిష్యత్తులో రాబోయే మహిళా రిజర్వేషన్లు, నియోజకవర్గాల పునర్విభజనను దృష్టిలో ఉంచుకుని మల్లారెడ్డి ఫ్యామిలీ ఒక పెద్ద స్కెచ్ వేసినట్లు తెలుస్తోంది. తమ కుటుంబానికి రాబోయే రోజుల్లో ఒక పార్లమెంటు నియోజకవర్గంతో పాటు అందులోని నాలుగు అసెంబ్లీ టికెట్లు కేటాయించాలనే షరతుపై అటు బీఆర్ఎస్, ఇటు బీజేపీ అధిష్టానాల నుంచి గట్టి హామీ పొందే ప్రయత్నాల్లో మల్లారెడ్డి ఫ్యామిలీ ఉన్నట్లు పొలిటికల్ కారిడార్‌లో గట్టిగా వినిపిస్తోంది. ఈ నేపథ్యంలోనే మల్లారెడ్డి అత్యంత వ్యూహాత్మకంగా "నన్ను మర్చిపోతున్నారు" అంటూ సానుభూతి కార్డ్ ప్లే చేశారా? లేక నిజంగానే బీఆర్ఎస్ శ్రేణులు తనను దూరం పెట్టడం వల్లే ఆవేదనతో అన్నారా? అనేది తేలాల్సి ఉంది. ఏది ఏమైనా, మల్లారెడ్డి తాజా వ్యాఖ్యలు తెలంగాణ రాజకీయాల్లో సరికొత్త సమీకరణాలకు తెరలేపబోతున్నాయనేది మాత్రం స్పష్టమవుతోంది.



# 70 ఏళ్ల జీ హెచ్ ఎంసీ చట్టానికి ఫుల్ స్టాప్

**హైదరాబాద్ :** తెలంగాణలోని సీఎం రేవంత్ రెడ్డి సర్కార్ కీలక నిర్ణయం తీసుకుంది. హైదరాబాద్ మహానగర పాలనలో మార్పులకు శ్రీకారం చుట్టింది. ఈ క్రమంలో 70ఏళ్ల జీహెచ్ఎంసీ చట్టానికి స్వస్తి చెప్పబోతోంది. మూడు కార్పొరేషన్లు (జీహెచ్ఎంసీ, ఎంఎంసీ, సీఎంసీ) కలిపి కొత్త చట్టాన్ని తీసుకువస్తోంది. ఈ మేరకు క్యూర్ ముసాయిదా బిల్లు (ఇంటిగ్రేటెడ్ గవర్నెన్స్) -2026ను ఆదివారం విడుదల చేసింది. ఈ బిల్లులో 43 చాప్టర్లు, తొమ్మిది షెడ్యూళ్లు ఉన్నాయి. జూలై 24 వ తేదీ వరకు ప్రజాభిప్రాయాలు, సూచనలు స్వీకరించనున్నట్లు మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి (ఎంఏయూడీ) శాఖ ప్రకటించింది.తెలంగాణ ప్రభుత్వం ప్రతిపాదించిన కోర్ అర్బన్ రీజియన్ (క్యూర్) 2026 ముసాయిదా బిల్లు అమల్లోకి వస్తే హైదరాబాద్ పరిధిలోని ఆస్తి యాజమానులపై పన్నుభారం పెరిగే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం అమలులో ఉన్న వార్షిక అద్దె విలువ విధానానికి బదులుగా, ఆస్తి మూలధన విలువ ఆధారంగా ప్రాపర్టీ ట్యాక్స్ ను నిర్ణయించే విధానాన్ని ప్రభుత్వం ప్రతిపాదించింది. అంతేకాక.. రిజిస్ట్రేషన్ కోసం ప్రభుత్వం నిర్ణయించే మార్కెట్ విలువను ఆధారంగా తీసుకొని స్థలాలు, భవనాలపై ఆస్తిపన్ను విధించనున్నారు. దీంతో ముఖ్యంగా పాత జీహెచ్ఎంసీ పరిధిలో ఉన్న అనేక ఆస్తులపై పన్ను గణనీయంగా పెరిగే అవకాశాలు ఉంటాయని అధికారులు పేర్కొంటున్నారు. ఇప్పటికే ఉన్న భవనాలకు పన్ను పెంపును దశలవారీగా అమలు చేసే అవకాశం ఉంది. కొత్తగా నిర్మించే భవనాలకు కొత్త విధానం వెంటనే అమల్లోకి వచ్చే అవకాశం ఉంటుందని అధికారులు చెబుతున్న వివరాల ప్రకారం తెలుస్తోందక్యూర్ ముసాయిదా బిల్లు అమల్లోకి వస్తే.. క్యూర్ పరిధిలో అక్రమ నిర్మాణాలను అరికట్టేందుకు కఠిన చర్యలు చేపడతారు. నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు చేపట్టినా.. అందులో ఎవరైనా నివాసం ఉండే పరిస్థితి ఉన్నా.. కమిషనర్లు 24 గంటల ముందు నోటీసులు ఇచ్చి సీజ్ చేయొచ్చు. ఒకవేళ ప్రజల భద్రతకు ఇబ్బందిగా ఉంటే ఎలాంటి నోటీసులు ఇవ్వకుండానే సీజ్ చేసే అవకాశం ఉంటుంది. క్యూర్ చట్టంలో పారిశుద్ధ్య నిర్వహణ, ఆరోగ్యానికి ప్రాధాన్యతనిచ్చారు. ఖాళీ స్థలాల్లో చెత్త ఉంటే ప్లాట్ మూలధన విలువలో 0.25శాతం మేర జరిమానా విధిస్తారు. చెత్త తొలగించే వరకు జరిమానాల విధింపు ఉంటుంది. ఈ విధానం ద్వారా నగరాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు అవకాశం ఉంటుందని ప్రభుత్వం భావిస్తోంది.క్యూర్ చట్టం ముసాయిదాలో ఆహార భద్రతకు సంబంధించి కీలక ప్రతిపాదనలు ఉన్నాయి. కొత్త చట్టంలో అధ్యాయం-33లో ఆహార భద్రత, పోషకాహారం అంశాలను చేర్చారు. దీని ప్రకారం పట్టణాభివృద్ధి శాఖ ముఖ్యకార్యదర్శి చైర్మన్‌గా, ఫుడ్ సేఫ్టీ కమిషనర్ కన్వీనర్‌గా 'ఆహార భద్రత, పోషకాహార కమిటీ' ఏర్పాటు చేస్తారు. క్యూర్ పరిధిలో ఫుడ్ సేఫ్టీ ప్రమాణాల అమలును ఈ కమిటీ పర్యవేక్షిస్తుంది. పర్యావరణం పరిరక్షణకూ ఈ క్యూర్ బిల్లులో ప్రాధాన్యత ఇచ్చారు. విపత్తుల నిర్వహణకు ప్రత్యేక వ్యవస్థలు ఏర్పాటు చేయనున్నారు. ఏదైనా విపత్తు తలెత్తితే ప్రభుత్వ శాఖలను అప్రమత్తం చేయడానికి క్యూర్ స్మార్ట్ గవర్నెన్స్ సెంటర్ ఏర్పాటు చేస్తారు. అంతేకాక హైడ్రాకు చట్టబద్ధ గుర్తింపు కల్పిస్తూ చెరువులు, కాలువలు, ప్రభుత్వ భూముల పరిరక్షణ బాధ్యతలను పూర్తిస్థాయిలో అప్పగించనున్నారు.క్యూర్ బిల్లులో సెక్షన్ -168 ప్రకారం.. అనుమతిలేని ఆస్తులు, అక్రమ నిర్మాణాల క్రయ విక్రయాలు, బదిలీలు నిషేధం, అనధికార నిర్మాణాల యాజమానులకు సంబంధిత అధికారి నోటీస్ జారీ చేసి నిషేధిత జాబితాలో చేర్చుతారు. ఈ నూతన బిల్లు ద్వారా నైట్ ఎకానమికి ప్రోత్సాహం అందించే కీలక ప్రతిపాదన చేశారు. పలు ప్రాంతాలను నైట్ ఎకానమీ జోన్లుగా ప్రకటించి రాత్రంతా వ్యాపారాలకు అనుమతి ఇవ్వనున్నారు. క్యూర్‌లోని ప్రజలకు అన్ని అత్యవసర సేవలకు ఒకే ఆన్‌లైన్ పోర్టల్ అందుబాటులోకి తెస్తారు.క్యూర్ బిల్లును ప్రజా సంప్రదింపుల కోసం అందుబాటులో ఉంచినట్లు ప్రభుత్వం తెలిపింది. పౌరులు తమ అభిప్రాయాలు, సూచనలను ఆన్‌లైన్ ద్వారా సమర్పించాలని పేర్కొంది. మూడు కార్పొరేషన్ల వెబ్ సైట్లలో ముసాయిదా బిల్లును అందుబాటులో ఉంచినట్లు తెలిపింది. రాతపూర్వ కంగా కూడా ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ, సచివాలయం, హైదరాబాద్‌కు తమ సూచనలను పంపొచ్చని ప్రభుత్వం తెలిపింది. అయితే, ఈ సూచనలు, అభ్యంతరాలను కేవలం జులై 24వ తేదీ వరకు మాత్రమే స్వీకరించటం జరుగుతుందని ప్రభుత్వం స్పం చేసింది.




## మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వనపర్తికి రాక

**వనపర్తి** బుధవారం రోజున రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వనపర్తికి రానున్నట్లు శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి తెలిపారు.ఉదయం 9:15 నిమిషాలకు వనపర్తి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో రెండు కోట్ల రూపాయలతో చేపట్టిన అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తారు 2.ఉదయం 9:30 గంటలకు 10 కోట్లతో చేపట్టనున్న పాలిటెక్నిక్ రాజ గారి బంగ్లా పునరుద్ధరణ పనులకు శంకుస్థాపన.అనంతరం రేవల్లి మండల కాంప్లెక్స్ సముదాయ నిర్మాణాలకు శంకుస్థాపన చేస్తారు3. ఉదయం 10 గంటలకు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పూరిగుడిసెలు ఉన్న నిరుపేదలకు 2 వ విడత ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించిన ప్రొసిడింగ్ కాపీలను అందజేస్తారు.అనంతరం డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్ధిదారులకు ప్రొసిడెంట్ కాపీలను అందజేస్తారు.అనంతరం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో ఏర్పాటుచేసిన సమావేశంలో పాల్గొని మాట్లాడుతారు వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శివసేన రెడ్డి రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి పాల్గొంటారు.ఇట్టి కార్యక్రమానికి మున్సిపల్ చైర్మన్ వైస్ చైర్మన్, కౌన్సిలర్లు, పట్టణాధ్యక్షులు, మార్కెట్ యార్డ్ అధ్యక్షులు ఉపాధ్యక్షులు, మండల అధ్యక్షులు, జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యవర్గం, ఃఒం లు, సింగిల్ విండో అధ్యక్షులు ఉపాధ్యక్షులు, మాజీ మున్సిపల్ చైర్మన్లు మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్లు మాజీ కౌన్సిలర్లు, సర్పంచులు, మాజీ జెడ్పిటిసిలు, మాజీ ఎంపీపీలు, జిల్లా మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఉపాధ్యక్షులు, ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ అనుబంధ సంఘాల నాయకులు అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా సమైక్య సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పార్టీ శ్రేణులు పెద్దలు హాజరవ్వాలని విజ్ఞప్తి.

## రెండు కీలక శాసనసభ కమిటీల్లో సభ్యుడిగా వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి.

**వనపర్తి :** తెలంగాణ శాసనసభ 2026?27 సంవత్సరానికి ప్రకటించిన కమిటీల్లో వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి ఒకేసారి రెండు కీలక శాసనసభ కమిటీలకు సభ్యులుగా నియమితులవడం గర్వకారణం.తెలంగాణ శాసనసభ విడుదల చేసిన అధికారిక బులెటిన్ ప్రకారం, తూడి మేఘారెడ్డి మైనారిటీల సంక్షేమ కమిటీ (అనీఎఎతిబిబివవ నీని చివశ్రీటజీతీవ నీట ఓతినినీతీతిబితివబ) సభ్యునిగా, అలాగే రూల్స్ కమిటీ (ఖీబీశ్రీవబ అనీఎఎతిబిబివవ) సభ్యునిగా నియమితులయ్యారు.మైనారిటీల సంక్షేమ కమిటీ అధ్యక్షుడిగా లక్ష్మీ కాంతారావు, సభ్యులు గా మేఘారెడ్డి రాష్ట్రంలోని మైనారిటీల సంక్షేమం, విద్య, ఉపాధి, అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాల అమలుపై సమీక్షించి ప్రభుత్వానికి సూచనలు చేసే బాధ్యతలను నిర్వర్తించనున్నారు.అదేవిధంగా, రూల్స్ కమిటీ అధ్యక్షులుగా అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ సభ్యుడిగా శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి నిర్వహణ నియమాలు, విధివిధానాల రూపకల్పన, సవరణలు, సభ నిర్వహణను మరింత సమర్థవంతంగా తీర్చిదిద్దే అంశాలపై తన సూచనలు అందించనున్నారు.ఒకేసారి రెండు కీలక కమిటీల్లో సభ్యత్వం లభించడం ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పై రాష్ట్ర నాయకత్వం ఉంచిన విశ్వాసానికి నిదర్శనంగా చెప్పవచ్చు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి మాట్లాడుతూ, తనపై విశ్వాసం ఉంచి ఈ బాధ్యతలు అప్పగించిన తెలంగాణ ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి కి, శాసనసభ స్పీకర్ కి, పార్టీ అధిష్ఠానానికి కృతజ్ఞతలు తెలిపారు.ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా శాసనసభ కమిటీల్లో చురుకుగా పనిచేసి, రాష్ట్ర అభివృద్ధితో పాటు వనపర్తి నియోజకవర్గ ప్రజల సమస్యలను సమర్థవంతంగా ప్రస్తావిస్తూ బాధ్యతలను నిబద్ధతతో నిర్వర్తిస్తానని ఆయన తెలిపారు.

## విద్యుత్ జూనియర్ లైన్ మెన్ ఈరన్న ప్రాణాలను కాపాడాలి

**విద్యుత్ డిఈ కి వినతి పత్రం సమర్పణ**

**ఎమ్మిగనూరు :** మ్మిగనూరు మండలం పరమాన్ దొడ్డి గ్రామానికి చెందిన గొల్ల ఈరన్న విద్యుత్ శాఖ లో జూనియర్ లైన్ మెన్ గా గత 7 యేళ్ళు గా పని చేస్తు విధుల్లో భాగంగా జులై 6 వ తేదీన పరమాన్ దొడ్డి గ్రామం లో ఒ రైతు వ్యవసాయ పొలంలో కరెంట్ స్తంభం ఎక్కి పనులు చేస్తుండగా విద్యుత్ షాక్ కు గురై ప్రాణాపాయ స్థితిలో ఉన్నారని విద్యుత్ శాఖ అధికారులు మానవతా దృక్పథంతో ఈరన్న ను బ్రతికించడానికి కృషి చేయాలని పరమాన్ దొడ్డి గ్రామస్థులు తో పాటు కుటుంబ సభ్యులు, బంధువులు కోరారు. మంగళవారం ఎమ్మిగనూరు పట్టణంలోని విద్యుత్ కార్యాలయంలో డిఈ ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బనవాసి బసిరెడ్డి, పరమాన్ దొడ్డి గ్రామస్థులు గొల్ల రంగన్న మాటలాడుతు ఈరన్న తీవ్రంగా రక్త గాయలు తో ఎమ్మిగనూరు, కర్నూలు ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స చేయించారు. ఇక్కడ వైద్యం చేయడానికి అవకాశం లేదని చెప్పడంతో వైద్యులు సలహా మేరకు హైదరాబాద్ లోని ప్రైవేట్ హాస్పిటల్ కు తీసుకేల్లాం.అక్కడ వైద్యం చేయడానికి 30నుండి 40 లక్షలు ఖర్చు అవుతుందని వైద్యులు చెప్పారు. ఇంత డబ్బు ఖర్చు చేసే స్థితిలో ఈరన్న కుటుంబము లేదు. పేదరికం తో బాధపడుతున్న ఈరన్న వైద్యం కు అవసరమయే ఖర్చు ను విద్యుత్ శాఖ, లేదా ప్రభుత్వం భావించే విధంగా చూడాలని కోరారు. లేకపోతే ఈరన్న ప్రాణాలను కోల్పోయే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. డిఈ ను కలిసిన వారిలో పరమాన్ దొడ్డి గ్రామస్థులు, కుటుంబ సభ్యులు రిటైర్డ్ ఆర్మీ పోలీస్ గొల్ల నరసప్ప , విద్యార్థి సంఘం నాయకులు నల్లా రెడ్డి, పరమేశ్,గోవింద,నాగప్ప ,మల్లేష్, వెంకటేష్, దేవేందరప్ప ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు

## రీబర్త్ సినిమాకు కళాకారుల ఎంపిక పూర్తి

**గోదావరిఖని :** కరీంనగర్ పెద్దపల్లి మంచిర్యాల, ఆసిఫాబాద్, జిల్లాల నుంచి భారీ సంఖ్యలో కళాకారులు పాల్గొన్న ఆడిషన్స్ సోమవారం నాడు (06-07-2026) స్నేహ సాహితి గ్రంథాలయం, మార్కండేయ కాలనీ, గోదావరిఖని లో ఆసవి క్రియేషన్స్ – అమేజింగ్ స్టార్ ఆధ్వర్యంలో త్వరలో నిర్మించబోవు చిత్రం ×"రీబర్త్– మరో జన్మ ఉందో లేదో "× కోసం ఆడిషన్స్ విజయవంతంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో నాలుగు జిల్లాల నుంచి అనేకమంది కళాకారులు తమ ప్రతిభను ప్రదర్శించారు. నిర్మాత అశోక్ వేములమరియు దర్శకుడు ××కొత్తూరు ప్రసాద్ చారి వ్యక్తిగతంగా ఆడిషన్స్ నిర్వహించి, సినిమాకు అవసరమైన కీలక పాత్రలకు కళాకారులను ఎంపిక చేశారు.నిర్మాత అశోక్ వేముల మాట్లాడుతూ, "ఈ ప్రాంతంలో అద్భుతమైన కళాకారులు ఎంతోమంది ఉన్నారు. సినిమాకు అనువైన అనేక లొకేషన్లు కూడా ఇక్కడ సులభంగా అందుబాటులో ఉన్నాయి. మా రీబర్త్ మరుజన్మ ఉందో లేదో చిత్రం సందేశాత్మక ఇతివృత్తంతో తెరకెక్కుతోంది. త్వరలోనే షూటింగ్ ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నాం" అని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రముఖులు, దర్శకులు, నిర్మాతలు, సాహిత్యవేత్తలు, నటీనటులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. వారందరికీ నిర్మాత ఆసవి క్రియేషన్స్ తరపున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము.

## 13నుంచి ఆల్బండజోల్ మాత్రలు పంపిణి.

**జయశంకర్ భూపాలపల్లి** ఈ నెల 13వ తేదీన నిర్వహించనున్న పురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా 1 నుండి 19 సంవత్సరాల వయస్సు గల పిల్లలందరికీ తప్పనిసరిగా ఆల్బెండజోల్ మాత్రలు వేయించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు.?జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మంగళవారం వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో డివార్మింగ్ డే ముందస్తు ఏర్పాట్లపై విద్యా, వైద్య, పంచాయతీరాజ్, మున్సిపల్ తదితర శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ?ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా 1 నుండి 19 ఏళ్ల వయస్సు గల 70,700 మంది పిల్లలను ఈ కార్యక్రమం కోసం గుర్తించడం జరిగిందని తెలిపారు. విద్యా, వైద్య, మున్సిపల్, పంచాయతీ రాజ్ మరియు అంగన్‌వాడీ శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేసి, 1-19 సంవత్సరాలున్న ఏ ఒక్కరు మిగిలిపోకుండా వంద శాతం లక్ష్యాన్ని పూర్తి చేయాలని సూచించారు. ఈ మాత్రలు తీసుకోవడం వల్ల పిల్లల్లో నట్టల నివారణ ద్వారా రక్తహీనత తగ్గి శారీరకంగా, మానసికంగా ఆరోగ్యంగా ఎదుగుతారని, ఈ కార్యక్రమంపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు. మాత్రలు తీసుకోవడం వల్ల ఎదుగుదల బావుంటుందని, అనారోగ్యం బారిన పడకుండా ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. పాఠశాలలు, కళాశాలలు, అంగన్ వాడి